సాలూరులో ప్రతిష్ఠాత్మక కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన
సాలూరు నియోజకవర్గం, విజయనగరం జిల్లా మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో 561.88 ఎకరాల్లో, రూ. 834 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి, ఇతర మౌలిక వసతుల కల్పనకు కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ. ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా.. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో నేడు శంకుస్థాపన..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

సాలూరులో ప్రతిష్ఠాత్మక కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన
అధికారంలోకి వచ్చిన 50 నెలల్లోనే వివిధ సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ, నాన్ డీబీటీ క్రింద గిరిపుత్రులకు మన జగనన్న ప్రభుత్వం చేసిన ఖర్చు అక్షరాలా రూ.16,805.77 కోట్లు..

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 206, పేజీలు : 12 వెల : 6.50


దశాబ్దాలుగా వెనుకబడ్డ ఉత్తరాంధ్ర ప్రాంతంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి, ఎందరో గిరిజనుల జీవితాల్లో విద్యా కుసుమాలు విరబూసేలా..

# సాలూరులో ప్రతిష్ఠాత్మక కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి

## శంకుస్థాపన

సాలూరు నియోజకవర్గం, విజయనగరం జిల్లా మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో 561.88 ఎకరాల్లో, రూ. 834 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి, ఇతర మౌలిక వసతుల కల్పనకు కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ. ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా .. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో నేడు శంకుస్థాపన..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



శ్రీ. ధర్మేంద్ర ప్రధాన్
కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి శాఖామాత్యులు

సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లేఅవుట్ నమూనా





అధికారంలోకి వచ్చిన 50 నెలల్లోనే వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ, నాన్ డీబీటీ క్రింద గిరిపుత్రులకు మన జగనన్న ప్రభుత్వం చేసిన ఖర్చు అక్షరాలా రూ.16,805.77 కోట్లు..

## గిరిజన ప్రాంతంలోనే సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ..

గిరిజన విశ్వ విద్యాలయం గిరిజన ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలనే సత్సంకల్పంతో.. దత్తిరాజేరు మండలం మర్రివలసలో, మెంటాడ మండలం చినమేడపల్లి పరిధిలో భూసేకరణ.. ప్రభుత్వ భూమిని కేటాయించడంతో పాటు, ఇప్పటికే ఆయా గ్రామాల్లో యూనివర్సిటీకి భూములిచ్చిన రైతులకు రూ. 29.97 కోట్లు పరిహారం.. మౌలిక వసతుల కల్పనకు మరో రూ. 28.49 కోట్లతో అడుగులు వేగంగా వేయిస్తున్న జగనన్న ప్రభుత్వం..

## ఉత్తరాంధ్రకు మకుటాయమానంగా సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ

- గత ప్రభుత్వం విభజన హామీలో ఒకటైన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ అంశాన్ని గాలికొదిలేస్తే, ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్రంలోని గిరిజన ప్రాంతంలోనే విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తోంది మన జగనన్న ప్రభుత్వం..
- విశాఖపట్నం-రాయగడ జాతీయ రహదారికి సమీపంలో, విశాఖ-హౌరా రైల్వేలైన్ లోని విజయనగరం, గజపతి నగరం, బొబ్బిలి రైల్వేస్టేషన్లకు అందుబాటులో ఉండేలా, భోగాపురం అంతర్జాతీయ ఎయిర్ పోర్టు సమీపంలో యూనివర్సిటీకి భూకేటాయింపు.. వర్సిటీకి అవసరమైన భూమి, విద్యుత్, నీటి సరఫరా మరియు రోడ్డు కనెక్టివిటీని సమకూర్చిన జగనన్న ప్రభుత్వం.. శరవేగంగా నిర్మాణ పనులకు చర్యలు..
- సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో ఇంగ్లీష్, సోషియాలజీ, ట్రైబల్ స్టడీస్, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, జర్నలిజం, ఎంబీఏ, ఎంఎస్ డబ్ల్యూ, డిగ్రీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బోటనీ, కెమిస్ట్రీ, జియాలజీ, టూరిజమ్ అండ్ ట్రావెల్ మేనేజ్ మెంట్, బి.కామ్ లో ఒకేషనల్ తదితర 14 అకడమిక్ కోర్సులు అందుబాటులో.. స్కిల్ డెవలప్ మెంట్, ఒకేషనల్, జాబ్ ఓరియెంటెడ్ షార్ట్ టర్మ్ కోర్సులు అందించనున్న వర్సిటీ..
- గిరిజన తెగల వ్యక్తిగత, సాంస్కృతిక మరియు పర్యావరణ అభివృద్ధికి ప్రోత్సాహాన్ని అందించనున్న యూనివర్సిటీ..
- 2019 నుండి విజయనగరం జిల్లా కొండకారకంలోని ఆంధ్రా యూనివర్సిటీ పాత పీజీ క్యాంపస్ భవనాల్లో వర్సిటీ తరగతులను నిర్వహిస్తున్న జగనన్న ప్రభుత్వం.. ప్రస్తుతం అక్కడ విద్యనభ్యసిస్తున్న 385 మంది విద్యార్థులు.



## కేవలం 50 నెలల్లో గిరిజన సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం అమలు చేసిన విప్లవాత్మక కార్యక్రమాలు..

- అర్హులైన ఎస్టీ కుటుంబాలకు 2 ఎకరాల భూమి ఇస్తూ ఇప్పటికే 1.54 లక్షల మంది గిరిజనులకు 3.23 లక్షల ఎకరాల్లో అన్ని హక్కులతో కూడిన RoFR పత్రాల పంపిణీ..
- రూ. 410.11 కోట్లతో 4.58 లక్షల మంది ఎస్టీ కుటుంబాలకు జూలై, 2019 నుండి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్..
- గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా 37 మండలాలతో అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం పేరుతో 2 కొత్త జిల్లాల ఏర్పాటు..
- పార్వతీ పురం, పాడేరులలో రూ.1,000 కోట్లతో 2 మెడికల్ కాలేజీలు.. 300 మెడికల్ సీట్లతో నాణ్యమైన వైద్య సేవలు.. గిరిజనుల ఆరోగ్య సమస్యలపై పరిశోధనలకు పెద్దపీట..
- గిరిజనుల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ ప్రతి ITDA పరిధిలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉండేలా రూ. 246.30 కోట్లతో పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేట, పార్వతీపురంలో, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం, ఏలూరు జిల్లాలోని బుట్టాయిగూడెం, ప్రకాశం జిల్లాలోని దోర్నాలలో 5 గిరిజన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ల నిర్మాణం..
- ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం పలాసలో రూ.50 కోట్లతో 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్ల నిర్మాణం, గిరిజన ప్రాంతాల్లో 24/7 వైద్య సౌకర్యం..
- ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో గిరిజనులకు వారి గ్రామంలోనే మెరుగైన వైద్యం..
- 105.32 ఎకరాల్లో రూ.153.85 కోట్లతో కురుపాంలో ట్రైబల్ ఇంజినీరింగ్ కళాశాల..
- కనీసం 500 జనాభా ఉన్న ప్రతి తండా/ గూడెంను పంచాయతీగా వర్గీకరిస్తూ, గిరిజన ప్రాంతాల్లో 165 గ్రామ పంచాయతీలు ఏర్పాటు.. గిరిజన ప్రాంతాల్లోని 497 సచివాలయాల్లో అన్ని ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకే 100 శాతం రిజర్వేషన్..
- ఎస్టీలకు గ్రామ, వార్డు సచివాలయాలు, అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్, వాలంటీర్లు, ఆర్టీసీ, వైద్య రంగాలలో మొత్తం 41,195 ఉద్యోగాల కల్పన..
- 7,921 మంది గిరిజన లబ్ధిదారులకు రూ.145.37 కోట్ల వైఎస్సార్ బీమా పరిహారం చెల్లింపు..
- వైఎస్సార్ రైతు భరోసా సాయం క్రింద 3,40,503 మంది ఎస్టీ రైతులకు రూ.2,089 కోట్లు, ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద 92,797 మందికి రూ.71 కోట్లు, వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు క్రింద 1,83,025 మందికి రూ. 48.26 కోట్లు, డా॥ వైఎస్సార్ ఉచిత పంటల బీమా క్రింద 70, 618 మందికి రూ.107 కోట్ల ఆర్థిక సాయం అందించిన జగనన్న ప్రభుత్వం..
- గిరిజన సంక్షేమాభివృద్ధికి రాష్ట్రస్థాయిలో ఒక చైర్మన్, ఐదుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు..
- చిన్నారుల భవిష్యత్ కోసం మన బడి నాడు నేడు క్రింద తొలి దశలో రూ.140 కోట్లతో 352 గిరిజన సంక్షేమ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన.. రెండో దశలో రూ.103.39 కోట్లతో 358 గిరిజన సంక్షేమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు..
- మన జగనన్న ప్రభుత్వంలో రూ. 4,256 కోట్లతో 3,82,061 మంది ఎస్టీలకు గడపవద్దనే ఒక్కొక్కరికీ నెలకు రూ. 2,750 చొప్పున పెన్షను.. రూ. 3,537.40 కోట్ల విలువైన 1,41,496 ఇళ్ల పట్టాల పంపిణీ.. రూ. 530.31 కోట్ల విలువైన 1,03,839 ఇళ్ల నిర్మాణం..
- దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రభుత్వంలోని అన్ని నామినేటెడ్ పదవుల్లో, అన్ని నామినేటెడ్ పనుల్లో 50 శాతం చొప్పున రిజర్వేషన్లు..
- 50 నెలల కాలంలోనే మొదట ఒక ఎస్టీ సోదరికి, తర్వాత ఒక ఎస్టీ సోదరుడికి ఉప ముఖ్యమంత్రిగా స్థానం..

శ్రీ. బొత్స సత్యనారాయణ, రాష్ట్ర విద్యా శాఖామాత్యులు

## గిరిజన సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం

శ్రీ. పీడిక రాజన్న దొర, ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 25 ఆగష్టు, 2023 ఉదయం 11 గంటలకు సాలూరులో "కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయానికి శంకుస్థాపన" కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బ్రిక్స్ సమ్మిట్‌లో ఉన్న ప్రధాని మోడీ గురువారం స్థానిక పత్రికలలో వచ్చిన చంద్రయాన్ వార్తలను బ్రెజిల్ అధ్యక్షుడితో కలిసి ఆసక్తిగా పరిశీలిస్తున్న దృశ్యం

## ప్రిగోజిన్ మృతి ఘటన..
# 30 సెకన్ల ముందు వరకూ అంతా సవ్యంగానే!

**మాస్కో, ఆగస్టు 24:** రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై తిరుగుబాటు చేసి ఆపై వెనక్కి తగ్గిన ప్రైవేట్ సైన్యం వాగ్నర్ గ్రూప్ అధినేత యెవ్‌గనీ ప్రిగోజిన్ మరణంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన ప్రయాణించిన ఎంబ్రేర్ లీగసీ 600 ఎగ్జిక్యూటివ్ జెట్ కుప్పకూలిన విషయం విదితమే. అయితే ప్రమాదానికి 30 సెకన్ల ముందు వరకూ ఈవిమానంలో ఎలాంటి సాంకేతిక సమస్య తలెత్తలేదని ఫ్లైట్ ట్రాకింగ్ డేటా ప్రకారం తెలుస్తోంది. చివరి క్షణాల్లో ఆ విమానం ఒక్కసారిగా కుప్పకూలినట్లు సమాచారం. ఫ్లైడ్‌రాడార్ 24 సమాచారం ప్రకారం, 'బుధవారం సాయంత్రం 6.11 గంటల సమయంలో ఎంబ్రేర్ లీగసీ 600 నుంచి ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్‌కు ట్రాన్స్‌మిటింగ్ పొజిషన్ డేటా ఆగిపోయింది. అయితే జెట్ నుంచి మరో 9 నిమిషాలపాటు మిగతా సమాచారం బదలీ అయింది. విమానం 28వేల అడుగుల ఎత్తులో ఉంది. అక్కడి నుంచి ఎత్తు క్షణానికోసారి వేగంగా మారిపోయింది. ఒకదశలో 30వేల అడుగుల ఎత్తుకు వెళ్లింది. కేవలం 30 సెకన్లలోనే విమానం 28వేల అడుగుల ఎత్తు నుంచి 8వేల అడుగులకు పడిపోయింది. ఆ తర్వాత కొద్ది సెకన్లకే విమానం కుప్పకూలింది. ఫ్లైట్ రాడార్24 ప్రతినిధి పెట్‌చెనిక్ మాట్లాడుతూ, 'ఈ ప్రమాదం క్షణాల్లో జరిగిపోయింది. విమానం ఉన్నట్టుండి నిలువుగా కిందకు వచ్చింది. 30 సెకన్ల ముందు వరకు కూడా ఈ విమానంలో సమస్య ఉన్నట్లు ఎలాంటి సంకేతాలు రాలేదు' అని తెలిపారు. పొగలు వెలువరిస్తూ విమానం వేగంగా కిందకు వచ్చి కూలిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ప్రమాదంలో ప్రిగోజిన్‌తో సహా మొత్తం 10 మంది దుర్మరణం చెందినట్లు రష్యా ఫెడరల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ వెల్లడించింది. ఇందులో ఏడుగురు ప్రయాణికులు, ముగ్గురు సిబ్బంది ఉన్నారు.ప్రిగోజిన్‌తో పాటు, వాగ్నార్ గ్రూప్ సెకండ్-ఇన్ కమాండ్ దిమిత్రి ఉత్కిన్ కూడా ఈ ఘటనలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ ప్రైవేట్ జెట్ విమానం మాస్కో నుంచి సెయింట్ పీటర్స్‌బర్గ్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఇప్పటి వరకు 8 మృతదేహాలను గుర్తించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు రష్యా ప్రకటించింది.

## సెప్టెంబరు మూడవ వారంలో అసెంబ్లీ సమావేశాలు

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబరు మూడవ వారంలో జరుగున్నాయి, ఆ నెల 18,20 తేదీలో ఈ సమావేశాలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి,అయిదు రోజుల నుంచి 10 రోజుల పాటు ఈ సమావేశాలు జరుగుతాయనేది ప్రాథమిక సమావేశం, ఈ సమావేశాలకు ముందస్తు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.సమావేశాలకు సంబంధించి ఆయా ప్రభుత్వ విభాగాలనుంచి ప్రశ్నలు పంపాలని ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

# 'సంక్షేమం'లో అగ్రస్థానం

2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి కారణాంతరాల వలన లబ్ది అందని 2,62,169 మంది రూ.216.34 కోట్లును సిఎం జగన్ నేరుగా లబ్దిదారుల ఖాతా డిబిటి విధానంలో జమచేసారు.ఆ లబ్దిదారులకు విడుదల చేసిన మొత్తాలకు భారీ చెక్కు నకలును ఆవిష్కరించారు.జగనన్న చేదోడు,వైఎస్సార్ మత్స్యకార భరోసా, జగనన్న విద్యాదీవేన, వసతి దీవెన, అమ్మఒడి, వైఎస్సాఆర్ కాపు నేస్తం సహా పలు పథకాలు ద్వారా లబ్దిని జమకూర్చారు.జగన్నచేదోడు కింద 43,131 మందికి రూ.42,13,10,000లను, ఇబిసి నేస్తం కింద 8,753 మందికి రూ.13,12,95,0000.నేతన్న నేస్తం ద్వారా 267 మందికి రూ.64.08,00లు మత్స్యకార భరోసా ద్వారా 207 మందికి రూ.20,70,000లు,జగనన్న అమ్మఒడి ద్వారా 14,836 మందికి రూ.2,225,40.000లు,విద్యాదీవెన ద్వారా 32,77లమందికి రూ.26,66,00.000లు వసతి దీవెన ద్వారా 36,898మందికి రూ.32,13,00.000కి.వైఎస్సార్ ఆసరా ద్వారా 16,717 మందికి రూ.36,01,56,051 కింద నేడు డిబిటీ ద్వారా లబ్ది అందింది,రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం నేడు రూ.216,33,73,051 మందికి ప్రయోజనం లభిస్తోంది.ఈ కార్యక్రమానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లా కలెక్టర్లు, ఇన్‌చార్జిమంత్రులు, లబ్దిదారులతో సిఎం జగన్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నాని చెప్పారు.అర్హత ఉన్న ఏ ఒక్కరు సంక్షేమ పథకం అందక నష్టపోకూడదన్నారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఏ మంచి పనిచేసినా వక్రీకరిస్తున్నామన్నారు.ప్రతిదీ పాజిటీవ్ తీసుకుందామన్నారు. ఆరోపణల్లో నిజం ఉంటే మనల్ని మనం సరిచేసుకుందామన్నారు. అందులో వాస్తవం లేకపోతే ప్రెస్‌మీట్ పెట్టి గట్టిగా తిట్టండన్నారు.మన తప్పు ఉంటే సరిదిద్దుకుందామన్నారు.అలా చేయకపోతే ప్రజల్లో రాంగ్ మేసేజ్ పోతుందన్నారు. నాలుగేళ్లలో లబ్దిదారుల ఖాతాల్లో రూ.1.647 కోట్లు జమచేసారు.గత ప్రభుత్వంలో ఏ పార్టీఅని అడిగి పథకాలుఇచ్చేవారు.లంచాలు లేకుండా గత ప్రభుత్వం ఏ పథకం ఇవ్వలేదు, సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి సంబంధిత లబ్ది చేకూరుస్తున్నామన్నారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోన్నట్లు తెలిపారు.ఈ క్రమంలో అర్హత ఉండి, సంక్షేమ పథకాలు అందని వారు తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామన్నారు.అలా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతను పరిశీలించి ఏటా రెండుసార్లు లబ్దిని చేకూర్చుతున్నామని తెలిపారు.ప్రతి ఏటా జూలై, డిసెంబరుల్లో ఆయా పథకాలకు సంబందించి నిధులను వారి ఖాతాల్లో జమచేస్తామన్నారు.కొత్తగా వైఎస్సాఆర్ పెన్షన్ కానుక కింద 2,99,085 మంది లబ్దిదారులను ఎంపిక చేసామన్నారు. వివిధ కారణాల వల్ల పథకాలు అందుకోలేకపోయిన వారికి అవకాశం కల్పించామని పలు పర్యాయాలు ఈ కార్యక్రమంలో సిఎం జగన్ స్పష్టం చేసారు.అర్హత ఉండి కుడా లబ్ది పొందక పోతే మరో దరఖాస్తు చేసుకోవాలన్నారు.పథకాల మంజూరులో కులం,మతం,పార్టీ,వర్గం, రాజకీయాలు చూడటం లేదన్నారు.అర్హత ఒక్కటే ప్రాతిపదికగా తీసుకుంటున్నామన్నారు.ఈ ప్రాతిపదికనే అర్హుల ఇళ్ల తలుపులను సంక్షేమ పథకాలు తడుతున్నాయన్నారు.

ప్రజా సంతృప్తే తమ ఆత్మ విశ్వాసాన్ని మరింత పెంచుతుందన్నారు.గత ప్రభుత్వానికి,తమ ప్రభుత్వానికి పాలనలో తేడాను ప్రజలు గమనించాలన్నారు.ఇవన్ని తాము నవరత్నాల పాలన ఇస్తామన్న మాటకు కట్టుబడి చేస్తున్నామన్నారు. టిడిపి హాయంలో ఎన్నికలకు రెండు నెలల ముందు పెన్షన్‌దారులకు రూ.1000 పెంచారన్నారు. వారు ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు టిడిపి హాయంలో 39లక్షల మందికి రూ.400కోట్లు ఇచ్చేవారన్నారు.తమ ప్రభుత్వం హాయంలో మొత్తం పెన్షన్‌దారుల సంఖ్య 64లక్షల 27వేలకు చేరుకుందన్నారు.ప్రస్తుతం పెన్షన్ మొత్తాన్ని రూ.2750లు ఇస్తున్నామన్నారు.ఈమొత్తాన్ని వచ్చే జనవరి నుంచి రూ.3000లకు పెంచిందన్నారుఇక ప్రతి సంవత్సరం జూన్,డిసెంబరుల్లో అంటే ఏడాదికి రెండు ధపాలు సంక్షేమ పథకాలు అందుకోలేని లబ్దిదారులు ఎవ్వరైనా ఉంటే వారికి మంచి జరుగుతుందన్నారు. డిసెంబరు నుంచి మే వరకు అమలైన సంక్షేమ పథకాల్లో అర్హత ఉండి లబ్దిపొందనివారికి జూన్‌లో,జూన్ నుంచి నవంబరు వరకు అర్హత ఉండి లబ్దిపొందని వారి డిసెంబరు ప్రయోజనాన్ని అందిస్తామన్నారు,.ఇది కుడా దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యంత పారదర్శకంగా సోషల్ ఆడిట్ కోసం గ్రామ,వార్డు సచివాలయాల్లో ఏకంగా జాబితాను ప్రకటిస్తున్నామన్నారు.

ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,గ్రామవార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్,బీసీ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతాము,వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణదివ్వేది, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, బీసీ, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి జి.జయలక్ష్మి,హేండ్‌లూమ్స్ టెక్స్‌టైల్స్ ముఖ్యకార్యదర్శి కె.సునీత, పౌర సంబంధాల కమీషనర్ హెచ్.అరుణ్‌కుమార్,హే ండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్ కమీషనర్ ముదావత్ ఏం నాయక్, సెర్ప్ సీఇవో ఇంతియాజ్. గ్రామ,వార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సీఎస్ మొహమ్మద్ దీవాన్ దీవన్, గ్రామ,వార్డు సచివాలచాల శాఖ డైరెక్టర్ జి.లక్ష్మీషా ఇతర అధికారులు పాల్గొన్నారు.



హిమాచల్‌ప్రదేశ్‌లోని కులుజిల్లాలో తీవ్రస్థాయిలో వచ్చిన వరదలకుపలు భవనాలు కూలిపోయిన దృశ్యం

## తెలుగు సినిమాలకు జాతీయ అవార్డు రావడం పట్ల
# గవర్నర్ జస్టిస్ నజీర్, సిఎం జగన్ హర్షం

**విజయవాడ, ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు చిత్రాలు జాతీయ అవార్డులు రావడం పట్ల జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్‌లు వేర్వేరు ప్రకటనలో అభినందనలు తెలిపారు.ఈ అద్భుతాలను సాధించిన అల్లు అర్జున్,ఆర్ఆర్ఆర్ టీమ్‌కు వారు అభినందనలు తెలిపారు.భారతీయ చలన చిత్ర రంగంలో ప్రతిష్టాత్మకంగా అవార్డులు తెలుగువారు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఉత్తమ నటుని అవార్డు లభించిన అర్జున్‌ను, కొండపోలం గీత రచయిత చంద్రబోస్‌ను,అత్యధిక జనాదరణ పొందిన చలన చిత్రం ఆర్ఆర్ఆర్ టీమ్‌ను అభినందించారు.ఈ చిత్రం ఉత్తమ గాయకుడు, ఉత్తమ నేపథ్య సంగీతానికి,ఇతర సాంకేతిక అంశాల్లో అవార్డు సాధించడం అద్భుతమన్నారు. ఉత్తమ సంగీత దర్శకుని అవార్డు సాధించిన దేవి ప్రసాద్‌ను అభినందించారు.

# ఆ ఇంటికి వెళ్లేందుకు రాహుల్ గాంధీ నో!

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** అగ్రనేత రాహుల్‌గాంధీ ఎంపి సభ్యత్వాన్ని పునరుద్ధరించిన నేపథ్యంలో గతంలో ఆయన ఖాళీ చేసిన అధికారికి బంగ్లాను అధికారులు తిరిగి ఆయనకే కేటాయించారు. అయితే ఆ ఇంటికి వెళ్లేందుకు రాహుల్ నిరాకరించినట్లు తెలుస్తోంది. తన పాత బంగ్లాకు వెళ్లబోనని చెబుతూ పార్లమెంటరీ హౌసింగ్ కమిటీకి ఆయన లేఖ రాసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పరువునష్టం కేసులో రాహుల్‌కు సూరత్ కోర్టు 2 ఏళ్ల జైలు శిక్ష విధించిన నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం ఆయనపై అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. దీంతో నిబంధనల ప్రకారం ఢిల్లీలోని 12 తుగ్లక్ లేన్‌లోని అధికారిక బంగ్లాను ఖాళీ చేయాలని పార్లమెంటరీ హౌసింగ్ కమిటీ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గత ఏప్రిల్‌లో రాహుల్ ఆ ఇంటిని ఖాళీ చేసి, 10 జన్‌పథ్‌లోని తన తల్లి, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ నివాసానికి మారారు. కాగా ఈ జైలు శిక్షపై సుప్రీంకోర్టు ఇటీవల స్టే విధించడంతో రాహుల్ ఎంపి సభ్యత్వాన్ని లోక్‌సభ సచివాలయం పునరుద్ధరించింది.

ఈ క్రమంలోనే 12 తుగ్లక్ లేన్‌లోని బంగ్లాను తిరిగి ఆయనకే కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. దీనిపై తన సమ్మతి తెలియజేసేందుకు 15 రోజులు గడువు ఇచ్చింది. ఆ గడువు బుధవారంతో ముగిసింది. అయితే పాత బంగ్లాకు వెళ్లేందుకు రాహుల్ ఆసక్తి చూపలేదని పార్టీవర్గాలు తాజాగా వెల్లడించాయి. దీంతో పార్లమెంటరీ హౌసింగ్ కమిటీ ఆయనకు మరో రెండుఆప్షన్లు ఇచ్చిందట. 7 సఫ్దార్ గంజ్‌లేన్, 3 సౌత్ అవెన్యూ బంగ్లాలు ఎంచుకోవచ్చని హౌసింగ్‌కమిటీ సూచించినట్లు సమాచారం.

# పునఃపరిశీలన

దశలో జిల్లా కలెక్టర్లుతో తమ పరిధిలోని ప్రతి నియోజకవర్గం నుంచి తొలగించిన ఓట్లలో 100 ఓట్లకు సంబంధించిన పరిశీలన ర్యాండమ్‌గా చేయిస్తున్నామని వివరించారు.ఈ ప్రక్రియ అంతా ఆగస్టు 30వ తేది లోపుగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు.నకిలీ ఓట్లు నమోదు తదితరంశాలపై వచ్చిన ప్రతి ఫిర్యాదును ఎన్నికల కమీషన్ తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. ప్రతి ఫిర్యాదుపైన తగిన విచారణ జరిపిస్తుందన్నారు.ఓటర్లు నమోదు ప్రక్రియపై ఎన్నిపకల కమీషన్ పూర్తి దృష్టి పెడుతుందన్నారు.

| SINGAM KUIL VIOLET THURSDAY DrawDate on:24/08/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:201 | DAY - KUIL SERIES Dr No:201 |
| 1st Prize Rs.100000/- 135432 | 1st Prize Rs.100000/- 648127 |
| 2nd Prize Rs.7000/- 79203 | 2nd Prize Rs.7000/- 07099 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03521 06518 17618 24349 27100 | 34165 45225 52753 65598 72486 |
| 36732 59242 68426 75227 92131 | 77472 78585 88257 90735 99593 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0729 0858 2161 3319 4118 5443 7669 | 1374 2158 2879 4595 5430 6936 7603 |
| 9314 9465 9865 | 7898 8250 9893 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2496 2547 2615 4578 4757 5138 7953 | 0387 0561 2170 4627 4882 5887 6760 |
| 8219 8271 8833 | 7524 9501 9837 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0083 1763 2732 3961 5614 7698 9415 | 0018 1306 2529 4468 6521 7649 8831 |
| 0269 1771 3278 4094 5747 7797 9479 | 0038 1378 2546 4500 6586 7655 8838 |
| 0309 1782 3344 4247 5906 7890 9664 | 0050 1425 2742 4649 6601 7827 9061 |
| 0487 1875 3378 4335 5945 7922 9723 | 0376 1567 2779 4972 6609 7865 9069 |
| 0495 1923 3417 4452 5961 8409 9785 | 0386 1789 2806 5118 6697 7871 9262 |
| 0704 1967 3420 4537 6214 8451 9794 | 0581 1913 2824 5260 6720 7905 9686 |
| 0723 1979 3450 4658 6256 8468 9866 | 0645 1935 2836 5404 6861 8027 9755 |
| 0871 1989 3564 4835 6498 8523 9887 | 0802 1976 3211 5478 6870 8054 9758 |
| 1050 2079 3590 4874 7257 8635 9965 | 0954 2085 3355 5480 7009 8123 9760 |
| 1102 2119 3643 4906 7324 8662 9996 | 0982 2129 3358 5869 7158 8147 9892 |
| 1222 2189 3667 5105 7360 8820 | 1035 2208 3566 5925 7167 8149 |
| 1349 2243 3689 5449 7490 8832 | 1069 2258 3770 5949 7208 8302 |
| 1496 2328 3772 5490 7506 8855 | 1075 2350 3899 5953 7263 8314 |
| 1659 2427 3799 5604 7570 9143 | 1149 2385 3907 6046 7337 8428 |
| 1675 2731 3802 5613 7628 9309 | 1167 2491 4021 6226 7508 8547 |

| ROSA DEAR PLATINUM THURSDAY DrawDate on:24/08/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:201 | DAY - DEAR SERIES Dr No:201 |
| 1st Prize Rs.100000/- 876784 | 1st Prize Rs.100000/- 493659 |
| 2nd Prize Rs.7000/- 01980 | 2nd Prize Rs.7000/- 72471 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00378 01894 04844 42757 54052 | 01611 13063 17645 19505 28564 |
| 70399 71714 87356 95671 96997 | 47814 59697 64713 75566 80916 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1239 1393 4269 6108 6442 6560 6923 | 0238 1548 1965 2010 5074 5503 7001 |
| 8634 9318 9734 | 8872 8951 9156 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0417 1257 2840 6152 6780 7800 7891 | 1111 3358 5013 5650 5745 6178 6255 |
| 8269 8314 8669 | 7901 8344 9843 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0317 1794 3155 4166 5493 7335 8685 | 0012 0910 2817 4543 5789 7139 8877 |
| 0382 1884 3208 4178 5756 7403 8753 | 0029 1080 2887 4567 5797 7218 9027 |
| 0520 1889 3219 4253 5788 7413 8794 | 0053 1390 2903 4927 5878 7239 9344 |
| 0600 2088 3313 4322 5918 7491 9247 | 0063 1407 2941 5055 5926 7353 9363 |
| 0787 2124 3336 4370 6278 7716 9273 | 0078 1423 3031 5184 5984 7322 9536 |
| 0808 2163 3347 4467 6626 7756 9426 | 0145 1468 3069 5286 6281 7651 9614 |
| 0849 2665 3479 4455 6748 7795 9434 | 0193 1502 3083 5313 6363 8147 9618 |
| 0925 2736 3522 4495 6879 7841 9435 | 0396 1721 3498 5405 6648 8333 9670 |
| 1035 2771 3650 4516 6930 7879 9650 | 0401 1816 3588 5426 6650 8360 9750 |
| 1037 2810 3945 4568 6949 8010 9801 | 0463 2083 3983 5440 6674 8547 9978 |
| 1175 2816 3987 4808 6961 8189 | 0585 2184 4011 5455 6716 8594 |
| 1352 2830 4012 4971 6968 8242 | 0634 2342 4114 5526 6764 8599 |
| 1439 2955 4033 5020 7051 8349 | 0704 2567 4214 5531 6849 8674 |
| 1496 3065 4084 5151 7124 8500 | 0775 2674 4317 5747 6977 8798 |
| 1676 3154 4116 5176 7153 8658 | 0850 2734 4398 5750 7108 8839 |

| THANGAM VAIRAM GAME THURSDAY DrawDate on:24/08/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:201 | DAY - VAIRAM SERIES Dr No:60 |
| 1st Prize Rs.100000/- 323245 | 1st Prize Rs.50000/- 984468 |
| 2nd Prize Rs.7000/- 53898 | 2nd Prize Rs.7000/- 36226 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06820 11959 15375 22264 30433 | 04502 12446 14289 15372 45033 |
| 37189 50102 58362 70632 71006 | 52448 60426 64860 70076 76272 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0600 0823 1611 2195 4254 4736 4770 | 1596 1802 2033 4027 5291 6057 6573 |
| 7583 8669 9739 | 7999 8457 8499 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1756 3443 4400 5700 6814 6946 8571 | 0488 0663 1226 2818 3443 4938 6493 |
| 8584 9111 9554 | 7630 8506 9128 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0319 1494 3344 4739 6215 7944 8942 | 0085 2066 3329 4484 6181 7482 8706 |
| 0352 1572 3380 4801 6453 8009 8961 | 0101 2237 3389 4591 6301 7745 8727 |
| 0357 1695 3391 4846 6568 8086 9159 | 0225 2467 3482 4700 6308 7862 8779 |
| 0402 1722 3561 4854 6573 8105 9167 | 0463 2570 3510 4847 6376 7967 9023 |
| 0434 1890 3622 4883 6660 8484 9203 | 0486 2586 3548 4965 6452 7977 9349 |
| 0536 2193 3823 5522 6977 8575 9236 | 0518 2678 3641 5013 6541 8240 9386 |
| 0666 2333 3948 5795 7135 8602 9271 | 0672 2710 3870 5177 6626 8296 9448 |
| 0684 2439 4075 5816 7263 8643 9309 | 0772 2800 3944 5189 6688 8299 9778 |
| 0713 2518 4076 5997 7443 8655 9335 | 0782 2881 4105 5213 6759 8312 9805 |
| 0746 2775 4153 6059 7517 8699 9418 | 1411 2909 4239 5273 6935 8316 9972 |
| 1007 2779 4320 6097 7526 8708 | 1579 3027 4286 5292 7081 8426 |
| 1183 2902 4564 6112 7534 8790 | 1602 3079 4348 5373 7110 8427 |
| 1402 2983 4582 6147 7609 8799 | 1642 3103 4414 5425 7136 8533 |
| 1412 3070 4599 6168 7787 8848 | 1700 3141 4421 5606 7294 8684 |
| 1428 3165 4685 6184 7886 8936 | 1956 3305 4461 6149 7368 8700 |

| NALLANERAM MANI GAME THURSDAY DrawDate on:24/08/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:201 | DAY - MANI SERIES Dr No:60 |
| 1st Prize Rs.50000/- 275257 | 1st Prize Rs.50000/- 816731 |
| 2nd Prize Rs.7000/- 23811 | 2nd Prize Rs.7000/- 98839 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01696 07262 18583 20128 33021 | 03253 06631 07681 17618 20624 |
| 36371 56735 56972 74795 94736 | 30729 38908 51050 96935 97449 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0511 0589 0652 3581 5212 6591 7166 | 0224 0625 1714 2359 3278 4026 5847 |
| 7240 7436 7638 | 6332 6556 9256 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0297 1098 2643 2866 3130 4256 5857 | 0319 0571 0738 1519 1709 3325 3789 |
| 7243 8724 9322 | 5576 7024 8265 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 1174 2753 3640 5552 7611 9521 | 0013 1257 3452 4361 5726 7542 8888 |
| 0190 1227 2798 3949 5565 7725 9527 | 0129 1312 3455 4434 5750 7577 9186 |
| 0212 1284 2821 3952 5789 7791 9597 | 0218 1369 3505 4455 6101 7603 9388 |
| 0351 1348 2833 4024 6019 7921 9631 | 0390 1735 3632 4475 6283 7694 9443 |
| 0519 1397 2869 4126 6101 8024 9639 | 0412 1845 3662 4490 6397 7782 9537 |
| 0555 1410 2876 4208 6206 8247 9756 | 0474 2046 3712 4615 6439 7793 9662 |
| 0572 1469 2924 4523 6341 8393 9815 | 0574 2131 3745 4688 6588 7916 9676 |
| 0790 1580 3010 4544 6439 8509 9860 | 0576 2207 3910 4808 6598 7982 9790 |
| 0811 1638 3015 4667 6451 8542 9874 | 0749 2261 4219 4820 6681 7999 9838 |
| 0987 1895 3265 4770 6501 8593 9982 | 0840 2305 4220 4956 6751 8079 9854 |
| 0995 2185 3436 4868 6723 8802 | 0932 2634 4260 5059 6763 8150 |
| 1090 2226 3451 5108 6748 9044 | 0967 2690 4265 5102 7034 8255 |
| 1094 2326 3510 5479 7041 9196 | 1151 2950 4324 5405 7209 8371 |
| 1143 2487 3522 5517 7349 9301 | 1159 3212 4330 5635 7281 8517 |
| 1172 2580 3533 5549 7390 9354 | 1171 3373 4349 5689 7396 8785 |

| KUMARAN VISHNU FIRE THURSDAY DrawDate on:24/08/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:201 | DAY - VISHNU SERIES Dr No:201 |
| 1st Prize Rs.50000/- 627167 | 1st Prize Rs.50000/- 134440 |
| 2nd Prize Rs.7000/- 52748 | 2nd Prize Rs.7000/- 48506 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03315 06898 12049 13751 33251 | 07664 09734 10889 20348 22689 |
| 38990 39694 42587 80033 90644 | 35568 42311 57341 71494 96454 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1893 2955 3482 4664 5372 6976 7394 | 1134 3657 5601 6228 7151 7297 7523 |
| 8290 8880 9051 | 7731 7826 8175 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0289 1675 3204 4473 4933 6391 8968 | 0246 1128 1181 4152 5260 5732 8529 |
| 9001 9596 9853 | 8899 9224 9840 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0118 1698 3375 5073 6326 7502 8964 | 0103 1722 3017 4945 6369 7391 9144 |
| 0139 1741 3621 5177 6398 7551 9074 | 0172 1756 3084 5075 6396 7412 9245 |
| 0224 1806 3649 5213 6446 7555 9279 | 0515 1799 3257 5160 6467 7537 9301 |
| 0341 2138 3867 5247 6526 7557 9663 | 0560 1951 3279 5232 6481 7762 9550 |
| 0438 2295 3896 5262 6590 7572 9669 | 0732 2102 3318 5520 6562 8178 9575 |
| 0477 2378 4170 5393 6627 7618 9706 | 0970 2198 3633 5654 6582 8296 9626 |
| 0547 2517 4189 5457 6738 8028 9712 | 0979 2222 3714 5662 6660 8377 9716 |
| 0569 2740 4298 5565 6988 8105 9835 | 1098 2224 3807 5680 6781 8436 9851 |
| 0891 2818 4373 5883 7045 8171 9871 | 1123 2256 3941 5780 6893 8449 9863 |
| 0944 2878 4505 6000 7125 8363 9887 | 1312 2257 4046 5986 7023 8789 9895 |
| 1335 2905 4655 6033 7202 8420 | 1328 2454 4104 6286 7072 8900 |
| 1445 2928 4671 6034 7206 8717 | 1449 2467 4265 6308 7183 8980 |
| 1508 3106 4757 6083 7321 8724 | 1450 2523 4361 6333 7184 8999 |
| 1575 3155 4871 6204 7400 8800 | 1653 2634 4458 6344 7299 9000 |
| 1598 3361 4963 6286 7437 8942 | 1708 2825 4692 6361 7364 9084 |

| SWARNALAXMI LION SILVER THURSDAY DrawDate on:24/08/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:201 | DAY - LION SERIES Dr No:60 |
| 1st Prize Rs.50000/- 241531 | 1st Prize Rs.50000/- 527318 |
| 2nd Prize Rs.7000/- 52904 | 2nd Prize Rs.7000/- 62431 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17602 17946 28348 39447 41227 | 16244 27736 38554 49454 49779 |
| 52194 63700 74809 85936 96414 | 51628 62955 73373 84376 95244 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1673 2844 2980 3293 4954 5548 6781 | 1730 2482 3532 3668 4135 5938 6008 |
| 8127 9907 9957 | 6169 6409 9479 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0146 0514 2168 3307 3813 4656 5935 | 0661 4089 4512 4605 5269 5709 6440 |
| 7725 8007 9273 | 7084 7343 9674 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1763 3215 4932 6772 8535 9430 | 0050 0917 2414 3881 6095 7813 8998 |
| 0190 1765 3489 4993 6793 8678 9510 | 0167 1022 2467 4105 6137 7831 9135 |
| 0433 1977 3820 5165 7077 8691 9513 | 0302 1056 2478 4391 6272 8136 9200 |
| 0477 2033 3928 5314 7080 8725 9526 | 0393 1343 2641 4459 6540 8163 9270 |
| 0649 2127 3988 5335 7183 8730 9580 | 0481 1364 3040 4656 6550 8172 9271 |
| 1082 2146 4145 5674 7239 8774 9591 | 0483 1402 3197 4685 6585 8436 9303 |
| 1145 2203 4317 6252 7324 8899 9781 | 0540 1420 3334 4872 6948 8489 9516 |
| 1151 2301 4337 6275 7462 8917 9880 | 0579 1503 3377 4907 6960 8500 9544 |
| 1187 2315 4390 6310 7525 9096 9890 | 0598 1653 3393 5078 7211 8502 9610 |
| 1317 2442 4448 6507 7595 9190 9919 | 0608 1795 3522 5257 7226 8519 9976 |
| 1434 2699 4557 6544 7786 9206 | 0639 1824 3551 5301 7257 8573 |
| 1487 2736 4574 6553 7814 9210 | 0746 1844 3554 5331 7373 8779 |
| 1498 2905 4660 6619 8248 9222 | 0759 2075 3578 5747 7549 8810 |
| 1533 3013 4697 6643 8336 9277 | 0872 2099 3728 5755 7599 8901 |
| 1727 3027 4748 6696 8514 9287 | 0896 2288 3782 5841 7703 8988 |

# జాతీయ చలనచిత్ర అవార్డుల విజేతలకు శుభాకాంక్షలు: చంద్రబాబు ట్వీట్

**అమరావతి, ఆగస్టు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రప్రభుత్వం ప్రకటించిన జాతీయ చలనచిత్ర అవార్డుల్లో అనేక అవార్డులను సాధించి తెలుగు చలనచిత్ర రంగానికి విశిష్ట గుర్తింపు తెచ్చిన విజేతలందరికీ శుభాభినందనలు అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ట్వీట్ చేశారు. ఉత్తమ నటుడు అవార్డు గెలుచుకున్న అల్లు అర్జున్‌కు శుభాకాంక్షలు అని తెలిపారు. అలాగే వివిధ విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకున్న 'ఆర్ఆర్ఆర్', 'ఉప్పెన', 'కొండపొలం' చిత్రాల దర్శక, నిర్మాతలకు సాంకేతిక నిపుణులకు, ఉత్తమ విమర్శకుడిగా ఎంపికైన పురుషోత్తమాచార్యులకు అభినందనలు అంటూ బాబు ట్వీట్ చేశారు.

**'తగ్గేదేలే' అని నిరూపించారు: లోకేష్**

69వ జాతీయ చలనచిత్ర అవార్డులకు ఎంపికైన మన తెలుగు నటీనటులు, కళాకారులు, అందరికీ హృదయపూర్వక అభినందనలు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ ఎంపికై తెలుగు సినీచరిత్రను తిరగరాసి తగ్గేదేలే అని నిరూపించారని అన్నారు. ఆర్ఆర్ఆర్, పుష్ప, కొండపొలం, ఉప్పెన చిత్రాలకు వివిధ కేటగిరీల్లో అవార్డులు రావటం చాలా సంతోషకరం అని లోకేష్ పేర్కొన్నారు.

# ట్యాంకరును ఢీకొన్న రోల్స్‌రాయిస్ పాంథమ్
## ఇద్దరు మృతి: గురుగ్రామ్‌లో బాధితులకు చికిత్స

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** హర్యానాలోని నూహ్ ప్రాంతంలో జరిగిన ఘోరప్రమాదంలో ఇద్దరు చనిపోయారు. రోల్స్‌రాయిస్ పాంథమ్ లగ్జరీకారు న్యూఢిల్లీ ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేపై పెట్రోలు ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఘోరప్రమాదం సంభవించింది. ప్రమాద సమయానికి ముందు రోల్స్‌రాయిస్‌కారు గంటకు 230 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్లు తేలింది. కారులో ముగ్గురు ప్రయాణిస్తున్నారు. గురుగావ్ ఆసుపత్రికి వీరిని తరలించారు. దివ్య, తస్‌బీర్ చండీఘర్‌కు చెందిన వారుకాగా వికాస్ ఢిల్లీప్రాంతానికి చెందినవారు. ఇద్దరు స్పాట్‌లోనే చనిపోయారు. వారిలో డ్రైవర్ రామ్‌ప్రీత్; ఆతని సహాయకుడు కుల్దీప్‌లు చనిపోయినట్లుపోలీసులు తెలిపారు. పదికోట్ల విలువైన పాంథమ్‌కారు కేవలం కొంతభాగం మాత్రమే మిగిలి ఉంది. ప్రమాదంసమాచారం తెలుసుకున్న వెంటనే తాము ఆప్రాంతానికి వెళ్లామని, కేవలం ఐదారు నిమిషాల్లోనే అక్కడకు చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. అప్పటికేన ప్రమాదంజరిగిపోయిందని, టాంకర్ మంటల్లో చిక్కుకున్నదని అన్నారు. అయితే కారులో ఎవ్వరూ లేరని, వారంతా వదిలి వెళ్లిపోయారన్నారు. అంతకుముందు పోలీసులు వివరాలు అందిస్తూ కారులో ఉన్న ఐదుగురిని సులువుగానే తరలించామని, మరోకారులో వారి బంధువులు వస్తుండటంతో వీరిని వెంటనే తరలించారని అన్నారు. మొత్తంఎనిమిది కార్లు ఒక గ్రూప్‌లో ఉన్నాయని, ప్రతికారు కూడా సూపర్‌కార్ వంటిదేనని మొదటికారుకు ముందు ఎస్కార్ట్ వాహనాలుకూడా ఉన్నాయని తేలింది. ప్రమాదం జరిగిన కారునుంచి బాధితులను వెంటనే వెలికితీసి మరోకారులో వారిని తరలించేసినట్లు చెప్పారు. ఈరెండు వాహనాలుకూడా ఢిల్లీనుంచే వస్తున్నాయని, లిమోసిన్ ఢీకొనడంవల్లనే ప్రమాదం జరిగిందని ఎఎస్‌ఐ అశోక్‌కుమార్ తెలిపారు.

# వైఎస్సార్సీకి 151 సీట్లు పైనే

చంద్రబాబు విజయంగా ఆ పార్టీ నాయకులు సంబరాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ గత ఎన్నికల్లో వచ్చిన 151 స్థానాలకు మించి ఎమ్మెల్యేలు గెలవబోతున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించిన సమీక్షా సమావేశాలు పూర్తి ఉత్సాహంగా, ఆహ్లాదకరంగా అంతర్గత సమస్యలను పరిష్కరించుకునే దిశగా అనేక సూచనలు, సలహాలు వచ్చాయని తెలిపారు. చంద్రబాబు, లోకేష్‌లు తాము అధికారంలోకి వస్తే తంతాం, పొడుస్తాం, చంపుతాం, పోయిస్తామంటూ అసభ్యకరమైన పదజాలం వాడుతున్నారన్నారు. కాపుల ఆరాధ్యదైవం వంగవీటి రంగా అని, హత్య చేసింది టిడిపి కాదా అని ప్రశ్నించారు. విజయవాడలో యువగళం ముగించుకొని 60 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఏలూరులో షడన్‌గా లోకేష్ ప్రత్యక్షమవ్వడం వికలాచార్య సినిమాను తలపిస్తుందన్నారు. విజన్ 2047 అంటూ కాపీ కోతలు చంద్రబాబు కోస్తున్నాడని, టిడిపి పతనం ఖాయమన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు రావద్దని చంద్రబాబు, లోకేష్‌లు అడ్డం పడుతున్నారని, రాష్ట్ర అభివృద్ధికి వారు వ్యతిరేకమన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్‌లో ఎన్నికల్లో కుప్పంలోనూ టిడిపి ఓడిపోయిందన్నారు. టిడిపి దొంగ ఓట్లపై ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా ఎం.పి. విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు, మండల చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరు శంకరరావు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**25-8-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
నవమి రా.08-07; జ్యేష్ఠ తె.04-23
వర్జ్యం ఉ.10-19 ల 11-53
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు వ్యతిరేకతలు ఉంటాయి. వృథా ఖర్చులు అధికం.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** స్త్రీలకు సమస్యలు. వివాదాలకు దూరంగా వుంటే శ్రేయస్కరం.

**కర్కాటకం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. ఉన్నత పదవి లభిస్తుంది.

**సింహం:** సామాన్య ధన లాభం. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**తుల:** ధర్మ రక్షణకై పాటుపడతారు. పదోన్నతి లభిస్తుంది. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఇతరులకు సామాన్యంగా ఉంటుంది.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మకరం:** క్రయ-విక్రయాలు సామాన్యం. అనుకోని సమస్యలు ఎదురవుతాయి.

**కుంభం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ప్రశాంతత లోపిస్తుంది.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 206, పేజీలు : 12 వెల : 6.50

బ్రిక్స్ కూటమిలోకి మరో ఆరు దేశాలు 5లో

46 ఆసియా దేశాల్లో పెరిగిన పేదరికం



## జాతీయ ఉత్తమ నటుడు అర్జున్

తెరలో

### 6 జాతీయ అవార్డులతో ఆర్ఆర్ఆర్ టాప్

మొత్తం 10 'బెస్ట్ అవార్డు'లందుకున్న టాలీవుడ్

'పుష్ప'కు 2, ఉప్పెన, కొండపొలంకు ఒక్కొక్క అవార్డులు

జాతీయ ఉత్తమ నటి- అలియాభట్, కృతిసనన్
ఉత్తమ జాతీయ సమగ్రతా చిత్రం: కాశ్మీర్ ఫైల్స్
ఉత్తమ నేపథ్య గాయకుడు: కాలభైరవ
యాక్షన్ డైరెక్టర్: సాల్మన్.. కొరియోగ్రాఫర్: ప్రేమ్‌రక్షిత్
బ్యాగ్రౌండ్ మ్యూజిక్: కీరవాణి.. స్పెషల్ ఎఫెక్ట్: శ్రీనివాస మోహన్
బెస్ట్ పాపులర్ ఫిల్మ్: ఆర్ఆర్ఆర్.. ఉత్తమ తెలుగు చిత్రం: ఉప్పెన
ఉత్తమ గీత రచయిత: చంద్రబోస్ (కొండపొలం)
ఉత్తమ సంగీత దర్శకుడు: దేవిశ్రీప్రసాద్ (పుష్ప)





గురువారం మీడియాతో ఎంపి విజయసాయి

## వైఎస్సార్సీకి 151 సీట్లు పైనే

### -ఎంపి విజయసాయి అంచనా

**నరసరావుపేట (పల్నాడుజిల్లా), ఆగస్టు 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 151కి పైగా అసెంబ్లీ స్థానాలను వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ 2024 ఎన్నికల్లో సాధించడం ఖాయమని జాతీయ మీడియా సంస్థలు టైమ్స్‌నౌ, ఇండియా టుడే సర్వేలలో 25 ఎం.పి.స్థానాలలో 24 వైఎస్సా రీకి లభిస్తాయని స్పష్టమైందని రీజనల్ కోఆర్డి నేటర్, ఎం.పి.విజయసాయిరెడ్డి అన్నారు. గురు వారం పట్టణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి పతనాన్ని జీర్ణించు కోలేకపోతున్న బిజెపిలో ఉన్న ఆ పార్టీ నాయ కులు తమ ఇష్టానుసారంగా ప్రభుత్వంపై నింధలు వేస్తున్నారన్నారు. చంద్రబాబుకు వయస్సురీత్యా మతిమరుపు పెరిగిందని, ఆయ నకు పిచ్చి సైతం ముదిరిందన్నారు. హత్య రాజకీయాలకు ఆ పార్టీ పెట్టింది పేర న్నారు. చంద్రయాన్ విజయాన్ని ≫2

# 'సంక్షేమం'లో అగ్రస్థానం

### పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం

### లబ్ధిపొందని 2.62 లక్షల మందికి రూ. 216.34 కోట్లు మంజూరు

### అన్ని వర్గాలకు సమానంగా లబ్ధి: సిఎం జగన్



గురువారం లబ్దిదారులకు నిధులను విడుదల చేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అర్హతఉన్న ఏఒక్క లబ్దిదా రుడు తనకు సంక్షేమం అందలేదన్న మాట రాకూడదని సిఎం జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.ప్రతి పేద కుటుంబం చిరునవ్వులతో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రతి పేదకుటుంబానికి కచ్చితంగా సొంతిల్లు, జీవించడానికి ఎటు వంటి ఇబ్బంది లేని పరిస్థితి కల్పించాలన్నదే తమ దృక్పథం అన్నారు. అధికార మంటే ఆజమాయిషీ కాదు, ప్రజలు పట్ల మమకారం చూపడం అన్నారు. గతంలో ఉన్నవికాక కొత్తగా పెన్షన్, బియ్యం కార్డులు, ఆరోగ్యకార్డులు అందజేస్తు న్నామన్నారు. ఆ దిశలోనూ సంక్షేమ పథకాల అమలును ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్వహిస్తోందని అన్నారు.అయినప్పటికి పథకాల అమలుపై విమర్శలు వస్తే సీరియస్‌గా తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలను జారీ చేసారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో ఆరోపణలను పాజిటీవ్‌గా తీసుకుంటేనే మరింత సమర్ధవంతంగా వాటిని అమలు చేయగలమన్నారు.మనపై వచ్చే ఆరో పణల ఏమాత్రం నిజంఉన్న సరి చేసుకునేదిశలో మనం అడుగులు వేయాల న్నారు. వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారికి సిఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయం నుంచి గురువారం కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారులకు డబ్బు జమ చేసారు.డిసెంబరు 2022 నుంచి జూలై ≫2

## తొలగించిన ఓట్లపై పునఃపరిశీలన

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా



ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ.ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తొలిగించిన అన్ని ఓట్లపైన దృష్టి పెట్టామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలి పారు. తొలిగించిన అన్ని ఓట్లపైన పునఃపరిశీలన జరుగుతుందన్నారు.2022 జనవరి 6వ తేది నుంచి ఇప్పటి వరకు తొలిగించిన ప్రతి ఓటును క్షేత్రస్థాయికి వెళ్ళి పరిశీలిస్తామన్నారు.వాటి పత్రాలు, డాక్యుమెంట్లుతో క్రాస్ వెరిఫికేషన్ చేయాలని బూత్ స్థాయి అధికారులకు (బీఎల్‌వో) ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ప్రతి నియోజకవర్గం నుంచి తొలిగించిన ఓట్లతో కనీసం 1000 ఓట్లుకు సంబంధించి ర్యాండమ్‌గా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులతో(ఈఆర్‌వో) పునః పరిశీలన చేయిస్తున్నామని తెలిపారు.
ప్రతి నియోజకవర్గం నుంచి తొలిగించిన ఓట్లలో 500 ఓట్లుకు సంబంధించి ర్యాండమ్ పరిశీలన జరిపేందుకు ఆయా జిల్లాల సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించామన్నారు. ఆ తరువాత ≫2



## అక్టోబరు2నుంచి రెండో విడత భారత్ జోడోయాత్ర

### గుజరాత్‌నుంచి ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో పర్యటన

5లో

# ఆరోగ్యశ్రీ సేవలు మరింత విస్తృతం

### వచ్చే నెల నుంచి విజయనగరం, మచిలీపట్టణం, రాజమహేంద్రవరం, ఏలూరు, నంద్యాలలోని మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలు

### వచ్చే యేడాది నుంచి పులివెందుల,పాడేరు,ఆదోని, మార్కాపురం, మదనపల్లెల్లో వైద్యకళాశాలలు ప్రారంభం: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు24, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు విస్తృతం కావాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఆరోగ్యశ్రీ సేవలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు.ఇందు కోసం రాష్ట్రమంతటా క్షేత్ర స్థాయి నుంచి ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సెప్టెంబరు 15 నుంచి ఈ కార్యమ్రం నిర్వహించేం దుకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకో వాలన్నారు. గురువారం తన వ్యక్తిగత కార్యాల యంలో సిఎం జగన్ వైద్య,ఆరోగ్యశాఖ,నూతనంగా ప్రారంభం కానున్న వైద్య కళాశాలలపై ఉన్నతాధి కారులతో సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడికక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో క్యాన్సర్‌కు అపరిమిత సేవలు,బోన్ మ్యారో వంటి శస్త్ర చికిత్సలు అందుబాటులోకి తీసుకుని వచ్చామ న్నారు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు పూర్తి అభయం ఇచ్చే నెట్‌వర్క్ ఆస్పత్రిల్లో వారికి అవసరమైన అన్ని సేవలు అందే విధంగా ఏర్పాటు చేసామ న్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో అర్హులైన ప్రతి కుటుం బానికి ఆరోగ్యశ్రీకార్డులను క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నామని సిఎం జగన్ తెలిపారు,అందులో ఆ వ్యక్తికి సంబంధించిన అన్నిరిపోర్టులు ఉంటాయ న్నారు.కాబట్టి ఆస్పత్రులు వారి రిపోర్టులను ప్రత్యేకంగా తీసుకోవాల్సిన పనిలేదన్నారు. రాష్ట్రంలో 1.42కోట్లు కుటుంబాలకు ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు,దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సాఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగికి,వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225చొప్పున, నెలకు అయిదు వేలు గరిష్టంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు. తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్థిక చేయూతను అందిస్తు న్నట్లు తెలిపారు.కుష్టురోగులకు నెలకు రూ.మూడు వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. బోదకాలు, పక్షవాతం, గుండె ఆపరేషన్, కిడ్ని మార్పిడి, తలసేమియా,డయాలసిస్ రోగులు, హీమోఫీలియా బాధితులకు నెలకు రూ.అయిదు వేలనుంచి రూ.10వేలు ఫించను వాలంటీర్లు ద్వారా పంపిస్తున్నామన్నామని తెలిపారు. ప్రభుత్వ రంగంలోని మెడికల్ కాలేజీలు, ఆస్పత్రుల నిర్వ హణ అత్యంత సమర్ధవంతంగా ఉండాల న్నారు. నిర్వహణకు నిధుల సమస్య రాకుండా చూసుకు నేందుకు ఒక విధానం తీసుకుని రావాలన్నారు. ఈ ఏడాది విజయనగరం, మచిలీపట్టణం, రాజమండ్రి, ఏలూరు,నంద్యాలల్లోని అయిదు మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలు జరుగనున్నాయన్నారు.
వచ్చే ఏడాది మరో అయిదు కాలేజీల్లో ప్రవేశాలకు సిద్దమవుతున్నామన్నారు.పులివెందుల,పాడేరు,ఆదో ని, మార్కాపురం, మదనపల్లెల్లో వచ్చేఏడాది నుంచి ప్రవేశాలకు సిద్దమవుతున్నాయని అధికారులు సమా వేశంలో సిఎం జగన్‌కు తెలిపారు.ఆ పనులు వేగ వంతంగా చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జిఎంసి,డబ్ల్యూహెచ్ఓ ప్రమా ణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పు లను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టు కున్నామని, అందుకే విద్య,వైద్య సహా కీలక రంగా లను సీరియస్‌గా తీసుకుంటున్నారన్నారు.



గురువారం మల్లవల్లి రచ్చబండలో మాట్లాడుతున్న లోకేష్

## మూతపడిన పరిశ్రమలు మేం రాగానే తెరిపిస్తాం

### 'యువగళం' పాదయాత్రలో లోకేష్

### కృష్ణా జిల్లాలో ముగిసిన పర్యటన

**గన్నవరం(కృష్ణా), ఆగస్టు 24, ప్రభాతవార్త :** వై.కాంగ్రెస్ వేధింపుల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా మూతపడిన పరిశ్రమలు అన్నింటినీ తెరిపించి నిరుద్యోగయువతీ యువకులకు ఉద్యోగ వసతి కల్పిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ హామీఇచ్చారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల పరిశ్ర మలు తీసుకువచ్చామని, వై.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సైకో జగన్ పరిశ్రమల యాజమాన్యాలను లంచాలకోసం వేధింపులకు గురిచేయటంతో రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలు మూతపడ్డాయని లోకేష్ ఆరోపిం చారు. వాటిని తెరిపించి 70వేల మందికి ఉద్యోగాలు ఇప్పిస్తామని పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర 193వరోజు కృష్ణాజిల్లా బాపులపాడు మండలం అంపాపురంలో ప్రారంభమై కోడూరుపాడు, వీరవల్లి, రంగన్నగూడెం, సింగన్నగూడెం మీదుగా మల్లవల్లి చేరుకుంది. ఈసందర్భంగా రంగన్నగూడెం గ్రామంలోని పోలవరం కాలువ వద్ద సెల్ఫీ తీసుకున్న లోకేష్ పట్టిసీమ దండగ అన్న జగన్ ఇప్పుడు పట్టిసీమ నీటినే వాడుతున్నాడని, ఈనాలుగేళ్ళ పాలనలో సాగునీటిరంగాన్ని నిర్వీర్యం చేసారంటూ మండిపడ్డారు. అనంతరం మల్లవల్లి గ్రామంలో రచ్చబండ నిర్వహించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మల్లవల్లి పారిశ్రామికవాడలో పరిశ్రమలు మూతపడటంతో ఉపాధి కోల్పోయామని, ఇళ్ళస్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, గ్రామంలో సిసిరోడ్లు, డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు లోకేష్‌కు సమస్యలను విన్నవించారు. వీటిపై సానుకూలంగా స్పందించిన లోకేష్ సమస్యలు పరిష్కరించాలని ఓట్లు వేసి ఎన్నుకున్న ఎమ్మెల్యేని చొక్కాపట్టుకుని ప్రశ్నించాలని సూచించారు. తాము అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఈసమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### అంగళ్లు అల్లర్లపై చంద్రబాబుకు

## బెయిల్ ఇవ్వకండి

### హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుధాకర్‌రెడ్డి

**మదనపల్లె, ఆగస్టు 24 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా కురబలకోట మండలంలో ఈనెల 4న అంగళ్ళులో చోటు చేసుకొన్న అల్లర్లు, పుంగనూరు విధ్వంస ఘటనలకు కారకులైన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటు ఈ రెండు ఘటనలకు సంబంధించి కేసుల్లో ఉన్నవారికి బెయిల్ ఇవ్వదంటూ హైకోర్టు అడిషనల్ అడ్వికేట్ జనరల్ పి.సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం మదనపల్లె రెండవ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు బెయిల్ రద్దుకు ఆయన వాదనలు వినిపించారు. అనంతరం సాయంత్రం మదనపల్లె డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో పర్యటించినపుడు యుద్ధబేరి పేరుతో యాత్ర చేశారన్నారు. ఈ యాత్ర పూర్తిగా డిజిపి ఇచ్చిన అనుమతులను ఉల్లంఘించారన్నారు. విధ్వంశాన్ని సృష్టించాలన్న నెపంతోనే యాత్ర కొనసాగిందన్నారు. అంగళ్ళులో ప్రతిపక్షనేత యాత్రసాగించే మునుపు ముదివేడు రిజర్వాయర్‌కు సంబం ధించి అక్కడి రైతులు నల్లబ్యాడ్జిలు వేసుకొని ఎన్‌జిటి స్టే ఎత్తివేయాలని శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే వారిని చంపండి, కొట్టండి అంటూ ఆయన ప్రోత్సహించడం వల్లే వారిపై టిడిపి నాయకులు, కార్యకర్తలు దాడులు చేశారన్నారు. ఇదే అక్రోశంతో 30కిలోమీటర్ల వరకు యాత్ర జరిపి 5వేల మందితో పుంగనూరులోకి ప్రవేశించేందుకు యత్నించడంతో అక్కడ పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే ఏర్పాటు చేసిన బారికేడ్లు, పోలీస్ వ్యానులను ధ్వంసం చేసి 47మంది పోలీసులను తీవ్రంగా గాయపరిచారన్నారు. ముందస్తుగా విధ్వంసం వ్యూహారచనతోనే ఆ నియోజకవర్గ నాయకులు చల్లా రామచంద్రారెడ్డి అలియాస్ చల్లాబాబు పోలీసులపై మారుణాయుదాలతో దాడులు చేయించారన్నారు. పోలీసులను రెచ్చగొట్టి గాయాలకు గురిచేస్తే వారు కాల్పులు జరిపితే చనిపోయిన వారి శవాలతో రాష్ట్రమంతా శవయాత్ర చేసి ప్రజల మన్ననలను పొందేందుకు చంద్రబాబు కుట్ర పన్నారన్నారు.

## హిమాచల్‌లో వరద బీభత్సం

### కుప్పకూలిన భవనాలు, పలువురు మృతి



**డెహ్రాడూన్, ఆగస్టు 24:** కొండచరియలు మరోసారి హిమాచల్ ప్రదేశ్‌ను వణికించాయి. గురువారం కులు జిల్లాలో భారీగా కొండచరియలు విరిగి పడడంతో పలు ఎత్తైన భవనాలు, ఇళ్లు కూలిపోయాయి. శిథిలాల కింద పలువురు చిక్కుకొని ఉంటారని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడేందుకు జాతీయ విపత్తు నిర్వహణ దళం రంగంలో దిగింది.
స్థానిక సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపడుతోంది. అలాగే భారత వాతావరణ శాఖ హిమాచల్‌కు రెడ్ అలర్ట్ జారీచేసింది. గురువారం నుంచి రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఇదిలా ఉండగా, గురువారం కొండచరియల కారణంగా భారీస్థాయిలో వాణిజ్య సముదాయాలు ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదాన్ని ముందే గుర్తించిన స్థానిక యంత్రాంగం అక్కడి నుంచి ప్రజలను తరలించింది' అని వెల్లడించారు. గత కొద్ది కాలంగా హిమాచల్ ప్రదేశ్ ప్రకృతి విపత్తులతో అల్లాడిపోతోంది. భారీ వర్షాల కారణంగా కులు-మండీని ప్రాంతాలను కలిపే రహదారి దెబ్బతినడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రుతుపవనాలు ఆ రాష్ట్రంలోకి ప్రవేశించిన నాటి నుంచి భారీ వర్షాలకు చాలాచోట్ల మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. ఇప్పటి వరకు రూ.8,014 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అంచనా. 300 మందికిపైగా మరణించినట్లు గణాంకాలను బట్టి తెలుస్తోంది.

## గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు

**తిరుపతి క్రైం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** నలుగురు గంజాయి స్మగ్లింగ్ ముఠా సభ్యులు అరెస్టు చేసి ఒడిశాలో గంజాయిని కొనుగోలు చేసి ముంబైకి తరలిస్తుండగా పట్టుకుని, సుమారు 486000 రూపాయిలు విలువ గల 54 కేజీల గంజాయి, 27 ప్యాకెట్లు, 3సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు తిరుపతి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో నోడల్ అధికారి ఎ. రాజేంద్రకి వచ్చిన ఖచ్చితమైన ముందస్తు సమాచారం మేరకు ఆయన పర్యవేక్షణలో, తిరుపతి రూరల్ ఎస్ఈబి ఇన్స్పెక్టర్ ఫణీంద్ర, ఎస్ఐ భాస్కర్, తిరుపతి రూరల్ సెబ్ స్టేషన్ సిబ్బంది రేణిగంట రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫామ్ నెంబర్ 1కు పడమటి దిక్కున తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా కదలికలు ఉన్న లేపాక్షి బాబా ఫక్రుద్దీన్, అలిమిశెట్టి రాధిక, ఎస్. షారిభా, లేపాక్షి మహమ్మద్ ఆరిఫ్ అనే నలుగురుని గుర్తించి వారిని శోదా చేసి వస్తువులను సీజ్ చేసుకున్నట్లు తెలిపారు.
పై కేసులో గమనించింది ప్రధానంగా గంజాయి సరఫరా ఒడిశా రాష్ట్రం నుండి ప్రారంభమై మన రాష్ట్రం మీదుగా ఇతర రాష్ట్రాలకు రవాణా అవుతున్నట్లు విచారణలో తెలిసిందన్నారు. ఈ కేసును చేధించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి రూరల్ సెబ్ ఇన్స్పెక్టర్ కెవిఎస్ ఫణీంద్ర, ఎస్ఐ భాస్కర్, తిరుపతి రూరల్ సెబ్ స్టేషన్ సిబ్బంది రవి, చిరంజీవి, అశోక్ కుమార్, మహేష్, సురేష్, రాధ, దీప వారిని జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి అభినందించి, రివార్డులను ప్రకటించారు.

వార్త


మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.

-లాస్కీ

# నిరాశానిస్పృహల్లో యువజనం!

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటపట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది యువత విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. దేశం లో కోట్లాది మంది యువతీయువకులు నిరాశా నిస్పృహల తో నీరసించిపోతున్నారనేది పెద్దలకు తెలియంది కాదు. వారిలో నూతనోత్సహాన్ని నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి కూడా పెద్దలకు క్షుణ్ణంగా తెలుసు. కానీ ఆవైపు త్రికరణశుద్ధిగా అడుగులు వేయడం లేదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికల గూర్చే ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్ గురించి మథనపడతారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించినవేగంతో శాస్త్ర,సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు, ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలంపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర అత్యంత కీలకమైందని నేతలు ఒకపక్క వక్కాణిస్తూనే ఉన్నారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయాల్సిన పవిత్ర బాధ్యత యువజన భుజస్కంధాలపై ఉంది. కాగితాలపై కలాల విన్యాసాలతో సిద్ధించేవికావని, పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా, సామాజికంగా, సంస్కృతికంగా యువజనులందరూ కృషిచేస్తేనే ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందనే విషయం కూడా తెలియంది కాదు. ఇందుకోసం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారు. అయినా ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. మరొకపక్క మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో మాటలు చెప్తున్నారే తప్ప చేతల్లో చూపలేకపోతున్నారు. దేశంలో అధికశాతం మంది చదివే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో హోంగార్డు, పోలీసు ఉద్యోగాలకు వెళ్తున్నారు. ఒకరిద్దరు కాదు వందల సంఖ్యలో ఈ నియామక పరీక్షలకు హాజరయ్యేందుకు శిక్షణ పొందుతున్నారు. ఇప్పటికీ కొందరు ఇంజినీరింగ్ పట్టభద్రులు పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు కూడా తమ చదువులకు సంబంధంలేని ఉద్యోగాలకు ఎగబడుతున్నారు. దళారుల చేతుల్లో మోసపోయినవారు ఎందరో ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికే ఆరోగ్య, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. అందుకే ప్రభుత్వ ఉద్యోగాలు వందల సంఖ్యలో ఉంటే లక్షల సంఖ్యలో పోటీపడుతున్నారు. దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తికొలది ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా దళారుల ప్రమేయం లేకుండా ఈ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వం శతవిధాల ప్రయత్నిస్తున్నా కొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు బయటకు వెళ్లిపోతున్నాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలకు సంబంధించి కొన్ని ప్రశ్నాపత్రాలు బయటకు వెళ్లడం, కోట్లాది రూపాయల వ్యాపారం జరగడం తెలిసిందే. ఇందులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలోని కొందరు ఉద్యోగులే ఈ దారుణానికి ఒడిగట్టడం దురదృష్టకరం. పోలీసు అధికారుల దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. దాదాపు వంద మందిని ఇప్పటివరకు పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులు ఏదో ఒకరూపంలో ఎక్కడో ఒకచోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అయితే లక్షలాది మంది ఉపాధి దొరక్క రోడ్లమీదనే ఉంటే ఒక లక్ష ఉద్యోగాలు భర్తీ చేసినంత మాత్రాన సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకవు. ఒక్క తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు జీవనోపాధి కోసం కళ్లుకాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. వీరందరికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం అనేది సాధ్యమయ్యే పనికాదు. అలా కోరుకోవడం కూడా ఏమాత్రం సమంజసంకాదు. యువత భవిష్యత్ గూర్చి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చే నేతలు ఆచరణలో మొండిచెయ్యి చూపుతున్నారు. దేశ వ్యాప్తంగా వేలాదికోట్ల రూపాయలు యువజన సంక్షేమం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా మరెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో నిరుత్సాహం రోజురోజుకు పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన యువతీయువకులు కూడా నిరాశానిస్పృహల్లో మునిగి తేలుతున్నారు. దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతంలోఉన్న యువతపరిస్థితి మరింత దారుణంగా ఉంది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధిదొరక్కపోయినా కనీసం జీవించేందుకు అవసరమైన కనీససంపాదనకు సైతం నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్ర,రాష్ట్రాల పాలకులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. కనీసం యువతీయువకుల సంక్షేమ కార్యక్రమాలు, స్వయం ఉపాధి పథకాలు, ఉద్యోగాల నియామకాల్లో త్రికరణశుద్ధిగా అవినీతికి,అవకతవకలకు అవకాశంలేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని వ్యవహరించగలిగితే కొంతమేరకైనా లక్ష్యం సాధించే అవకాశాలున్నాయి.

జరిగిన దానికై వెనక్కి చూడక, జరగబోయే దానికై ముందుకు నడువు.



మాసినా

ప్రమాదాన్ని ముందుగా ఊహిస్తే దానిని సగం అధిగమించినట్లే.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## చంద్రయాన్-3 విజయం

చంద్రయాన్-3 విజయవంతం కావడం భారతీయుల అందరికీ గర్వకారణం. ప్రపంచ దేశాల్లో చంద్రుని దక్షిణ భాగంలో కాలు మోపిన మొదటి దేశంగా భారత్ చరిత్రలో నిలిచిపోతుంది. విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై సాఫీగా చేరిన క్షణాలు మరపురానివి. ఎంతో క్లిష్టమైన ఈ ప్రక్రియను, తక్కువ ఖర్చుతో సమర్థవంతంగా సాధించిన ఇస్రోశాస్త్రవేత్తలకు అభినందనలు. వైజ్ఞానిక రంగంలో అగ్రగామిగా నిరూపించిన చంద్రయాన్-3 భారత్‌శక్తివంతమైన దేశంగా బలపడడానికి ముందడుగు. ఈ మధ్యనే రష్యా ఇలాంటి ఆపరేషన్‌లో వైఫల్యం చెందడం ఇదెంత క్లిష్టమైన విజయమో తెలియచెప్పే సందర్భం. ఇది భారత్‌కు పండుగ రోజు.

-డా.డి.వి.జి.శంకరావు, పార్వతీపురం

## శుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడిపరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు,పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్య నిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరకకూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద,బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితు ల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వందలాది మంది రోగులకు సరైనవైద్యం అందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు తీసుకోవాలి.

-బి. మాధు, నంద్యాలజిల్లా

## రీడర్ అలవెన్స్

అంధులైన ఉపాధ్యాయులు మోడల్ స్కూల్, గురుకులాలలో, జూనియర్ కళాశాలలో బోధించే వారికి తప్పనిసరిగా వారికి ఇచ్చే నెలసరి వేతనంతోపాటుగా రీడర్ అలవెన్స్ కూడా ప్రతి నెల మంజూరు చేయాలి. వారు చదవడానికి, రాయ డానికి, బోధించడానికి డ్రాయింగ్స్, పటాలు బోర్డుపై గీయడానికి కంప్యూటర్ చూడడానికి, చిన్న అక్షరాలను చదవడానికి చాలా ఇబ్బందులు పడుతుంటారు. వారికి సహాయం చేసే విధంగా రీడర్ అలవెన్స్ తప్పనిసరిగా మంజూరు చేయాలి..

-రాపాక రవీందర్, జనగాం

## సమస్యను పరిష్కరించండి

డబుల్ ఇంజన్‌సర్కార్ అని చెప్పుకుంటున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మణిపూర్‌లో నాలుగు నెలలుగా కొనసాగుతున్న హింసాకాండను నివారించడంలో పూర్తిగా వైఫల్యం చెందింది. రాష్ట్రంలో వివిధ తెగల మధ్య విపరీత వైషమ్యాలు ఏర్పడి ఒకరినొకరు హింసకు ప్రేరేపించుకోవడం వలన దీర్ఘకాలంగా ఆ రాష్ట్రంలో రావణకాష్టం రగులుతోంది. అధిక సంఖ్యాకుల తెగ మైతీకు చెందిన ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ప్రభుత్వం సమస్య పరిష్కారంలో చేతులెత్తేసింది. కేంద్ర ప్రభుత్వం మణిపూర్ హింసకు కారణాలు కనుగొనడానికి, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యానికి కారణాలు చెప్పడానికి అజయ్‌లాంబ నేతృత్వంలో కమిషన్ వేసి కాలయాపన చేస్తోంది. దీంతో మణిపూర్‌లో అల్లర్లు, ఆందోళనలు జరిగి మరెంత మంది అమాయకులు చనిపోతారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మణిపూర్ సంక్షోభ నివారణ కోసం రాష్ట్రాన్ని కొద్ది నెలలు రాష్ట్రపతిపాలనలో ఉంచాలి.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాలజిల్లా

## ఎంతటి వారినైనా

వేగంగా పరిగెత్తడంలో తనని మించిన వారెవరు లేరనే గర్వంతో కుందేలు మెల్లిగా నడిచే తాబేలు వద్దకి వెళ్లి ఇక్కడి నుంచి ఆ చెరువు ఒడ్డుదాకా నడుద్దామని ఎవరు ముందు ఆ ఒడ్డు వద్దకు చేరుకుంటారో వారే విజేతలని తాబేలుని పందేనికి పిలుస్తుంది. పందేంలో తాబేలే గెలుస్తుంది. వేటగాడి వలలో చిక్కుకున్న పావురాలన్నీ ఉపాయంపన్ని కూడబలుక్కుని ఒక్కసారిగా వలతో సహా పైకెగరతాయి. అన్ని ఒక్కటై ఆలోచించుకుని వేటగాని బారినుంచి తప్పించుకుంటాయి. బుద్ధిబలం ఉపయోగిస్తే బలమైన శత్రువుని సైతం బోల్తా కొట్టించవచ్చు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చు. విజేతలు కావచ్చు. అలాగే ఐకమత్యంతో కూడా పైవన్ని సాధించవచ్చు.

-మిథునం, హైదరాబాద్

## పరిశోధనలు అభివృద్ధి చేయాలి

భారతదేశం శాస్త్రసాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతుంది. అదే తరహాలో ఆర్థికరంగంలో సామాజిక రంగంలో కూడా పరిశోధనలు జరగవలసిన అవసరం ఉంది. భారతదేశ సమగ్ర అభివృద్ధికి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాల్సి ఉంటుంది. దేశంలోని యూనివర్సిటీల్లో వివిధ విభాగాల్లో పరిశోధనల్లోనూ అభివృద్ధి చెందడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పాత క్రిమినల్ చట్టాలు, కొత్త ముస్తాబులు!

**నేరాలను శాస్త్రీయపరిశోధన ద్వారానే డిటెక్ట్ చేస్తున్న సమయం ఇది. అందుకే పోలీసులు ఇమేజిని చట్టంలోని మార్పు ద్వారా పెంచే సందర్భాన్ని పోగొట్టుకోకూడదేమో. ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి ఐపిసి, సిఆర్ పిసి, ఎవిడెన్స్ యాక్ట్‌లను దేశకాల పరిస్థితులను బట్టి సవరించుకోవడం, మార్పులు చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కేంద్ర ప్రభుత్వ చొరవను అభినందించక తప్పదు. అయితే క్షేత్రస్థాయిలోని మార్పులను పరిగణనలోకి తీసుకొని చట్టాల మార్పులు, కూర్పులు, చేర్పులు చేయాల్సిన అవశ్యకతను పార్లమెంటరీ కమిటీ గుర్తించి తగు సూచనలు ఇస్తే మరింత బాగుంటుంది.**



రావులపాటి సీతారాంరావు

దేశ సమగ్రత చెక్కుచెదరని రీతిలో ఉండేందుకు విజ్ఞులు కొన్ని విషయాలను పూర్తిగా ఆకళింపుచేసుకొని ప్రభుత్వ దృష్టికి ప్రజాభిప్రాయాన్ని అవసరమనిపిస్తే తీసుకొని రావాల్సిన అవశ్యకత ఉంది. అనేక కారణాల వల్ల ప్రభుత్వాలు కేవలం రాజకీయ పరిణామాలనే దృష్టిలో పెట్టుకొని, తాము చేస్తున్న పనులు అన్నీ సవ్యంగానే ఉన్నాయన్న ధీమాతో ఉండే అవకాశం ఉంది. ఈ మధ్య మీడియా కూడా కొన్ని కారణాల వల్ల సున్నితమైన విషయాలను ప్రభుత్వాల దృష్టికి తేవటం లేదు. విపక్షాలు కూడా రాజకీయ కోణంలోనే ప్రభుత్వాలు చేసే పనులన్నీ తప్పు అనే విధంగా విమర్శలు గుప్పించటమే తన కర్తవ్యంగా భావిస్తున్నారు. అందుకనే ప్రభుత్వ చర్యలు, పనితీరు ప్రజల శ్రేయస్సును, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తున్నవా లేవా, అవసరమైతే దిద్దుబాటు చర్యలు తీసుకోవడానికి సూచనలు ఇవ్వతగునా లేదా అన్నది మేధావులు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ మధ్యనే క్రిమినల్ చట్టాల్లో (ఐ.పి.సి, సిఆర్‌పిసి, ఎవిడెన్సు యాక్ట్) కొన్ని సవరణలు ప్రభుత్వం తలపెట్టి, పార్లమెంటులో ప్రవేశపెట్టిన తరువాత పార్లమెంటరీ కమిటీకి పంపటం జరిగింది. ఇది సరైన సమయం. కమిటీ దృష్టికి ప్రజాభిప్రాయాన్ని మీడియా ద్వారానో, మరో సరైన మార్గంలోనో తీసుకొని వెళ్లగలిగితే సవరణలు అవసరమైతే, ప్రతిపాదించే అవకాశం కమిటీ తీసుకోగలుగుతుంది. క్రిమినల్ చట్టాల పేర్లు మార్చడం అనవసరం అని చాలా మంది భావన. హిందీ పేర్లు కూడా అలవాటు కావాలంటే చాలా సమయం పడుతుంది. చట్టాలను కుదించటమో, పేర్లు మార్చటమో చేస్తే ఏ ఉపయోగం ప్రజలకు కలుగుతుందని ఆలోచిస్తే జవాబు చెప్పటం కష్టం. రాజ్యాంగ నిర్మాతలు ఏ భాషను రాజ్యాంగ నిర్మాణంలోనూ, చట్టాలకూ వాడాలని అప్పుడే విస్తృతంగా చర్చించారు. ఇంగ్లీషు అధికార భాష అవటం వల్ల ఆ భాషే సముచితం అని భావించారు. ఇంగ్లీషు అన్ని రాష్ట్రాల్లో అధికార భాషగా ఉన్నంత కాలం చట్టాలు ఇంగ్లీషు భాషలోనే ఉండాలనుకున్నారు. అనుభవం వల్ల అదే సమంజసమనుకోక తప్పదు. అనవసరంగా సౌత్ ఇండియా, నార్త్ ఇండియా, భౌగోళిక సరిహద్దులు ఎవరి ఆలోచనల్లోకి రావు. ఇలాంటివి తలపెట్టేనే భాషోద్యమాలు బయటకు వచ్చే ప్రమాదం ఉంది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ప్రాణం పోసుకోవడం, హిందీని జాతీయ భాషగా కొన్ని రాష్ట్రాలు అంగీకరించకపోవడం వల్లనే అన్న సంగతి మర్చిపోకూడదు. కోర్టులలో వాడే భాషఇంగ్లీషు. హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జీలు తరచుగా ఇతర రాష్ట్రాల్లోకి ట్రాంసవర్ అవటం చూస్తూనే ఉన్నాం. సమస్య పరిష్కారానికి భాష చాలా ముఖ్యం. ఈ విషయంతోపాటు లాయర్లు, లిటిగెంట్లు, న్యాయమూర్తులూ ఈ మార్పులతో కొన్నేళ్లు తికమకపడక తప్పదు. న్యాయపాలన కోసం శ్రమించేవారూ, న్యాయ పోరాటం చేసేవారు, న్యాయం విడమర్చేవారు, పాలకులూ, ప్రజలూ ఈ మార్పును సమగ్రంగా తెలుసుకొని ఉంటే మంచిది. అన్ని





సెక్షన్లలో మార్పులు, కుదింపులు చేయడం జరిగింది. ఐపిసి 302 అంటే అందరికీ హత్యకు సంబంధించిన నేరం అని తెలుసు. బి.యన్.యస్ ( భారతీయ న్యాయ సంహిత) 99 అంటే 302 బదులు ఇ99 వచ్చింది అని గుర్తుంచుకోవడానికి సమయం పడుతుంది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్- చట్టంగా వచ్చినప్పుడు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బి.యన్.యస్.యస్)గా మార్పు చెందుతుంది. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (భారతీయ సాక్ష్య) బి.యస్‌గా పిలవబడుతుంది. దేశద్రోహ చట్టం రద్దు అయిందని కొంత మంది సంబరపడవచ్చు కానీ 150 సెక్షన్‌గా మార్పుచెంది మరింత కఠినతరం చేయబడిందని విశ్లేషకులు సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. ఇప్పుడే సమగ్రంగా ఈ క్రిమినల్ యాక్ట్ మార్పులను గురించి విశ్లేషణ చేయడం సమంజసం కాదు. చట్టాలు అయిన తర్వాతనే మనకు మార్పులు, సవరణలు, కుదింపులు తెలుస్తాయి. కొండను తవ్వి ఎలుకను పట్టారు అని కొందరు విమర్శించడం కూడా తగదు. సమగ్రంగా తెలిసీ తెలియనప్పుడు మార్పుల సమీక్ష చేయడం తొందరపాటు చర్యే అవుతుంది. పోలీసుల పనికి సంబంధించి ఈ బిల్లులో మార్పులు చాలా వచ్చాయని అంటున్నారు. సెర్చెస్, వీడియోలు తీయడం (నేర స్థలాలలో) మంచి మార్పుగా భావించాలి. అదేవిధంగా దేశంలో ఎక్కడి నుంచైనా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం కూడా హర్షించదగ్గ పరిణామం. నేర స్థలాల్లో ఫోరెన్సిక్ బృందాలను విస్తృతంగా వాటం, సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్‌కు సహాయపడుతుంది. ఆ మార్పు కూడా స్వాగతించాలి. సామాజిక శిక్షలు (జైళ్లకు పంపటం, పెనాల్టీలు విధించడం బదులుగా) చిన్న చిన్న నేరాలు చేసేవారిలో పరివర్తనకు దోహదం చేస్తుంది. ఆ విధమైన మార్పు శిక్షాస్మృతిలో వచ్చిందని ఈ కొత్త మార్పులను అధ్యయనం చేసేవారు చెబుతున్నారు. ఉగ్రవాదాన్ని మూకహత్యలను ఈ కొత్త చట్టంలో నిర్వచించటం జరిగింది. అదే విధంగా ఎఫ్.ఐ.ఆర్ నుంచి కేసు డైరీలు, చార్జిషీట్లు, న్యాయ నిర్ణయాలు అన్ని కేసులలో డిజిటలైజ్ చేయడం కూడా మంచి పరిణామం. నేర పరిశోధనకు ఈ రికార్డులు పనికి వస్తాయి. పోలీసు శిక్షణతోపాటు వారిని ప్రజలకు మరింత దగ్గరగా చేర్చే మార్పులు ఈ బిల్లులలో సంభవిస్తే శుభపరిణామంగా భావించాలి.ఇతరదేశాలలో ప్రజలు పోలీసులను నమ్ముతారు. మన దేశంలో పోలీసుల ముందు నిందితులు, నేరాలను ఒప్పుకుంటే కోర్టులలో ఆ ఒప్పుదలను ఎడ్మిట్ చేయరు. నేరాలను ఆసాంతం పరిశోధించే పోలీసులను అందుకే ప్రజలు నమ్మటం రోజురోజుకూ తక్కువ అవుతున్నది. బ్రిటిష్ వారు అప్పటి పోలీసులను అనేక కారణాల వల్ల నమ్మలేదు. ఇప్పుడు మన పోలీసులను మనం చట్టపరిధిలో నమ్మగలిగితే నైతికంగా వారు పెరిగేఅవకాశం ఉంది. నేరస్తులను రిఫార్మ్ చేయాలని మనం అనుకుంటున్నప్పుడుపోలీసు వ్యవస్థను కూడా రిఫార్మ్ చేయాలనుకుంటే వారిపట్ల వారికి సద్భావన కలిగే విధంగా చట్టాల్లో మార్పుతెస్తే బాగుంటుందేమో! 'నా ముందు నిందితుడు ఇచ్చే సాక్ష్యం కోర్టులలో పనికిరాదు అనుకున్నప్పుడు నాకున్న విలువ ఏపాటిది? అన్న తక్కువ భావన నుంచి పోలీసును విముక్తుడిని చేయగలిగితే సమాజానికి మరింత ప్రయోజనకారిగా పోలీసు మారే అవకాశం ఉంది. నేరాలను శాస్త్రీయపరిశోధన ద్వారానే డిటెక్ట్ చేస్తున్న సమయం ఇది. అందుకే పోలీసులు ఇమేజిని చట్టంలోని మార్పు ద్వారా పెంచే సందర్భాన్ని పోగొట్టుకోకూడదేమో. ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి ఐపిసి, సిఆర్ పిసి, ఎవిడెన్స్ యాక్ట్‌లను దేశకాల పరిస్థితులను బట్టి సవరించుకోవడం, మార్పులు చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కేంద్ర ప్రభుత్వ చొరవను అభినందించక తప్పదు. అయితే క్షేత్రస్థాయిలోని మార్పులను పరిగణనలోకి తీసుకొని చట్టాల మార్పులు, కూర్పులు, చేర్పులు చేయాల్సిన అవశ్యకతను పార్లమెంటరీ కమిటీ గుర్తించి తగు సూచనలు ఇస్తే మరింత బాగుంటుంది. ●

# చట్టసభల్లో బిసిలకు న్యాయం జరిగేనా?

బూర్గుపల్లి కృష్ణ యాదవ్

రాష్ట్రంలో ఎన్నికల వేడితోపాటు బిసిలకు అధిక శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ కూడా మొదలైంది. అధికార బిఆర్ఎస్ పార్టీలో చాపకింద నీరులా వాదం బుసకొడుతున్నా తమ ప్రతిపాదనను కెసిఆర్ ముందర పెట్టడానికి సాహసం చేయలేకపోతున్నారు. 115 నియోజకవర్గాల్లో మొదటి లిస్టు ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ, బిసిలకు గతంలోని 22 స్థానాలకు పరిమితం చేశారు. కొత్తగా బిసిలకు అవకాశాలు కల్పించిందిఏమీ లేదు. ప్రజాకర్షక పథకాలతో బిసిల ఓట్లు దండుకొని తెలంగాణ రాష్ట్రంలో హ్యాట్రిక్ సిఎంగా రికార్డు సృష్టించాలని తహతహలాడుతున్నారు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కమిటీకి బిసి నినాదం గుసగుసల గుచ్చుకుంటుంది. అందుకే కాబోలు కాంగ్రెస్ పార్టీరాష్ట్ర కమిటీ బిసిలకు 34 స్థానాలు కేటాయిస్తామని హామీ ఇస్తున్నది. మరోపక్క బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకులు మాకు 50 స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా బిసిల ఓట్లే లక్ష్యంగా దేశ జనగణనలో బిసి కులాల గణనకు మేము అనుకూలమని, అధికారంలోకి వస్తే హామీని అమలుపరుస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రకటించే అవకాశం కనిపిస్తోందని కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ గత చరిత్రను తవ్వి చూస్తే బిసిలకు న్యాయం చేస్తారని నమ్మే పరిస్థితి అయితే సంపూర్ణంగా లేదు. నిరంతరం బహుజనవాదం వినిపిస్తున్న బిఎస్పీ, పార్టీ బిసిలకు 70 స్థానాలు కేటాయిస్తామని సంవత్సర కాలంగా ఆ పార్టీ






నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో ప్రకటిస్తున్నా ఆ పార్టీ రాష్ట్ర అధిష్ఠానం రాజకీయంగా బలంగా లేకపోవడంతో రాజకీయ అభద్రతాభావంలో బిసిలు ఆ పార్టీవైపు కన్నెత్తి చూడడం లేదు. రోజురోజుకు రాష్ట్రంలో బిసి ఉద్యమం తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో తప్పని పరిస్థితుల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసి జపం చేస్తున్నాయి. బిసి వ్యతిరేకతను నింపుకున్న బిజెపి పార్టీ మాత్రం బిసిల ఓట్లకోసం ఆరాటపడుతున్నది తప్పవచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిసిలకు ఎన్నిసీట్లు కేటాయిస్తారో ప్రకటించడంలేదు. బిసిలు పోటీచేసే దగ్గర అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యర్థులుగా బిసిలకు అవకాశం కల్పించాలని పెట్టుబడిదారులను, అగ్రకుల నాయకులను పోటీగా బరిలోకి దింపితే తగిన గుణపాఠం చెబుతామని బిసి ఉద్యమనాయకులు అన్ని రాజకీయ పార్టీల నాయకులను హెచ్చరిస్తున్నారు. వచ్చే శాసనసభ సాధారణ ఎన్నికలలో అన్నిరాజకీయ పార్టీలు సామాజిక న్యాయస్ఫూర్తితో జనాభా నిష్పత్తిన అసెంబ్లీ స్థానాలు కేటాయించి నామినేటెడ్ పదవులలో కూడా సమాన అవకాశాలు కల్పించిన రాజకీయ పార్టీకే మద్దతు ఉంటుందని బిసిలు స్పష్టం చేస్తున్నారు. అగ్రకుల రాజకీయ పార్టీల జెండాలు మోసిమోసి అలసిపోయిన బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకులలో ఈ మధ్యకాలంలో మార్పుస్పష్టంగా కనిపిస్తున్నది. ఎవరికి వారేయమునా తీరే అన్న చందంగా కాకుండా అందరూ ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేసుకొని పట్టుదలతో ఏకతాటిపై నడుస్తే 2028లో అధికారం చేపట్టం ఖాయం. వివిధ రాజకీయ పార్టీలలో కార్యకర్తలుగా, ఓటర్లుగా విడివిడిగా ఉన్న వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలందరూ ఏకం అవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. ●

# యుజిసి నూతన విధానాలు ఉన్నత విద్యకు ఎంతో మేలు!

డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్

విశ్వవిద్యాలయ నిధుల సంఘం (యూజిసి) న్యూఢిల్లీ, దేశంలోని యూనివర్సిటీలు, కాలేజీలని నియంత్రణ, నిధులు, పర్యవేక్షణ చేసే అత్యున్నత జాతీయ సంస్థ. నూతన విద్యావిధానం 2020 ప్రకారం దేశంలో నూతన విద్యా సంస్కరణలకు అనుగుణంగా నేడు విశ్వవిద్యాలయ నిధుల సంఘం పలు విప్లవాత్మక నిర్ణయాలను తీసుకుని దేశంలో పలు జాతీయ సంస్థలు, యూనివర్సిటీలకు మార్గదర్శిగా పనిచేస్తుంది.ఇటీవలయూజిసి పలు నిర్ణయాలు తీసుకొని అమలు చేయమని విద్యాసంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. యూజిసి ప్రవేశపెట్టిన పలు విధానాలు ఉత్సహ్, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్, ఈ-సమాధాన్ లాంటి ఈ-గవర్నెన్స్ నూతన పద్ధతులు కాకుండా ఇతర సంస్కరణలు అధ్యాపకులకు, పరిశోధక విద్యార్థులకు, విద్యార్థులకు సులభంగా, సరళంగా,సౌకర్యంగా ఉన్నాయి. ఉన్నత విద్యలో పరివర్తన వ్యూహాలు పలు చర్యలను చేపట్టడం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఉత్సహ్ అనే పోర్టల్‌ను అభివృద్ధి చేసింది. ఈ పోర్టల్ జాతీయ విద్యావిధానం 2020 ప్రకారం దేశంలోని ఉన్నత విద్యాసంస్థలు అంతటా దాని వ్యూహాత్మక కార్యక్రమాల అమలును సమర్థవంతంగా ట్రాక్ చేస్తుంది. వాటికి మద్దతు ఇస్తుంది. ఈ పోర్టల్ ఉన్నత విద్యలో గుణాత్మక సంస్కరణల కోసం యూజిసి కార్యక్రమాల గురించి వివరణాత్మక సమాచారాన్ని అందిస్తుంది. జాతీయ విద్యావిధానం 2020,పరిశ్రమల,ఆర్థిక వ్యవస్థ అవసరాలను తీర్చడానికి నైపుణ్యం- ఆధారిత విద్యపై దృష్టి సారించడం ద్వారా ఉన్నత విద్యను మార్చడానికి ప్రయత్నిస్తుంది. జాతీయ విద్యావిధానం సాధారణ విద్యతో వృత్తి విద్యను సమగ్రపరచాలని, ఉన్నత విద్యా సంస్థల్లో పరిశ్రమ- అకాడెమియా సహకారాన్ని బలోపేతం చేయాలని కూడా సిఫార్సు చేస్తుంది. ఈ దిశగా 'ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్' అనే కొత్త కేటగిరీ పొజిషన్ల ద్వారా పరిశ్రమల, ఇతర వృత్తిపరమైన నైపుణ్యాన్ని విద్యాసంస్థల్లోకి తీసుకురావడానికి, నేడు కొత్త చొరవ తీసుకుంది. ఇది వాస్తవ ప్రపంచ అభ్యాసాలను, అనుభవాలను తరగతి గదుల్లోకి తీసుకువెళ్లడానికి, ఉన్నత విద్యాసంస్థలలో అధ్యాపక వనరులను పెంపొందించడానికి సహాయపడుతుంది. ప్రతిగా సంబంధిత నైపుణ్యాలతో కూడిన శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్ల నుండి పరిశ్రమలు, సమాజం రెండు ప్రయోజనం పొందుతాయి. నిర్ణీత కాలవ్యవధిలో పలు రంగాలలో కృషి చేసిన వారి సేవలు వినియోగించుకోవడం వల్ల విద్యార్థులు, పరిశ్రమలు ఇతర వృత్తులలో ప్రావీణ్యం సాధిస్తారు. దీనివల్ల ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతుంది. కానీ యూనివర్సిటీలో ఆయా రంగాల్లో నిపుణులను జాగ్రత్తగా ఎంపిక చేయాలి. అప్పుడే సత్ఫలితాలు వస్తాయి. నేడు దేశంలో కొన్ని వివిధ జాతీయ సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయి. మన రాష్ట్రంలో ఉదాహరణకు ఉస్మానియా యూనివర్సిటీలో ఇటీవల మైనింగ్ విభాగంలో ఇద్దరు సింగరేణి ఉద్యోగులు ప్రొఫెసర్లుగా నియమించబడ్డారు. వివిధ వాటాదారుల (విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది) సమస్యలు, ఆందోళనలను పరిష్కరించడానికి యూజిసి వివిధయంత్రాంగాలను తీసుకొని వచ్చింది. సింగిల్ విండో సిస్టమ్ అందుబాటులో లేనందున వాటాదారులు వివిధ చోట్ల అనేక ఫిర్యాదులు చేస్తున్నారు. దాని కారణంగా పరిష్కార యంత్రాంగాలు నెమ్మదిగా ఉన్నాయి. ఇది వాటాదారులకు మరింత ఆందోళన కలిస్తుంది. ఇన్‌స్టిట్యూషనల్ ఎంటిటీ గ్రీవెన్స్‌ల పరిష్కారం ఎల్లప్పుడూ యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ అత్యంత ప్రాధాన్యతా అంశంగా ఉంది. కాబట్టి 'ఇ-సమాధాన్ ఆన్‌లైన్ గ్రీవెన్స్ రిజిస్టరింగ్, మానిటరింగ్ సిస్టమ్‌తో' ముందుకు వచ్చింది. ఇది ఫిర్యాదులు, ఫీడ్‌బ్యాక్, ప్రశ్నలను






గుర్తించి దరఖాస్తు చేసుకోవడానికి వాటాదారులకు ఉండే ఒక డిజిటల్ ప్లాట్‌ఫారమ్. ఈ ప్లాట్‌ఫారమ్ ఫిర్యాదుల పరిష్కారానికి కాలపరిమితి గల యంత్రాంగాన్ని నిర్ధారిస్తుంది. దీనివల్ల దేశంలోని పలు విశ్వవిద్యాలయాల్లో, కళాశాలల్లో విద్యార్థులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలను వాటి పరిష్కారానికి మార్గాలను పరిష్కరించే విధంగా ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.ఇటువంటి జాతీయ పోర్టల్‌ద్వారా దేశంలోని విద్యాసంస్థల్లో ఉన్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడానికి ఈ పోర్టల్ ఉపయోగపడుతుందని యుజిసి పేర్కొంది. దేశంలోని పలు జాతీయ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన అధ్యాపక నియామకాలకు సంబంధించి ఒక ప్రత్యేకమైన ఆన్‌లైన్‌పోర్టల్ 'సి.యుచయాన్'ని ఇటీవల యూజిసి ప్రారంభించింది. ఈ కామన్ ఆన్‌లైన్ పోర్టల్‌ద్వారా దేశంలోని అన్ని కేంద్ర,విశ్వవిద్యాలయాలకు సంబంధించిన ఖాళీలకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ విధానంలో త్వరగా నియామకాలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడంలో, పారదర్శకతకు సంబంధించిన అంశాలలో ఆశావాహులకు మరింత సులభంగా ఉండడానికి ఈపోర్టల్ దోహదపడుతుంది. జాతీయ విద్యావిధానం 2020 ప్రకారం అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఎబిసి) దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో ఒక ప్రోగ్రామ్ నుండి తగిన 'క్రెడిట్ ట్రాన్స్‌ఫర్' మెకానిజంతో చదువుకునే స్వేచ్ఛతో విద్యార్థుల అకడమిక్ మొబిలిటీని సులభతరం చేయడానికి ఉద్దేశించబడింది. ఇది డిగ్రీ /డిప్లొమా/పి.జి-డిప్లొమా మొదలైన డిగ్రీలు సాధించడానికిదారితీస్తుంది. 'ఎబిసి' రిజిస్టర్డ్ సంస్థలు అందించే క్రెడిట్‌లను విద్యార్థుల ఖాతాల్లో జమచేస్తుంది. అకడమిక్ బ్యాంక్ క్రెడిట్‌లు విద్యార్థి నుండి నేరుగా కాకుండా సంస్థల నుండి మాత్రమే భాగస్వామ్యం చేయబడతాయి. ఎబిసి ద్వారా నిల్వ,ధ్రువీకరణ కోసం అధీకృత సంస్థ సమర్పించిన క్రెడిట్‌లు మాత్రమే ఆమోదించబడతాయి. ఈ విధానంలో క్రెడిట్‌ల సమగ్రతను ఉంచడానికి, వాటిని నిర్వహించడానికి విద్యాసంస్థలను అనుమతిస్తుంది.అలాగే విద్యార్థి క్రెడిట్‌ల ప్రామాణికత, గోప్యతను కాపాడుతుంది. ఎబిసి విద్యార్థులకు బహుళ ప్రవేశం, బహుళ నిష్క్రమణలను అనుమతిస్తుంది. అంటే వివిధ దశల్లో ఒక కోర్సు నుండి ఎగ్జిట్‌కావొచ్చు.నచ్చినప్పుడు దానిని పూర్తి చేయవచ్చు. పాఠ్యప్రణాళిక రూపకల్పన, అభివృద్ధికి మరింత సౌకర్యవంతమైన విధానాన్ని రూపొందించడంలో సహాయపడుతుంది. భారతదేశంలో విదేశీ విశ్వవిద్యాలయాల ఏర్పాటు చేసేలా పలు మార్గదర్శకాలు యూజిసి విడుదల చేసింది.విదేశీ యూనివర్సిటీల ఏర్పాటువల్ల విదేశీ విద్యార్థులతో సహకార పరిశోధన లేదావిద్యా కార్యకలాపాలను అభివృద్ధిచేయడానికి మనదేశ విద్యార్థులకు సహాయపడుతుంది. విదేశీ విశ్వవిద్యాలయాల్లో భారతీయ విద్యావేత్తలు అనేక మంది ఉన్నారు. వారు తమ సొంత విశ్వవిద్యాయాలలో బోధించడానికి భారతదేశానికి రావొచ్చు. ఇది దేశంలో ఉన్నతవిద్యాస్థాయిని మెరుగుపరుస్తుంది.ఇది చర్చల దశలో ఉంది. ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు భారత దేశంలో పనిచేయడానికి సులభతరం చేయబడతాయని నూతన విద్యావిధానం పేర్కొంది.విదేశీ విశ్వవిద్యాలయాల ఏర్పాటు ఇందుకోసం ఉపయోగపడుతుందని విద్యావేత్తల అభిప్రాయం. ఈ నిర్ణయంవల్ల భారతీయ విద్యార్థులు సరసమైన ఖర్చుతో విదేశీఅర్హతలను పొందేలాచేస్తుంది. ఈ నిబంధనలు భారత దేశంలోకి విదేశీ ఉన్నత విద్యాసంస్థల ప్రవేశాన్ని సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయని యూజిసి ముసాయిదాపేర్కొంది. ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ (ఐ.కె.ఎస్)అనేది న్యూఢిల్లీలో విద్యామంత్రిత్వశాఖ కిందపనిచేస్తున్న ఒక వినూత్న సెల్. కళలు, సాహిత్యం, వ్యవసాయం, ప్రాథమిక శాస్త్రాలు, ఇంజినీరింగ్, టెక్నాలజీ, ఆర్కిటెక్చర్, మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్, మొదలైన వాటిలో మనదేశం గొప్పవారసత్వాన్ని, సాంప్రదాయజ్ఞానాన్ని వ్యాప్తి చేయడం కోసం ఇదిపనిచేస్తుంది. భారతదేశ విజ్ఞానాన్ని సంరక్షించడానికి దేశంలోని ఉన్నతవిద్యాసంస్థలకు అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ పలు కోర్సుల్లో ఇండియన్ నాలెడ్జ్ సిస్టం సంబంధించిన అంశాలను సిలబస్‌గా జతచేర్చాలని, దీనివల్ల భారతదేశం విజ్ఞాన గొప్పతనాన్ని నేటి విద్యార్థులు తెలుసుకుంటారని యూజిసి ఉన్నత విద్యాసంస్థలకు ఆదేశాలను జారీ చేయడం జరిగింది. ●

# చంద్రయాన్-3తో విశ్వంలో మార్మోగుతున్న షార్ పేరు

### విక్రమ్ సారాభాయ్ పేరుతోనే విక్రమ్ ల్యాండర్

### చంద్రునికి గురిపెట్టిన నేల ఇదే

### ప్రపంచ రికార్డుకు అడుగుపడింది ఇక్కడే



షార్‌లోని రాకెట్ కేంద్రం ముఖద్వారం (ఇన్‌సెట్ : అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్)


**శ్రీహరికోట (తడ), ఆగస్టు 24 ప్రభాతవార్త:** చంద్రయాన్-3తో ప్రపంచం మొత్తం శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం వైపు చూస్తోంది. ప్రపంచ రికార్డు సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంత పేరు వచ్చిందో చంద్రయాన్-3ని రోదశిలోకి మోసుకెళ్లిన ఎల్‌విఎం3 ఎం4 రాకెట్‌కు అంత పేరువచ్చింది. ఈ రాకెట్‌ను ప్రయోగించింది ఒకప్పటి ఉమ్మడి నెల్లూరు జిల్లా, ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం. ఇక్కడి నుంచి ఇప్పటికి ఎన్నో రాకెట్లు ప్రయోగించినప్పటికీ చంద్రయాన్3తో దశాబ్దాల భారతీయుల కల నెరవేరినట్లయింది. ఇంతకీ ఈ నేల ప్రాధాన్యత ఏమిటంటే ఒకప్పుడు అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలు స్థల అన్వేషణ చేస్తుంటే వారికి కనిపించిన నేల ఈ శ్రీహరికోట దీవి. అప్పటికే అంతరిక్ష శాస్త్రవేత్తగా అగ్రగణ్యునిగా ఉన్న విక్రమ్ సారాభాయ్ అనే ఒక మహానుభావుడు ఈ నేలను గుర్తించారు. ఇక్కడ రాకెట్ ప్రయోగాలకు ఎంతో అనుకూలంగా ఉందని ఆయన తలపోశారు. సమీపంలోని సూళ్లూరుపేటకు చెందిన కొందరు ఇప్పటికీ సారాభాయ్‌ను గుర్తు చేసుకుంటూ ఉంటారు. ఈ స్థల అన్వేషణ తర్వాత ఇంతకన్నా మంచి స్థలం తమకు లభించదేమో అని ఆయన ఎగిరి గంతేసినంత పనిచేశారట.

సారాభాయ్ తెచ్చిన ఈ శ్రీహరికోట క్రమంగా షార్ పేరుతో అభివృద్ధి చెంది నేడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. ఎన్నో రకాల రాకెట్ల ప్రయోగాలు, వంద ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చడమే కాకుండా గ్రహాల పరిశోధనలకు పంపించిన రాకెట్లు సైతం ఇక్కడి నుంచే ప్రయోగిస్తున్నారు. సూళ్లూరుపేట అనే చిన్న పట్టణానికి తూర్పు దిశగా పులికాట్ సరస్సులో శ్రీహరికోట దీవికి అప్పట్లోనే ఒక రోడ్డు వేశారు. ఆ రోడ్డుకు విక్రమ్ సారాభాయ్ పేరు పెట్టారు. ఈ మార్గం ప్రస్తుతం శ్రీహరికోటలోని రాకెట్ ప్రయోగ వేదికల వరకు ఉంటుంది.

రాకెట్ విజ్ఞానానికి పురుడు పోసుకున్న కేరళలోని అంతరిక్ష కేంద్రానికి విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ అనే పేరు పెట్టారు. ఇవి కాకుండా పలు రాకెట్లలో ఉపయోగించిన కొన్ని ఉపకరణాలకు కూడా విక్రమ్ పేరు పెట్టి ఉన్నారు. ప్రస్తుతం చంద్రయాన్ ప్రయోగంలో విక్రమ్ ల్యాండర్ పేరుతో జాబిల్లిపై జెండా పాతారు. వాస్తవానికి నాలుగేళ్ల క్రితం చంద్రయాన్-2లో ఉపయోగించిన ల్యాండర్ పేరు కూడా విక్రమ్ ల్యాండర్‌గానే ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అది విఫలం చెందడంతో చంద్రయాన్-3లో ప్రవేశపెట్టిన విక్రమ్ ల్యాండర్ పేరు ఎక్కడా చాలారోజుల వరకు ప్రస్తావించలేదు. అఖరుకి జూలై 14న చంద్రయాన్-3ని శ్రీహరికోట నుంచి ప్రయోగించినప్పుడు కూడా ల్యాండర్, అందులో ఉన్న రోవర్ అంటూ పేర్కొన్నారు తప్ప విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ అని చెప్పలేదు.

ఎట్టకేలకు రెండు వారాల నుంచి విక్రమ్ ల్యాండర్ పేరు ప్రసార మాధ్యమాలలో మార్మోగుతోంది. చివరికి విక్రమ్ ల్యాండర్ జాబిల్లిపై సాఫ్ట్ ల్యాండింగ్ కావడంతో ఈ పేరుకు విశేష ప్రాధాన్యత వచ్చింది. ఇంతకీ విక్రమ్ అనే పేరు ఎలా వచ్చింది.. అంటూ ఎంతోమంది చర్చించుకున్నారు. అంతరిక్ష ప్రయోగాలకు ముందు అంతా మా వల్లే జరిగిందని చెప్పుకునే తమిళనాడుకు చెందిన కొందరు ఇటీవల అక్కడ బ్లాక్‌బస్టర్ హిట్ అయిన విక్రమ్ సినిమాను కూడా ఇందుకు జత చేశారు. అయితే ఇక్కడ తమిళనాడు వాసులు గుర్తుంచుకోవాల్సిన అంశం ఒకటి ఉంది.

విక్రమ్ సారాభాయ్ ఎంపిక చేసిన సువిశాల సురక్షితమైన శ్రీహరికోట దీవిలో ఎన్నో విజయవంతమైన ప్రయోగాలు జరుగుతుంటే తమిళ నాడుకు చెందిన కులశేఖరపట్టణం అనే ప్రాంతాన్ని ప్రత్యామ్నాయ రాకెట్ ప్రయోగ కేంద్రంగా ఎంపిక చేయాలని అక్కడి వారు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల తమిళ మీడియాలో కులశేఖర పట్టణం గురించి విపరీతమైన ప్రచారం చేస్తున్నారు. అయితే ఎప్పటికీ విక్రమ్ సారాభాయ్ భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో ఒక మరచిపోలేని తీపి సంతకం. మన శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం కూడా అంతే తీపి సంతకం.




గురువారం జోహన్నెస్‌బర్గ్‌లో బ్రిక్స్ సమావేశాల సందర్భంగా సెనెగల్ అధ్యక్షుడు మేకీసాల్‌తో ప్రధాని మోదీ

## 'బ్రిక్స్'లోకి మరో 6 దేశాలు

### కూటమి విస్తరణ ప్రకటించిన దక్షిణాఫ్రికా అధ్యక్షుడు

**జోహన్నెస్‌బర్గ్, ఆగస్టు 24:** ఇప్పటివరకు అయిదు దేశాల కూటమిగా ఉన్న బ్రిక్స్ మరింత విస్తరించనుంది. కొత్తగా ఈజిప్టు, ఇథియోపియో, ఇరాన్, అర్జెంటీనా, యూఎఇ, సౌదీ అరేబియాలు ఈ కూటమిలో శాశ్వత సభ్యులుగా చేరతాయని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోస ప్రకటించారు. భారత ప్రధాని మోడీలతో పాటు ఇతర సభ్య దేశాధినేతల సమక్షంలో ఈ ప్రకటన చేసిన సిరిల్ వచ్చే జనవరి 1 నుంచి ఆ దేశాల సభ్యత్వం అమల్లోకి వస్తుందన్నారు. ప్రస్తుతం బ్రిక్స్‌లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలు సభ్యదేశాలుగా ఉన్న విషయం తెలిసిందే. బ్రిక్స్ విస్తరణకు భారత్ ఎప్పుడో మద్దతు తెలిపిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. కూటమి విస్తరించాలనే నిర్ణయం భిన్న దృవాల ప్రపంచంలో అనేక దేశాల విశ్వాసాలకు మరింత బలోపేతం చేస్తుందన్నారు. కాలానుగుణంగా మార్పులు అవసరమనే సందేశం ఈ కూటమి విస్తరణ ఇస్తోందన్నారు. కొత్తగా ఆరు దేశాలు చేరికకు సభ్య దేశాలు అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మూడు రోజుల పాటు జరిగిన సదస్సులో అనేక సానుకూల ఫలితాలు వచ్చాయని భారత ప్రధాని మోడీ అభిప్రాయపడ్డారు. బ్రిక్స్ సదస్సులో భారత్, చైనా అధినేత మధ్య ప్రత్యేకభేటీ ఉంటుందా? అనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నప్పటికీ అటువంటి సమావేశంజరగలేదు. కానీ వేదికపై నడుచుకుంటూ వెళుతున్న సమయంలో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య సంభాషణ చోటు చేసుకుంది. మోడీ ఏదోచెబుతుండగా జిన్‌పింగ్ దాన్ని వింటూ ముందుకుసాగారు. సమావేశం అనంతరం ఇద్దరు నేతలు కరచాలనం చేసుకు న్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ఆఫీసులకు ఆ మూడు రోజులు సెలవు

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** సెప్టెంబరులో రెండో వారంలో జి20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశాలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించింది. సెప్టెంబర్ 8 నుంచి 10వ తేదీ వరకు ఢిల్లీలోఉన్న అన్ని కేంద్ర ప్రభుత్వం కార్యాలయాలు మూసే ఉంటాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు సెప్టెంబరు 7 నుంచి 10వ తేదీ వరకు జి 20 సమావేశాలు కొనసాగనుండగా ఆయా సభ్య దేశాల అధినేత భేటీ మాత్రం 9,10 తేదీల్లో జరగనుంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన ఈ సదస్సు ఏర్పాట్లలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, విభాగాలకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఢిల్లీలోని అన్ని విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే.

## అప్పుడు వారంతా భారత్‌కు నో చెప్పారు..

### చంద్రయాన్-3పై ఇస్రో మాజీ చైర్మన్



**బెంగళూరు, ఆగస్టు 24:** చంద్రయాన్-3 విజయంతో అంతరిక్ష సాంకేతికతతో భారత్ అగ్రగామిగా నిలుస్తుందని ఇస్రో మాజీ చైర్మన్ కె కస్తూరిరంగన్ అన్నారు. ఇకపై అంతరిక్ష పరిశోధనలకు అవసరమైన సాంకేతికత కోసం భారత్ ఇతరులపై ఆధారపడాల్సిన అవసరంలేదని ధీమా వ్యక్తంచేశారు. గతంలో అనేక దేశాలు భారత్‌కు అణు, అంతరిక్ష రంగాల్లో సాంకేతికత అందించడానికి నిరాకరించాయని గుర్తుచేశారు. ఈ విజయంతో ఇకపై ఏ దేశమైనా భారత్‌కు అవసరమైన సాయం అందించేందుకు వెనుకాడదని చెప్పారు. 'చంద్రయాన్-3 మిషన్ విజయవంతం కావడంతో అంతర్జాతీయంగా అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన నిర్ణయాత్మక ప్రక్రియలలో భారత్ కీలక పాత్ర పోషించనుంది. చంద్రుడిని చేరుకోవడం ద్వారా ఈ రంగంలో భారత్ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాం. ఇది స్పేస్ టెక్నాలజీలో భారత్‌ను ముందుంజలో ఉంచడమే కాకుండా, భవిష్యత్తులో గ్రహాన్వేషణ, అక్కడి వనరుల వెలికితీతలో కీలక పాత్ర పోషించేందుకు సాయపడుతుంది. గతంలో భారత్‌కు తగిన వనరులు లేక అంతరిక్ష, అణుశక్తి విభాగాలతో పాటు ఇతర రంగాల్లో సాంకేతికత కోసం ఇతర దేశాలపై ఆధారపడ్డాం. పలు సందర్భాల్లో సాయం అందించేందుకు ఆ దేశాలు నిరాకరించాయి. చంద్రయాన్-3 విజయం ఆ పరిస్థితిని పూర్తిగా మార్చేసింది' అని కస్తూరిరంగన్ అభిప్రాయపడ్డారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యుఆర్‌ఎసి డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 యేళ్లపాటు ఇస్రో చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు.

ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. ప్రస్తుత చంద్రయాన్-3 విజయం నేపథ్యంలో ఆయన ఆనాటి సంఘటనలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అంతరిక్ష పరిశోధనల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## అక్టోబరు2నుంచి రెండోవిడత భారత్ జోడోయాత్ర

### గుజరాత్‌నుంచి ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో పర్యటన

### ఈశాన్యంలోని అరుణాచల్, అసోంలో కూడా



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు, వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ రెండో విడత భారత్‌జోడో యాత్రను ప్రారంభిస్తున్నారు. మొదటి విడత విజయవంతం అయిన ఈ జోడో యాత్రను ఈసారి గుజరాత్‌లోని పోర్బందర్‌నుంచి ప్రారంభిస్తారని, అదికూడా మహాత్మా జయంతిరోజునుంచే ప్రారంభించాలని నిర్ణయించారు. ఈసారి ప్రారంభించే భారత్‌జోడో యాత్రలో ఎక్కువభాగం ఉత్తరప్రదేశ్‌ను కవర్ చేస్తారని పార్టీ ప్రతినిధులు చెపుతున్నారు. యుపి కాంగ్రెస్ అధ్యక్షుడు బ్రిజ్ లాల్ ఖాబ్రి జోడోయాత్ర వివరాలను వెల్లడించారు. మొదటి విడత యాత్రలో రాహుల్ మూడు జిల్లాలు కవర్‌చేసారు ఘజియాబాద్, భాగ్‌పట్; శామిలి జిల్లాల్లో పాదయాత్రను నిర్వహించారు. తమిళనాడులోని కన్యాకుమారి ప్రాంతం వద్ద ఉన్న అగస్త్యేశ్వరంనుంచి జోడోయాత్రనుప్రారంభించి జమ్ము కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ముగించారు. గుజరాత్ నుంచి ప్రారంభించి ఎన్నికలకు వస్తున్న నాలుగు రాష్ట్రాల్లో పర్యటిస్తారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, మిజోరమ్ రాష్ట్రాల్లో జోడోయాత్ర జరుగుతుందని పార్టీనేతలే చెపుతున్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని లోహిత్‌జిల్లాలో ఉన్న పవిత్ర స్థలం పరశురామ్‌కుంద్‌వద్ద యాత్రను ముగిస్తారని పార్టీ శ్రేణులు ప్రకటించాయి. డిసెంబరులో ఎన్నికలకు వస్తున్న తెలంగాణను కూడా మరోసారి టచ్‌చేస్తారని అంచనా.

పార్టీ నేతలు కెసి వేణుగోపాల్ జైరామ్ రమేష్‌లు ఈ రూట్‌ను ఖరారుచేస్తున్నారు. ఆ రాష్ట్రాల నాయకులను కూడా సంప్రదించారు. గువాహతిలోని కామాఖ్యదేవి మందిరాన్ని కూడా సందర్శించి పూజలుజరిపేవిధంగా యాత్రను రూపొందించారు. మణిపూర్‌లో హింస పెచ్చుమీరుతున్నందున ఈ యాత్రను ఇతర ఈశాన్య రాష్ట్రాలకు విస్తరించారు. జోడోయాత్ర నాలుగు నెలలపాటు జరుగుతుందని అంచనా. ముగింపుజరిగే పరశురామ్ కుంద్ హామేళా ప్రాంతంలో వేలాదిమంది మకర సంక్రాంతి సందర్భంగా ఇక్కడకు వస్తారు. అందువల్ల పార్టీనేత కూడా అక్కడే జోడోయాత్రను ముగించాలనిచూస్తున్నారు.

## నగ్నంగా పెరేడ్‌చేయడం వల్లనే విద్యార్థి మృతి

**కోల్‌కత్తా, ఆగస్టు 24:** జాదవ్‌పూర్ యూనివర్సిటీలో 17 ఏళ్ల విద్యార్థిమరణానికి కారణం ఆతడిని పూర్తిగా నగ్నంగాచేసి ప్రతి రూమ్‌కు తిప్పడం వల్లనే అవమానభారంతో చనిపోయినట్లు పోలీసులు తేల్చారు. 17 ఏళ్ల మొదటిసంవత్సరం అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థి వర్సిటీ హాస్టల్‌భవనం రెండో అంతస్తునుంచి కిందపడి చనిపోయాడు. అంతకు ముందు ఆతడిని ర్యాగింగ్ తీవ్రస్థాయిలోచేసారని, లైంగికంగా వేధించారనికూడా పోలీసులు ఆధారాలు సేకరించారు.

ఈ సంఘటనకు సంబంధించి ఇప్పటి వరకూ 13 మందిని అరెస్టుచేసిన పోలీసులు వీరందరిపైనా పోక్సో చట్టం ప్రయోగించారు. హాస్టల్‌లో ఇతర బోర్డర్లు, సిబ్బందినికూడా పోలీసులు ప్రశ్నించారు. ఈటీనేజర్‌ను దుస్తులు పూర్తిగా విప్పి నగ్నంగా పేరేడ్‌చేసారని, తప్పించుకునేందుకు ఒకరూంకాదని మరోరూంలో దాక్కోడానికి వెళ్లినా అన్ని రూమ్‌లను తిప్పి వేధించినట్లు తేలింది. అంతేకాకుండా ఈ విద్యార్థి హోమోసెక్సువల్‌అని సీనియర్లు ర్యాగింగ్‌చేయడంతో తీరని అవమాన భారంతో చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.

## 46 ఆసియా దేశాల్లో పెరిగిన పేదరికం!

### కరోనా, ద్రవ్యోల్బణం ప్రభావం



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** కరోనా మహమ్మారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కూడా అతలాకుతలం చేసింది. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. ద్రవ్యోల్బణం గతేడాది ఆసియాలో అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని దాదాపు 7 కోట్ల మందిని దుర్భరమైన పేదరికంలోకి నెట్టిందని ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నివేదిక గురువారం వెల్లడించింది. అభివృద్ధి చెందుతున్న ఆసియా దేశాల జనాభాలో 3.9 శాతానికి సమానమైన 15.5 కోట్ల మంది గతేడాది అత్యంత పేదరికంలో ఉన్నారని అంచనా వేసింది. వాస్తవానికి కరోనా సంభవించిన పరిస్థితుల్లో ఉండాల్సిన పేదల సంఖ్య కంటే ఇది 6.7 కోట్లు ఎక్కువ. ఆసియా-పసిఫిక్‌లో జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మినహా, ఆసియాలోని 46 ఆర్థిక దేశాల్లో ఈ సర్వే నిర్వహించింది. గత కొన్నేళ్లతో పోలిస్తే, 2022లో చాలా దేశాల్లో ద్రవ్యోల్బణం గరిష్టస్థాయికి చేరుకుంది. ఆర్థిక కార్యకలాపాలు పెరగడం, సరఫరా గొలుసుకు అంతరాయం కలగడం కూడా ఇందుకు కారణం. ధరల పెరుగుదల ప్రతిఒక్కరినీ ప్రభావితంచేసింది. పేదల ఆహారం, ఇంధనంపై అధికంగా ఖర్చు చేయాల్సి వచ్చింది. దీంతో వైద్య, విద్య, నిత్యావసరాల లభ్యత కష్టమైంది. 2017 గణాంకాల ప్రకారం రోజుకు 2.15 డాలర్ల కంటే తక్కువ ఆదాయం సంపాదించేవారు అత్యంత పేదరికంతో జీవిస్తున్నట్లు పేర్కొంది.

ఈ యేడాది ఆసియాలో 4.8 శాతం వృద్ధి కనిపిస్తోంది. గతంలోని 4.2 శాతం కంటే ఇది ఎక్కువ. ఆసియా ప్రాంతం పేదరికం నుంచి పురోగతి సాధిస్తుందని భావిస్తున్నప్పటికీ, 2030 వరకు 30.3 శాతం లేదా 1.26 బిలియన్ల జనాభా ఆర్థికంగా బలహీనంగానే ఉండవచ్చని ఎడిబి అంచాన వేసింది. 'ప్రపంచంలోని చాలా దేశాలపై కరోనా తీవ్రప్రభావం చూపింది. అయినప్పటికీ ఆసియా-పసిఫిక్‌లోని దేశాలు కోలుకున్నాయి. కానీ అధిక జీవన వ్యవయాల భారం పురోగతిని దెబ్బతీస్తోంది. సామాజిక భద్రతను బలోపేతం చేయడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం, పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా తిరిగి అభివృద్ధి పుంజుకోవచ్చు' అని కూడా ఎడిబి ప్రముఖ ఆర్థికవేత్త ఆల్బర్ట్ పార్క్ తెలిపారు.

## కిమ్‌కు మళ్లీ ఎదురుదెబ్బ..

## నిఘా ఉపగ్రహం ప్రయోగం విఫలం

**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 24:** అంతరిక్షంలోకి నిఘా ఉపగ్రహాన్ని చేర్చాలనుకొన్న ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఆ దేశం గురువారం ఉదయం చేపట్టిన నిఘా ఉపగ్రహ ప్రయోగం విఫలమైంది. మూడు నెలల క్రితం తొలిసారి ఉత్తరకొరియా చేసిన ప్రయోగం విఫలమై రాకెట్ సముద్రంలో కూలిపోయిన సంగతి విదితమే. తాజాగా జరిగిన ప్రయోగంలో రాకెట్ మూడో దశలో విఫలమైనట్లు ఆ దేశ మీడియా సంస్థ వెల్లడించింది. యుద్ధ సమయంలో శత్రుదేశాలపై నిఘా పెట్టేందుకు, తమ దేశ పైలట్లకు సహాయకారిగా ఉండేందుకు నిఘా ఉపగ్రహ ప్రాజెక్టును కిమ్ సర్కారు చేపట్టింది. తాజా ప్రయోగ వైఫల్యంపై ఆ దేశ స్పేస్ ఏజెన్సీ స్పందిస్తూ, అక్టోబర్‌లో మరో ప్రయోగం చేపడతామని వెల్లడించింది. రాకెట్ మూడో దశ ఎమర్జెన్సీ బ్లాస్టింగ్ వ్యవస్థలో లోపం కారణంగా ఈ ప్రయోగం విఫలమైందని కూడా వెల్లడించింది. ఇదేమీ పెద్ద సమస్యకాదని వెల్లడించింది. దక్షిణ కొరియా నిఘా వర్గాల కథనం ప్రకారం, ఎల్లో సీ మీదుగా ఉత్తరకొరియా రాకెట్‌ను ప్రయోగించింది. దీంతో జపాన్‌లో గగనతల రక్షణ వ్యవస్థలు స్పందించి ప్రజలకు అత్యవసర హెచ్చరికలు జారీచేశాయి. ప్రజలు ఇళ్లలో తలదాచుకోవాలని పేర్కొ న్నాయి. 20 నిమిషాల తర్వాత ఈ హెచ్చరికలను ఉపసంహ రించుకొన్నారు. ఉత్తరకొరియా ప్రయోగాన్ని జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా ఖండించారు.'ఐక్యరాజ్యసమితి తీర్మానాలకు వ్యతిరేకంగా ఉత్తరకొరియా ప్రవర్తిస్తోంది. దీనికి తాము నిరసన వ్యక్తం చేస్తున్నాం' అని అన్నారు. మరోవైపు అమెరికా ఈ ప్రయోగంపై స్పందించింది. రెచ్చగొట్టే చర్యలను ఉత్తరకొరియా మానుకోవాలని సూచించింది. దౌత్యమార్గంలో సమస్యలు పరిష్కరించుకోవడంపై దృష్టిపెట్టాలనిపేర్కొంది. అమెరికా,జపాన్, దక్షిణ కొరియాదేశాలు వాషింగ్టన్‌లో భేటీ నిర్వహించిన అనంతరం ఈ ప్రయోగం జరగడం విశేషం.

## పసిఫిక్ సముద్రంలోకి అణుజలాల విడుదల షురూ!



**బీజింగ్, ఆగస్టు 24:** జపాన్ అణు జలాలను పసిఫిక్ సముద్రంలోకి విడుదల చేయడం మొదలు పెట్టింది. 2011లో ఫుకుషిమాఅణుకేంద్రం సునామీ కారణంగా దెబ్బతిన్న నాటి నుంచి ఈ నీటిని భారీ ట్యాంకుల్లో నిల్వ చేసింది. ఇక్కడ మొత్తం 1.34 మిలియన్ టన్నుల అణుజలాలు ఉన్నాయి. వీటిల్లో గురువారం 200 నుంచి 210 క్యూబిక్ మీటర్ల నీటిని శుద్ధి చేసిన సముద్రంలోకి వదిలేస్తున్నారు. శుక్రవారం నుంచి రోజుకు 456 క్యూబిక్ మీటర్ల నీటిని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) వెల్లడించింది. ఏదైనా అసాధారణ ఫలితాలు కనిపిస్తే తక్షణమే నీటి విడుదలను నిలిపివేసి దర్యాప్తు చేపడతామని కంపెనీ తెలిపింది. సునామీలో రియాక్టర్ దెబ్బతిన్న నాటి నుంచి జపాన్ ఈ అణు జలాలను నిల్వ చేసి ఉంచింది. కానీ ఇప్పుడు నిల్వకు చోటుసరిపోని పరిస్థితిని చేరుకొంది. దీంతో వీటిని వివిధదశల్లో శుద్ధి చేసి రానున్న కొన్నేళ్లపాటు సముద్రంలోకి విడుదల చేయనున్నారు. ఈ ప్లాంట్‌ను మూసివేయాలంటే నీటి విడుదల చేయాల్సిందే. టెప్కో ఈ నీటిని వడగట్టి 60 రకాల రేడియో యాక్టివ్ పదార్థాలను తొలగిస్తోంది.

కానీ ఈ నీటిలో ట్రిటియం, కార్బన్-14 మూలకాలు ఉంటాయని నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 2011లో 9తీవ్రతతో వచ్చిన భూకంపం ఈ ప్లాంట్‌ను దెబ్బతీసింది. తాజాగా ఈ నీటి విడుదల ఆసియా-పసిఫిక్ దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది.

ఈ నీటి కారణంగా ఇక్కడి మత్స్య సంపదకు డిమాండ్ పడిపోతుందని చాలా మంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జపాన్ అణు వ్యర్థ జలాలను పసిఫిక్ సముద్రంలో కలపడంపై చైనా, దక్షిణ కొరియా దేశాలు తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే సియోల్‌లో దీనిపై ఆందోళనలు జరుగుతున్నాయి.

జపాన్‌లో కూడా ఈ నీటి విడుదలను వివిధ వర్గాలు వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేపట్టాయి. రానున్న 17 రోజుల్లో జపాన్ మొత్తం 7,800 క్యూబిక్ మీటర్ల రేడియోయాక్టివ్ జలాలను నీటిలోకి విడుదల చేయనుంది.

**అణుజలాల విడుదలపై చైనా ఆగ్రహం**

జపాన్ అణు జలాలను పసిఫిక్ మహా సముద్రంలోకి విడుదల చేస్తుండడంపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అది స్వార్థపూరిత చర్య అని మండిపడింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. 'మహా సముద్రం మానవాళి ఆస్తి. ప్రజా ప్రయోజనాలు పట్టించుకోకుండా బలవంతంగా అందులోకి ఈ నీటిని విడుదల చేస్తున్నారు. ఇది అత్యంత స్వార్థపూరిత, బాధ్యతారాహిత్య చర్య. అణు జలాలను శుద్ధి చేసే పరికరం సామర్థ్యాన్ని దీర్ఘకాలంలో జపాన్ నిరూపించలేదు' అని వెల్లడిస్తూ చైనా విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

ఈ చర్యతో జపాన్ మానవాళిని ప్రమాదంలోకి నెడుతోందని, భవిష్యత్తు తరాలకు సమస్యలు సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేసింది. అలాగే జపాన్‌కు చెందిన పలు ప్రాంతాల నుంచి ఎగుమతి అయ్యే ఆహారపదార్థాలపై నిషేధం విధించింది.

## నిబంధనల పట్ల గందరగోళం, క్షమాపణలు చెప్పిన సునాక్!

**లండన్, ఆగస్టు 24:** బడ్జెట్‌లో కొత్త పాలసీని ప్రవేశపెట్టిన అంశంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిటన్ ప్రధానమంత్రి రిషిసునాక్‌పై పార్లమెంటరీ వాచ్‌డాగ్ విచారణ ముగిసింది. నిబంధనల విషయంలో తాను కాస్త గందరగోళానికి గురైనట్లు సునాక్ తెలిపారు. అయితే నిబంధనలను ఉల్లంఘించినందుకు ప్రధాని క్షమాపణలు తెలిపారు. మార్చి ఆరంభంలో యూకె ప్రభుత్వం స్ప్రింగ్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది. అందులో చిన్నారుల సంరక్షణ ఆయాల సేవలను అందించే కంపెనీలకు ప్రోత్సాహకాలు కల్పించేలా నూతన పైలట్ పథకాన్ని ప్రకటించారు. కాగా ఇలాంటి సేవలనే అందించే కోరు కిడ్స్ లిమిటెడ్ అని కంపెనీలో రిషి సునాక్ సతీమణి అక్షతా మూర్తి వాటాదారుగా ఉన్నారు. దీంతో భార్య వ్యాపార ప్రయోజనాలకోసమే ప్రధాని ఈ పైలట్ ప్రాజెక్టును ప్రవేశపెట్టారంటూ ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No: 40/2023-24/SE(W-II)/EE-IV/DB/Dt.23-08-2023
Number of works - 7, Value of works Rs.943.84 Lakhs
Tender Opening Dt.24-08-2023, Closing Date 28-08-2023
Note : Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-IV Cell No.8187897572.
for Commissioner

# వికాస్ ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే

**కోరుకొండ ఆగస్టు 24 (ప్రభాతవార్త)**

కోరుకొండ మండలం మధురపూడి ఎయిర్పోర్ట్ ఎదురుగా ఉన్న వికాస్ ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి, బి ఫార్మసీ, ఫార్మసీ డి,విద్యను పూర్తి చేసుకుని ఉత్తీర్ణత సాధించి, ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు డాక్టర్ రావు వడ్లమూడి చేతుల మీదుగా బంగారు పథకాలను అందించడం జరిగిందని ఇండియన్ ఫార్మాసూటికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ టి.వి నారాయణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమానికి కామన్వెల్త్ ఫార్మసీ మాజీ కార్యదర్శి, సౌత్ ఈస్ట్ ఆసియా రీజనల్ ఫార్మసీ ఫోరం డాక్టర్ రావు వడ్లమూడి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, అధ్యాపక వృత్తి ఉన్నతమైనదని ఏ వృత్తి లో ఉన్న మీ ముద్ర శాశ్వతముగ ఉండాలని 21 వ శతాబ్దం ఫార్మసీ శతాబ్దమని తెలిపారు.ఈ విషయం కోవిడ్ సమయంలో నిరూపణ అయ్యిందని ఫార్మసీ సైన్స్ గానీ ప్రాక్టీస్ గానీ ఎంచుకోవచ్చున్నారు. ఇండియన్ ఫార్మాసూటికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ టివినారాయణమాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి ముందుఆత్మ విశ్వాసం అవసరంఅని, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు మాస్టర్ ఆఫ్ ఫార్మసీలో ఉచిత విద్య అందిస్తామని తెలిపారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి భరత్ వికాస్ మాట్లాడుతూ విద్య పూర్తయిన వెంటనే కాలయాపన చేయకుండా, ఉద్యోగములో చేరాలని అనుభవంతో ఆదాయము పెరుగుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సుమలత కళాశాల అభివృద్ధినిగూర్చివివరించారు.బంగారు పతకాలు పొందిన విద్యార్థులు, కొప్పిశెట్టి ఉదయశ్రీ , మద్దుకూరి సౌజన్య ,కోట అమలకోట మానస, జవ్వాది సుస్మిత.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ తన్నీరు చిన్న సుబ్బారావు, సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కల్తీ మద్యంతో ప్రజల జీవితాలు నాశనం

## మాజీమంత్రి గొల్లపల్లి

**సఖినేటిపల్లి,ఆగస్టు 24(ప్రభాతవార్త):**

కల్తీ మద్యం అమ్మకాలతో ప్రజల జీవితాలు సర్వనాశనం అయిపోయాయని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యరావు అన్నారు. కేశవదాసుపాలెం గ్రామంలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో గొల్లపల్లి, చిటికెల రామ్మోహనరావు లు పాల్గొని మహాశక్తి కరపత్రాలను ప్రతీ ఇంటికి అందజేశారు.ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని మహిళలకు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చాక నాణ్యత లేని మద్యాన్ని, ప్రజలకు పూర్తి అనారోగ్యకరమైన మద్యాన్ని, అత్యంత దారుణంగా రేట్లను పెంచి ప్రభుత్వమే అమ్ముతూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యెనుముల సత్యనారాయణ,శ్రీధర్, పాటి శేషారావు,వెంకట్, రమణ, మంగెన భూదేవి,బందెల పద్మ, మటపర్తి లక్ష్మి, కేతా వెంకటలక్ష్మి, అడబాల రమాదేవి, చెల్లుబోయిన హెలీనా, ఎంపీపీ కేతా శ్రీనివాస్,చాగంటి స్వామి తదితరులు పాల్గొన్నారు



# ది సిటిజన్ కో-ఆపరేటివ్ బ్యాంకు నందు ఖాతాదారులతో సమావేశం

**యానం ఆగస్టు 24, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ది సిటిజన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ యానం బ్రాంచ్ నందు శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు ఖాతాదారులతో సమావేశం నిర్వహిస్తున్నామని బ్రాంచ్ మేనేజర్ కాశి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు పాల్గొననున్నారు. ఖాతాదారులు అందరూ విధిగా సమావేశంలో పాల్గొనాలని కోరారు.

# అందరి మన్ననలు పొందుతున్న అప్పారావు

**జగ్గంపేట ఆగస్టు 24 ప్రభాతవార్త :**

దైవ కార్యక్రమం ఏదైనా అతను సహాయం చేసేందుకు ముందుంటాడు. ఏదైనా పండగ వచ్చిందంటే ఆ పండుగకు కావలసిన పకృతి పూజా సామాగ్రిని ఉచితంగా అందిస్తాడు. రోజు కూలి చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటూ, దైవ కార్యక్రమాలకు సేవ చేస్తుంటాడు. అతనే జగ్గంపేట శెట్టిబలిజిపేటకు చెందిన పాలిక అప్పారావు. వివిధ పండుగల్లో ఇళ్ల వద్ద పూజలు చేసుకుంటారు అయితే ఆ పూజకు అవసరమయ్యే పత్రులను కొంతమంది పొలాల్లోకి వెళ్లి తెచ్చుకుంటారు. అలా వెళ్లలేని వారు బయట కొనుగోలు చేసుకుంటారు. అలా బయట కొనుగోలు చేసుకునే వారికోసం అతను ఒక ఆలోచన చేసి తానే స్వయంగా పొలాల్లోకి వెళ్లి పాత్రిలను తీసుకువచ్చి ఎవరికి అవసరమో వారికి ఉచితంగా అందించే కార్యక్రమాన్ని గత కొన్నేళ్లు క్రితం ప్రారంభించాడు. ఇలా ప్రారంభించిన అతను ఏ పూజకు ఏమి అవసరమవుతాయో అవన్నీ అందించే కార్యక్రమం చేస్తున్నాడు. దానిలో భాగంగా శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రకృతి పూజా సామాగ్రిని జగ్గంపేట పట్టణంలోని పలు కాలనీల్లోని వారికి గురువారం ఉచితంగా అందించాడు. దీంతో అప్పారావు అందరి మన్ననలు పొందుతున్నారు.



# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

## - కమిషనర్ నాగ నరసింహారావు ఆదేశం

**కాకినాడ సిటీ,ఆగస్టు 24,(ప్రభాతవార్త)**

నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు ఆదేశించారు. శుక్రవారం ఆయన పలు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.జగన్నాధపురం తో పాటు రామకృష్ణారావుపేట ప్రాంతంలో జరిగిన రహదారి విస్తరణ పనులు, పరలో పేటలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు, స్వర్ణాంధ్ర కాలనీలో రహదారి నిర్మాణ పనులు, సెవెన్ హిల్స్ ప్రాంతంలోని ఇతర అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయా పనులను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈలు వై. నాగేశ్వరరావు, నాగ సతీష్ ఉన్నారు.

# కొంపలమధ్యలో కొల్లేరేనా?

## దొడ్డిదారిన రొయ్యల చెరువు తవ్వకాలు

**కాట్రేనికోన, ఆగస్టు24(ప్రభాతవార్త)**

గ్రామాలకు దూరంగా ఉండే ప్రాంతాల్లో ఉన్న వరిచేలను ,కొబ్బరి తోటలను తవ్వి రొయ్యల చెరువులుగా మార్చడం చాలా ప్రాంతాల్లో జరుగుతుంటుంది.కానీ సత్తెమ్మచెట్టు ప్రాంతంలో ఒక అసామి నివాసప్రాంతాలకు చేర్చి ఉన్న భూమిని రొయ్యల చెరువుగా మార్చేస్తున్నాడు.సుమారు ఐదు ఎకరాలు చెరువుగా మార్చేందుకు జే.సి.బి ల సహాయంతో గట్లు పూర్తి చేసారు.తవ్వగా వచ్చిన మట్టిని ట్రాక్టర్ ల ద్వారా లేఅవుట్ లకు తరలిస్తున్నారు. బాధితులు ఎదురుతిరిగారు.ధర్నా చేసేందుకు ఉపక్రమించారు.దీంతో తాత్కాలికంగా పనులు నిలుపుదల చేసారు.అనతంరం టక్కుటమారా విద్యలు ప్రదర్శిస్తున్నారు.దీనిలో భాగంగా రాత్రి వేళల్లో తవ్వకాలు చేస్తున్నారు.ఎన్నో ఏళ్ళుగా ఉంటున్న తమ నివాసాలకు ఆనుకొని చెరువులు తవ్వడం వల్ల తమ ఆరోగ్యం క్షీణిస్తుందని ,తాము కాపురాలు చేయలేమని బాధితులు వాపోతున్నారు. భూగర్భజలాలు కూడా ఉప్పుకయ్యలుగా మారిపోతాయని ,చిన్న పిల్లలతో కాపురం ఉంటున్న తరుణంలో చెరువు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని బాధితురాలు దూనబోయిన సత్యవతి ఆందోళన వ్యక్తం చేశారు.మట్టిని తరలించే క్రమంలో రోడ్డు ధ్వంసం అయిపోతుందని కూడా గ్రామస్తులు ,బాటసారులు ఆగ్రహం వ్యక్తంచేశారు.



# నాటుసారా తయారీ కేంద్రం పై దాడి

**గండేపల్లి ఆగస్టు 24 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం ఎర్రంపాలెం గ్రామ శివారున స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్ఈబి ఆధ్వర్యంలో నాటు సారా తయారీ కేంద్రంపై దాడి చేశారు. అడిషనల్ ఎస్పి ప్రేమ కాజల్, సిఐ సునీల్ కుమార్, జగ్గంపేట సిఐ సూరి అప్పారావు, గండేపల్లి ఎస్ఐ వై గణేష్ కుమార్ లు స్పెషల్ టీం గా ఏర్పడి నాటు సారా తయారీ కేంద్రాన్ని ధ్వంసం చేశారు. ఎనిమిది వందల లీటర్ల బెల్లపు ఊటను, సారా తయారీ సామాగ్రిని ధ్వంసం చేసి అనుమానితులపై కేసులు పెట్టడం జరుగుతుందని ప్రేమ కాజల్ తెలిపారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దుర్గా మీనాక్షి అమ్మవారికి రజిత పూలదండ బహుకరణ

**శంఖవరం ఆగస్టు 24 ప్రభాత వార్త**

కోరిన కోర్కెల తీర్చే కల్ప వల్లి గా భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దుర్గా మీనాక్షి అమ్మవారికి రజితం (వెండి)తో చేసిన పుష్పమాలను భక్తుడు బహూకరించాడు. మండలంలోని సీతయ్యమ్మ పేట గ్రామంలో వేం చేసి యున్న దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయంలో గురువారం గ్రామస్తుడు వీరబాబు కుటుంబ సభ్యులతో విచ్చేసి ప్రత్యేక పూజలు చేపట్టి అనంతరం రజిత పుష్ప మాలను ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పురోహితులకు అందజేశారు శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకుని అమ్మవారికి అలంకరించాలని కోరాడు ఈ సందర్భంగా ఆలయ పురోహితులు సతీష్ కుమార్ శర్మ మాట్లాడుతూ శ్రావణమాసం శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు చేపట్టడం జరుగుతుందని శ్రావణ శుక్రవారం సందర్భంగా నేడు అమ్మవారిని గాజులతో అలంకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఆలయ నిర్వాహకులు తులసి ఆనందరావు కుటుంబ సభ్యులు భక్తుల సహకారంతో అమ్మవారికి వివిధ రకాల అలంకారాలు పూజలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు భక్తులందరూ పాల్గొని అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



# వైభవంగా శ్రీ పరదేశమ్మ అమ్మవారి పండుగ

**తుని, ఆగస్టు 24, ప్రభాతవార్త**

తుని మండలం ఎస్ అన్నవరం కొత్త సూరవరం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ పరదేశమ్మ అమ్మవారి పండుగ గురువారం వైభవంగా జరిగింది. అమ్మవారి పండుగను పురస్కరించుకుని ఆలయాన్ని పలు రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారికి వేకువ జాము నుండే ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చక స్వాములు భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రీ పరదేశమ్మ బాల భక్త వినాయక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వేముల శివన్నారాయణ, కార్యదర్శి పైల రాజు, కోశాధికారి చవితిన సన్యాసిరావు , ఉపాధ్యక్షులు ప్రగడ వెంకట సూరి, సహాయ కార్యదర్శి వంగలపూడి వీరబాబు, సహాయ కోశాధికారి మచ్చ మల్లేష్,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు



# పాములు సయ్యాట..

**అంబాజీపేట ఆగస్టు 24, ప్రభాతవార్త..**

రెండు పాములు పెనవేసుకున్నాయి. సుమారు రెండు గంటల పాటు పరిసరాలను మైమరిసి నాట్యం చేశాయి. చుట్టూ నివాస గృహాలు, వ్యాపార సంస్థలు. అయినా అవి బెదరలేదు.. అదరలేదు. తమ నాట్య విన్యాసాన్ని ముగించుకుని చక్కగా జారుకున్నాయి. అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్లకు సమీపంలోని పెదవీధిలో బొర్రా నరసింహమూర్తి కూల్ డ్రింక్స్ షాప్ వెనకనున్న ఖాళీ స్థలం పాముల నాట్య విన్యాసానికి వేదికయ్యింది. పాముల సయ్యాటను చూసేందుకు స్థానికులతో పాటు, వివిధ రకాల పనుల నిమిత్తం బజారుకు వచ్చిన చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ఆసక్తిగా తిలకించారు.





# జయహోభారత్... జయహో ఇస్రో
## చంద్రయాన్3 విజయవంతం పై ర్యాలీ

**శంఖవరం ఆగస్టు 24 ప్రభాత వార్త**



ప్రపంచ దేశాల్లో టెక్నాలజీలో ముందున్న దేశాలకు కూడా సవాళ్లుగా మారిన చంద్రయాన్ దక్షిణ ధృవం పై ఇస్రో శాస్త్రవేత్తలు చేసిన ప్రయోగం విజయం చేకూర్చడంతో యావత్ భారతీయు లందరూ ఆనందోత్సవాలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మాధురి స్కూల్ కరెస్పాండెంట్ సతీమణి సీతాదేవి పేర్కొన్నారు. చంద్రయాన్ 3 విజయవంతం పై మాధురి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ర్యాలీని చేపట్టారు ర్యాలీని సీతాదేవి జండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ శాస్త్రవేత్తలు ఇస్రో సంస్థ ప్రయోగించిన చంద్రయాన్ 3 విజయవంతంగా ల్యాండర్ జాబిల్లిపై దిగ్విజయంగా కాలు మోపి భారత వైజ్ఞానిక సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందని పేర్కొన్నారు. యావత్ ప్రపంచమంతా నేడు భారతదేశం వైపు చూసే విధంగా విజయనందించిన ఇస్రో శాస్త్రవేత్తలు మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. జూలై 14న ఇస్రో శాస్త్రవేత్తలు చంద్రయాన్ 3 ప్రయోగించి 40 రోజులపాటు ప్రయాణం చేసి చంద్రుని దక్షిణ ధ్రువం వైపు దింపడం ఆనందంగా ఉందని చెప్పారు. నూట నలభై కోట్ల మంది భారతీయుల కలలు నిజాన్ని చేసిన ఇస్రో శాస్త్రవేత్తలే నిజమైన హీరోలని తెలిపారు. అనంతరం విద్యార్థులు కత్తిపూడి గ్రామంలో బాణాసంచా కాల్చుతూ జయహో భారత్ అంటూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీ మంజుల, ఆదినారాయణ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులు ర్యాగింగ్ డ్రగ్స్ కు దూరంగా ఉండాలి
## - అడిషనల్ ఎస్.పి డాక్టర్ జి.ప్రేమ్ కాజల్

**గండేపల్లి ఆగస్టు 24 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం లో గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నందు యాంటీ ర్యాగింగ్ డ్రగ్స్ అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్.పి జిల్లా ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ అధికారి, ప్రత్యేక ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో డాక్టర్ జి.ప్రేమ్ కాజల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్. ప్రేమ్ కాజల్ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ లో పాల్గొనడం వలన చాలా నష్టపోతారనీ, విద్యార్థులందరూ కలిసి మెలిసి వుండాలని సోదరభావంతో ఒకరికొకరు సహాయపడాలని ఒకరి సందేహాలను మరొకరు తీర్చే విధంగా ఉండాలి కానీ సీనియర్ జూనియర్ అనే భేదభావం తో ఒకరితో ఒకరు విభేదించుకోవడం మంచిది కాదని వివరించారు. ఏ విద్యార్థి అయినా ర్యాగింగ్ లో పాల్గొన్నట్లు రుజువైనచో అతనికి చట్టరీత్యా కఠినమైన శిక్షలు అనుభవించవలసి రావడమే కాకుండా ఎంతో ఉజ్జ్వలమైన భవిష్యత్తును కోల్పోవలసి వస్తుందని తెలిపారు. అంతే కాకుండా జీవితంలో విద్యార్థి దశ ఎంతో విలువైనది దానిని సక్రమ మార్గంలో నడుచుకుంటూ ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని, ప్రలోభాలకు మానసిక దౌర్బల్యం తో డ్రగ్స్ వంటి చెడు అలవాట్లతో జీవితాన్ని నాశనం చేసుకోకూడదు అని సూచించారు. డ్రగ్స్ తీసుకున్న, కలిగి ఉన్నా చట్టరీత్యా కఠినమైన శిక్షలకు గురికావలసి వస్తుంది అని చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. మేడపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులందరూ జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉంటూ వారికి సరైన దిశా నిర్దేశము చేయవలెనని సూచించారు.. యాంటీ ర్యాగింగ్ డ్రగ్స్ పై కాజల్ విద్యార్థులందరూ చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో జగ్గంపేట సిఐ బి. సూర్య అప్పారావు, డీన్. డా. ఎస్. రమాశ్రీ, జె.డి.వెంకటేష్,డా. ఆర్.సునీత,గ్రంధాలయ అధికారి కె. అశోక్ కుమార్, విభాగాధిపతులు ఇతర అధ్యాపక సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ వ్యాధి పై అవగాహనకు 5 కే రన్

**యానం ఆగస్టు 24, ప్రభాతవార్త:**



యానం నియోజకవర్గం యానాం ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కోసం పుదుచ్చేరి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ 5కే రన్ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం ఏడు గంటలకు బాలయోగి క్రీడా ప్రాంగణంలో పరిపాలనాధికారి మునిస్వామి జెండా ప్రారంభించారు. ఈ 5కే రన్ లో మదర్ తెరిస్సా నర్సింగ్ కాలేజ్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ,ప్రభుత్వ ఐటిఐ విద్యార్థులు పాల్గొన్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
... విశ్వాశానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

**సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం,**
డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్
వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

**Annexure-13 (Revised SI-10 )** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: కాకినాడ టెంపుల్ స్ట్రీట్ (081610))** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ కృష్ణ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : జుట్టుక సూర్యకుమారి మరియు సహ-ఋణగ్రహీత : జుట్టుక చిన్న అబ్బాయి** వారు **తేది.10-02-2023** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **అకౌంట్ నెం. 08164015009264** మరియు **08164015009264**కు **రూ.31,02,085/-** (అక్షరాల ముప్పై ఒక్క లక్షల రెండు వేల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.28-02-2023** నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.01-03-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది **(తేది.10-02-2023న ఎన్.పి.ఏ అయినది).**

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.21-08-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.10-02-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.31,02,085/-** (అక్షరాల ముప్పై ఒక్క లక్షల రెండు వేల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.28-02-2023** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**1. శ్రీ జె. చిన్నబ్బాయి గారి పేరున గల ఆస్తి :** సమాన తనఖాలో గల కాకినాడ-533006, పెదపూడి మండలం, కరకూడూరు గ్రామం, రామాలయం వీధి వద్ద, పాత డి.నెం.3-97, కొత్త డి.నెం.4-119, ఎస్.నెం.264 లోని 198.05 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస భవనం. **ఆస్తి హద్దులు: తూర్పు** : ఎల్. వెంకటరావు గారి ఇల్లు, **దక్షిణం** : తూర్పు మార్గం, **పడమర:** సిసి రోడ్డు, **ఉత్తరం** : జె. నాగభూషణం మరియు పి. చంటి గార్ల ఇల్లు.

**2. జె. సూర్యకుమారి గారి పేరున గల ఆస్తి :** సమాన తనఖాలో గల కాకినాడ-533006, పెదపూడి మండలం, కరకూడూరు గ్రామం వద్ద, సూర్య తేజ రైస్‌మిల్, పాత డి.నెం.6-67, కొత్త డి.నెం.6-251, ఆర్.ఎస్.నెం.160, 161-1సి లోని 3388 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ భవనం. **ఆస్తి హద్దులు: తూర్పు** : సౌజన్య వైన్స్, **దక్షిణం** : కాకినాడ - మామిడాడ రోడ్డు, **పడమర:** చిన్నబ్బాయి గారి భూమి, **ఉత్తరం** : యజమాని భూమి.

**తేది : 21-08-2023**
**ప్రదేశం: విశాఖపట్నం**

**సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
**పంజాబ్ నేషనల్ బ్యాంక్**


# చంద్రయాన్ 3 విజయవంతం పై లయోలా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**తుని, ఆగస్టు 24, ప్రభాతవార్త**

చంద్రయాన్ 3 విజయవంతం పై తుని పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ లయోలా ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. లయోలా విద్యాసంస్థల కరస్పాండెంట్ దండెం రామకృష్ణ జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించగా విద్యార్థులు జాతీయ జెండాను చేతబట్టుకుని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఇస్రో ఆధ్వర్యంలో భారతీయ శాస్త్రవేత్తలు చేసిన కృషి ఫలించి దిగ్విజయంగా విక్రమ్ ల్యాండర్ జాబిల్లిపై ల్యాండ్ కావడం భారతీయులు గర్వించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ దండెం రామచంద్రరావు, ఎ వో దండెం మధుసూదన్,, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి
## - కమిషనర్ నాగ నరసింహారావు ఆదేశం

**కాకినాడ సిటీ,ఆగస్టు 24,(ప్రభాతవార్త)**

నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు ఆదేశించారు. శుక్రవారం ఆయన పలు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.జగన్నాధపురం తో పాటు రామకృష్ణారావుపేట ప్రాంతంలో జరిగిన రహదారి విస్తరణ పనులు, పరలో పేటలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు, స్వర్ణాంధ్ర కాలనీలో రహదారి నిర్మాణ పనులు, సెవెన్ హిల్స్ ప్రాంతంలోని ఇతర అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయా పనులను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈలు వై. నాగేశ్వరరావు, నాగ సతీష్ ఉన్నారు.




# మెప్మా ఆర్బన్ మార్కెట్ ప్రారంభం

**అమలాపురం టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త.**

అమలాపురం మున్సిపల్ ఆఫీసు ప్రాంగణం లో మెప్మా అర్బన్ మార్కెట్ ను మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు సీనియర్ కౌన్సిలర్ చిట్టూరి పెదబాబు వైస్ చైర్మన్ నాన్ రాజు కౌన్సిలర్ గువ్వాల రాజేష్ కౌన్సిలర్ చిత్రపు రామకృష్ణ విప్పు బండారు సత్యనారాయణ మెప్మా మహిళలు పాల్గొన్నారు.



# విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సమావేశం

**అమలాపురం,ఆగస్టు24,ప్రభాతవార్త.**

డివిజనల్ లెవెల్ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సమావేశం కమిటీ ఛైర్మన్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ ఎస్ ఎస్ వి బి వసంతరాయుడు అధ్యక్షతన స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి కమిటీ సభ్యులు ఎంఎల్ఏ రాపాక వరప్రసాద్,సబ్ %--%డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అంబికా ప్రసాద్, దేవరపల్లి గీత, తహశీల్దార్లు, ఏం.పి.డి.ఓ లు,సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సోషల్ వెల్ఫేర్ అధికార్లు,ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.2019 నుండి ఇప్పటి వరకు డివిజన్ పరిధిలో గల అన్ని మండలములలోఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ,పాస్కో చట్టం క్రింద 155 కేసులు నమోదు కాగా సంబంధిత బాధితులకు లేక బాధిత కుటుంబాలకు చట్ట ప్రకారం వారికి ఇవ్వాల్సిన ఆర్థిక సహాయం మంజూరైందని సమావేశంలో వివరించారు.ఎఫ్ఐఆర్ స్టేజ్ లో 64లక్షల40వేల రూపాయలు,చార్జ్ షీట్ స్టేజ్ లో 76లక్షల 74వేల750 రూపాయలు వెరసి ఇప్పటి వరకు కోటి41లక్షల14వేల750రూపాయలను ప్రభుత్వం నుండి మంజూరు చేయడం జరిగినదన్నారు. ఇంకా కొన్ని కేసులకు చార్జ్ షీట్ స్టేజ్ లో నష్టపరిహారము మంజూరు చేయవలసియున్నదని,చార్జ్ షీట్ కాపీలను డిఎస్పీ కార్యాలయము నుండి పంపించవలసినదిగా పోలీసు శాఖ వారిని, అదే విధముగా చార్జ్ షీట్ కాపీలు అందిన వెంటనే ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా తహసీల్దార్లకు సూచించారు.

డిఎస్పీ అంబికా ప్రసాద్ మాట్లాడుతూ చార్జ్ షీట్ స్టేజ్ లో 11కేసులు పెండింగ్లో ఉన్నాయని, అందులో ఇప్పటికే 9 కేసులకు చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగిందన్నారు.శాసన సభ్యులు రాపాక వరప్రసాద్ మాట్లాడుతూ రాజోలు,మలికిపురం, మామిడికుదురు,సఖినేటిపల్లి మండలములకు ప్రభుత్వ కార్యాలయాలన్నీ అమలాపురం, కొత్తపేట లలో ఉండడం వలన ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు.ఈ విషయమై ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగినదని గ్రౌండ్ లెవెల్ నుండి కూడా రిప్రజంటేషన్ ఇవ్వవలసినదిగా కోరుతున్నానని తెలియజేసారు.సోషల్ వెల్ఫేర్ అమలాపురం లో 12 సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ వుండగా ఇన్వెర్టర్స్,కంప్యూటర్స్ డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు చేసియడం జరిగిందని అధికారులు తెలిపారు. ఇంకనూ విధ్యార్థులకు కొన్ని అవసరములు ఉన్నాయని తెలియజేయగా సిఎస్ఆర్ ఫండ్స్ నుండి ఏర్పాటు చేస్తామని,అదే విధముగా మిగిలిన అధికారులు సహాయం చేసే వారిని ప్రోత్సహించవలసినదిగా రెవెన్యూ డివిజనల్ అధికారి కోరారు.




# మహిళలకు సముచిత స్థానం కల్పించింది టిడిపియే..
## జిల్లా తెలుగు మహిళ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ అనిత కిరణ్,

**అంబాజీపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త..**

రాజకీయరంగంతో పాటు పలు రంగాలలో మహిళలకు సముచిత స్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీయేనని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు మహిళా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మందపాటి అనిత కిరణ్ అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళాశక్తి-మహాశక్తి కార్యక్రమంను మండలంలోని పసుపల్లి గ్రామంలోని కమింగ్ పేటలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు దూరంగా ఉన్న బడుగు,బలహీన వర్గాలతో పాటు, మహిళలకు అధిక ప్రాధాన్యత నిచ్చి ఉన్నత పదవులు కట్టబెట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మధ్యతరగతి జీవనగతులు తలక్రిందులయ్యాయని, అధిక ధరలను భరించలేక సామాన్యులు అప్పులు పాలవుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో ఉపాధిరంగం కుదేలవడంతో కార్మిక వర్గం వలస బాట పట్టిందని ఆరోపించారు. రాష్ట్రంలో బాలికలకు, యువతులకు, మహిళలకు రక్షణ లేదని,వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్ధంగా ఉండాలని, మహిళా శక్తిని సాటి చెప్పేందుకు మహిళలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టో బ్రోచర్లను పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. టిడిపి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు దంతులూరి శ్రీను రాజు, గూడాల ఫణిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాచవరం సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, ఎంపీటీసీ సభ్యుడు పబ్బినీడి రాంబాబు, నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ, చిన్నం బాల విజయరావు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, బొంతు పెదబాబు, అరిగెల బరారామమూర్తి, రవణం రాము,చిన్నం లక్ష్మి, మందపాటి కిరణ్ కుమార్, పెట్టా కృష్ణ,గుమ్మడి వెంకటేశ్వరరావు, మట్టపర్తి రామకృష్ణ,పెదపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఆహా క్యాంటీన్ ప్రారంభం

**అమలాపురం టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త .**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆహా క్యాంటీన్ ను అమలాపురం పట్టణం ఏరియా హాస్పిటల్ వద్ద గురువారం ప్రారంభం చేశారు, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్యం నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు విచ్చేసి ప్రారంభం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ నాని రాజు, సీనియర్ కౌన్సిలర్ చిట్టూరి పెద్దబాబు, కౌన్సిలర్ చిత్రపు రామకృష్ణ, హాస్పిటల్ సూపర్నెంట్ సుబ్బారావు, వైద్య సిబ్బంది మెప్మా మహిళలు పాల్గొన్నారు.



# డెంగ్యూ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన పరిపాలన అధికారి

**యానం ఆగస్టు 24, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం లో పలు ప్రాంతాల్లో డెంగ్యూ జ్వరాల కేసులు వస్తున్నాయని ఈ నేపథ్యంలో ముందస్తుగా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందని ప్రాంతీయ పరిపానాలనాధికారి మునిస్వామి కోరారు. గురువారం ఆయన వంశీకృష్ణాకోలనీ తదితర ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా వీధుల్లో ఉన్న డ్రెయినేజీల శుభ్రత గూర్చి సిబ్బందికి వివరించారు. ఎప్పటికప్పుడు డ్రెయిన్లలో నిల్వ ఉంటున్న మురుగును తీసివేయాలని దోమలు విజృభించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలు సైతం తమ ఇండ్ల వద్ద మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రకాశం తదితరులు పాల్గోన్నారు.



# ఎన్నికల కమిషన్ నూతన విధివిధానాలపై అవగాహన

**యు.కొత్తపల్లి, ఆగస్టు 24 (ప్రభాతవార్త):**

ఇటీవల ఎన్నికల కమిషన్ విడుదల చేసిన మార్గదర్శకాలపై బి ఎల్ ఓ లు అవగాహన కలిగి ఉండాలని పిఠాపురం నియోజకవర్గ ఓటు నమోదు అధికారి సుబ్బారావు అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఎన్నికల కమిషన్ నూతన మార్గదర్శకాలపై బి ఎల్ వో లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6.1.2020 నుండి నేటి వరకు వివిధ ప్రాంతాలలో ఉద్యోగ, ఉపాధి, మృతిచెందిన, శాశ్వతంగా ఒక చోటు నుండి మరొక చోటికి వెళ్లిన వారి ఓటర్ల వివరాల మార్పులు, చేర్పులపై విధి విధానాలలో కచ్చితంగా నియమ నిబంధనలు, మార్గదర్శకాలు పాటించాలన్నారు. నోటీసులు జారీ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఫారం ఏ, బీలపై కూడా అవగాహన కల్పించారు కార్యక్రమంలో తహసిల్దార్ జి వి ఎస్ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



# 'కరగపాడు భూములను పేదలకు పంచాలి'

**గోపాలపురం ఆగస్టు 24, (ప్రభాతవార్త):**

గోపాలపురం మండలంలోని కరగపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ కొండపోరంబోకు భూమిపై సాగు చేసుకుంటున్న దళిత పేద ప్రజలకు పట్టాలు ఇప్పించాలని గుడ్డిగూడెం, కొవ్వూరుపాడు, కరగపాడు, కొవ్వూరుపాడు గ్రామ ప్రజలు కోరారు. ఈ మేరకు తూర్పు గోదావరి జిల్లా ఫారెస్ట్ అధికారి నాగరాజుకు, ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు. పైన పేర్కొన్న గ్రామాల పేద ప్రజలమైన తాము కరగపాడు రెవెన్యూ పరిధిలోని ఆర్ఎస్ నుంబర్ 370లో 200 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ జీవించేవారమన్నారు. సదరు భూమిపై ఫారెస్ట్ అధికారుల కన్నుపడి తాము సాగుచేసుకుంటున్న భూమిని కాజేయ్యాలనే ఆలోచనతో సదరు భూమిని రిజర్వుడ్ ఫారెస్ట్ భూమి అని సృష్టించి సాగుదారులమైన తమను భయభ్రాంతులకు గురి చేసి దౌర్జన్యంగా అక్రమ పద్ధతిలో భూమి నుండి బయకు గెంటివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సదరు భూమిలో జామాయిల్ వేసి, జామాయిల్ ఫలసాయాన్ని కూడా ఫారెస్ట్ వారే అక్రమ పద్ధతిలో అనుభవిస్తున్నారని ఆరోపించారు. కరగపాడు రెవెన్యూ పరిధిలోని ఆర్ఎస్ 369 నంబరులో ఉన్న 2100 ఎకరాల ప్రభుత్వ భూమిలో 1604 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా 1981 సంవత్సరంలో ఫారెస్ట్ భూమిగా గెజిట్ పొందియున్నారు. మిగిలిన భూమి రెవెన్యూ అదీనంలో ఉందా? ఫారెస్ట్ ఆదీనంలో? లేక కబ్జాకు గురైందా ? అని ఆ వినతిపత్రంలో ప్రశ్నించారు. 1604 ఎకరాల భూమిని 2100 ఎకరాలలో తీసివెయ్యగా మిగిలిన భూమి ఎక్కడ



వుందో ప్రజల సమక్షంలో ఫారెస్ట్, రెవెన్యూ వారి ఆధ్వర్యంలో జాయింట్ సర్వే జరిపించి ఆ రెవెన్యూ కొండపోరంబోకు భూమిని భూమిలేని నిరుపేదలకు పంచాలని ఆయా అధికారులను ఆ గ్రామాల ప్రజలు కోరారు.

# 400 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ...

**అమలాపురం రూరల్, ఆగస్టు 24, ( ప్రభాతవార్త):**




భారతదేశం గర్వపడేలా చంద్రయాన్ 3 విజయం సాధించిన శుభ సందర్భంగా శాస్త్రవేత్తల బృందాన్ని అభినందిస్తూ అమలాపురం జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు గురువారం 400 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ చేపట్టారు. శాస్త్రవేత్తల వేషదారుణలతో విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరిగిబత్తిన రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ జెండాను అమలాపురం ప్రధాన వీధుల్లో ఊరేగించారు. జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ జయప్రకాశ్ నారాయణ, ఉపాధ్యాయులు ఎస్ కే ఆలీ, ఆర్ సుబ్రహ్మణ్యేశ్వర రావు, పీడీలు తోట రవి, జి గోవిందరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ తిరుమల వెంకన్న హుండీల ఆదాయం రూ.81 లక్షలు

## ఈవో సత్యనారాయణ రాజు

**ఆత్రేయపురం, ఆగస్టు 24ప్రభాతవార్త**

ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామికి 28 రోజులకు ఆలయ హుండీల ద్వారా 81 లక్షల 59 వేల 696 రూపాయలు ఆదాయం, మరియు విదేశీ కరెన్సీ నోట్లు, 16 గ్రాములు బంగారం, 83 గ్రాములు వెండి లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. ఆలయ హుండీలను దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారులు ఎం రాధాకృష్ణ, ఎన్ వి ఎన్ ఎస్ వి ప్రసాద్ రాజు, ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, గ్రామ సర్పంచ్ పోచి రాజు బాబురావు దంపతులు కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది అర్చకుల సమక్షంలో ఆలయ హుండీలను లెక్కించారు. 28 రోజులకు ఆలయ ప్రధాన హుండీల నుండి 62 లక్షల 23 వేల 913 రూపాయలు, అన్న ప్రసాదం కు సంబంధించిన హుండీల ద్వారా 19 లక్షల35



వేల ,783 రూపాయలు, లభించినట్లు తెలిపారు. అలాగే ఆలయ ఆవరణలో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారికి ఆలయ హుండీల ద్వారా 28 రోజులకు 2లక్షల 147 రూపాయలు లభించాయన్నారు. ఈ హుండీల లెక్కింపు తదితర కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పేర్చర్ల సురేష్ రాజు, రెడ్డి చంటి రవి దేవి, మరల వెంకటేశ్వరరావు, మన్యం భాను, కే శారదాంబ, రొట్టె రాజేశ్వరి రాజబాబు, ఏపుగంటి కనకారావు, శనగల



సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది, రావులపాలెం కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీల సిబ్బంది, ఆత్రేయ పురం ఎస్ ఐ బి వై కిరణ్, పోలీస్ సిబ్బంది, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# పరారైన ముద్దాయి అరెస్టు...

**అమలాపురం రూరల్, ఆగస్టు 24, (ప్రభాతవార్త):**

ఒక మైనర్ బాలికను ప్రేమ పేరుతో వంచించి గత తొమ్మిది సంవత్సరాలుగా పరారీలో ఉన్న ముద్దాయిని ఎట్టకేలకు అమలాపురం తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామానికి చెందిన ఉమ్మిడి దుర్గాప్రసాద్ అనే వ్యక్తి 2014లో వన్నెచింతలపూడి గ్రామానికి చెందిన మైనర్ బాలికను ప్రేమ పేరుతో మభ్యపెట్టాడు. అంతేకాకుండా ఏడు నెలల గర్భవతిని కూడా చేశాడు. దాంతో ఆ బాలిక తల్లిదండ్రులు అమలాపురం తాలూకా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు దుర్గాప్రసాద్ పై పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేశారు. అయితే అతను పోలీసులకు దొరక్కుండా పరారయ్యాడు. తొమ్మిది సంవత్సరాలుగా పరారులోనే ఉన్నాడు. దుర్గాప్రసాద్ కోసం డిఎస్పి అంబికా ప్రసాద్ పర్యవేక్షణలో రూరల్ సీఐ వీరబాబు నేతృత్వంలో తాలూకా ఎస్ఐ అందే పరదేశి ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు. అయితే అతను హైదరాబాద్ లో ఉన్నట్లు సమాచారం అందింది. దాంతో పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి దుర్గాప్రసాద్ ను పట్టుకున్నారు. అతన్ని గురువారం ఏఎఫ్ సీఎం కోర్టులో హాజరు పరిచినట్లు డిఎస్పి అంబికా ప్రసాద్ తెలిపారు. దుర్గాప్రసాద్ కు 14 రోజు రిమండ్ విదించడంతో రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించడం జరిగిందన్నారు.

# ఇంటిపై కప్పు కూలి తల్లి కొడుకు కు గాయాలు

**గండేపల్లి ఆగస్టు 24 (ప్రభాతవార్త):**

మండల కేంద్రమైన గండేపల్లిలో ఇంటి పైకప్పు కూలి తల్లి కొడుకు కు గాయాలైన సంఘటన జరిగింది. వివరాలిలా ఉన్నాయి... గండేపల్లి కి చెందిన అప్పపంతుల ఆదిలక్ష్మి ఆమె కుమారుడు కిరణ్ ఇంటి లో ఉండగా ఒక్కసారిగా ఇంటి పైకప్పు కూలి పోవడం తో గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిని బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లారు. పాత పెంకుటిల్లు కావడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని పడిపోయిందని స్థానికులు చెబుతున్నారు.



# ద్వారపూడి మండపేట రోడ్డుకు గ్రీన్ సిగ్నల్... నిధులు విడుదల.

## -ఎమ్మెల్సీ తోట కృషి -రేపటి నుంచి పనులు ప్రారంభం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**ఆగస్టు 24(ప్రభాతవార్త):**

ద్వారపూడి మండపేట మెయిన్ రోడ్డు పనుల పునః ప్రారంభానికి గ్రీన్ సిగ్నల్ పడింది. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కృషి ఫలితంగా నిధులు విడుదల అయ్యాయి. ఈ రోడ్డులో ప్రజలు ప్రయాణికులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక దృష్టి సారించారు. అమరావతిలోని రోడ్లు భవనాల శాఖ అధికారులను కలిసి నిధులు విడుదల చేయించారు. దీంతో కాంట్రాక్టరుకు కబురు పంపి రోడ్డు పనులు సత్వరమే మొదలు పెట్టాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆయన తాపేశ్వరం రోడ్డును సందర్శించారు. రోడ్డు పరిస్థితిని సమీక్షించి ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ తో మాట్లాడారు. రేపటి నుంచి పనులు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అప్పగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ ఈ రోడ్డు విషయంలో జరిగిన జాప్యానికి చింతిస్తున్నానన్నారు. రోడ్డు బిల్లులు విడుదల చేయించానని రేపటి నుంచి పనులు ప్రారంభిస్తారని తెలిపారు. ఆలస్యం జరిగినప్పటికీ ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపించాలనే సదుద్దేశంతో ఉన్నట్టు చెప్పారు. పది కాలాల పాటు ఉండేలా పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్మాణం జరపాలని సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రయాణికుల రాకపోకలను అనువుగా ఉండాలనే ఉద్దేశంతో ఎర్ర గ్రావెల్ తో చదును చేయించామన్నారు. నిర్మించే రోడ్డుకు ఆ గ్రావెల్ అడ్డు తగిలితే పూర్తిగా తొలగించి పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొంత కాలం రోడ్డు పరిస్థితికి ప్రజలంతా ఇబ్బందులు పడిన మాట వాస్తవమేనని అన్నారు. దానికి తాను కూడా బాధ పడుతున్నానని ఇదే రోడ్డులో ప్రయాణించిన నేను కూడా ఇబ్బంది పడ్డానని పేర్కొన్నారు. ఇక నుంచి పనులు ఆగేది లేదన్నారు. రాత్రి పగలు కూడా శ్రమించి రోడ్డు నిర్మాణం శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు రోజూ పనులు



సమీక్షించి ఎప్పటికప్పుడు తాజా సమాచారం తనకు చేరవేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు అనేవి వస్తూ పోతూ ఉంటాయని, కానీ, ప్రజాసమస్యలు పరిష్కరించడం అనేది ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యత అన్నారు. ప్రజల కోసం పని చేయడానికే తానున్నానని తన బాధ్యతను విధిగా నిర్వర్తించి ప్రజల విశ్వాసాన్ని చూరగొంటానని స్పష్టం చేశారు. త్వరలోనే రోడ్డును పూర్తి చేయిస్తానని తెలియజేశారు. పనులకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులు కృషి చేయాలని సూచించారు. కొంత కాలం ట్రాఫిక్ విషయంలో ఇబ్బందులు తప్పవని ప్రజలు ప్రయాణికులు వాహన దారులు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఆర్ అండ్ బి డిఈ రాజేంద్ర, ఏఈ సూర్యనారాయణ, రోడ్డు కాంట్రాక్టర్ సుధాకర్, ఎంపీపీ వుండమట్ల వాసు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మీగడ శ్రీనివాస్, వడ్లమూరు ఎంపీటీసీ పలివెల మధు, వైసీపీ నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, నాగిరెడ్డి రాంబాబు, తిరుసూల శ్రీను, పోతుల ప్రసాద్, పోతుల రాంబాబు, సురేష్, గ్రంధి సూరిబాబు, పొలినేటి సత్యనారాయణ, సంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకి ట్రై సైకిళ్ల అందజేత

## - చందన చేయూత ట్రస్ట్ ద్వారా చేయూత

**రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 24, ప్రభాతవార్త :**

గురువారం రాజమహేంద్రవరం రూరల్ క్యాంపు కార్యాలయం వద్ద ఖండవల్లి శ్రీను అనే దివ్యాంగుడికి ట్రై సైకిల్, వృద్ధురాలు కర్రి నారాయణమ్మకు ట్రై సైకిల్ను చందన చేయూత ట్రస్ట్ ద్వారా సహకారం అందించారు. కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు చేయూత అందించడమే చందన చేయూత ట్రస్ట్ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ తో పాటు ఎంపీటీసీ రానా హరిచ్చ%శ్%ద్ర, కన్వీనర్స్ పేపకాయల హనుమంతు, కర్రి సత్తిబాబు, దారా సత్యనారాయణ,ఈ. చిరంజీవి, కుంచాడ త్రిమూర్తులు, ప్రసన్న కుమార్ రెడ్డి, తీగిరెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో పలుకుటుంబాలు పరామర్శించిన బత్తుల

**కోరుకొండ ఆగస్టు 24 (ప్రభాతవార్త)**

కోరుకొండ మండలంలో పలు గ్రామాల్లో మృతిచెందిన వారి కుటుంబాలను, వివిధ ప్రమాదాలకు గురైన వారిని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలకోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి పరామర్శిం చారు. కాపవరం గ్రామానికి చెందిన జనసైనికుడు ఆకులశివాజీని, అలాగే గరగలంపాలెం గ్రామంలో గోలకోటి శేషారత్నం స్వర్గస్తులైనవిషయం తెలుసుకుని వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం తెలిపారు. అదే గ్రామానికి చెందిన తీగల దుర్గాప్రసాద్ కుటుంబాన్నిపరామర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోరుకొండ జనసేన పార్టీ ప్రెసిడెంట్ అడ్డాల శ్రీను, కోరుకొండ మండల కన్వీనర్ మండపాక శ్రీను, తన్నీరు తాతాజీ, రాయుడు శ్రీనివాస్, దండిపాటి గోవింద్, కవలపల్లి ప్రసాద్, పెద్దాడి చందు, గొలకోటి కొండ బాబు, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



# విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని కలిగి దానిని సాధించాలి- డా. ఎన్.శేషారెడ్డి

**గండేపల్లి ఆగస్టు 24 (ప్రభాతవార్త):**




గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల నందు 2023-24 విద్యాసంవత్సరంలో చేరిన విద్యార్థులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అధ్యక్షత వహించగా సుమారు 1200 మంది విద్యార్థి తల్లిదండ్రులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ శేషారెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్య ప్రాముఖ్యత, పాలిటెక్నిక్ ద్వారా ఉపాధి అవకాశాలు, ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల సాధించిన గత విజయాలను వివరించారు. విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధనకు కృషి చేయాలని, ఉన్నత చదువా?.. ఉత్తమ కొలువా? నీ లక్ష్యం ఎటువైపు అనేది నిర్దిష్టంగా ఎంచుకోవాలని సూచించారు. మీ లక్ష్యం ఏదైనా ఆదిత్య అందుకు నూరు శాతం మీకు ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. విద్యార్థుల అభివృద్ధికి ఆదిత్య ప్రణాళికలను తల్లి తండ్రులకు వివరించారు. యాజ మాన్యంతో తల్లిదండ్రులు సహకరించి నట్లయితే విద్యార్థులకు బంగారు బాట వేయవచ్చు అని అన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ సతీష్ మాకెన పాల్గొని తల్లిదండ్రులు పిల్లల పెంపకం మీద పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్. ఎస్.టి. వి.ఎస్. కుమార్,డీన్ ఏ.వి.మాధవరావు,వివిధ విభాగాల అధిపతులు,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మోడల్ మండలంలో పచ్చి రొట్టి విత్తనాలు కీట్లు పంపిణి

**గోకవరం ఆగస్టు 24ప్రభాత వార్త**

గోకవరం మండలం గుమ్మల దొడ్డి యూనిట్ గ్రామంలో 31 మంది ఎస్సీ ఫార్మర్స్ కి సీటు సీడ్ కిట్స్ ఇవ్వడం జరిగింది. 2021- 22 సంవత్సరం కు సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విడుదలైన పచ్చిరొట్ట ఎరువులు విత్తనాలను రైతులకు ఇవ్వడం జరిగింది సేంద్రియ సాగు ద్వారా రైతుల అధిక దిగుబడులు సాధించడం కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపడుతుందని పచ్చి రొట్ట ఎరువులు ద్వారా భూమి సారవంతం అవుతుందని ప్రభుత్వం అందిస్తున్న ఈ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ్టీ దేవి చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ భోల అబ్బులు మరియు సర్పంచ్ శరకనం మురళి విహెచ్ఎ కోనాప్రసాద్, డిజిటల్ శ్రీనివాస్,యూనిట్ ఇంచార్జి కారం లక్ష్మి ఐసిఆర్పి కోరిపల్లి వెంకటలక్ష్మి, ఈది మని, కొత్తల శేష కుమారి మరియు గ్రామంలో సన్న చిన్న కారు రైతులు పాల్గొన్నారు.

**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
... విశ్వాశానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

**సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం,**
**డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్**
**వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003**

**స్వాధీనత ప్రకటన**

**Annexure-13 (Revised SI-10 )** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: కాకినాడ టెంపుల్ స్ట్రీట్ (081610))** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ భవాని సర్జికల్ & మెడికల్ ఏజెన్సీస్, ప్రొప్రయిటర్ : నందం సుధా రమ్య** వారు **తేది.30-04-2023** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **అకౌంట్ నెం.08164011000212కు రూ.36,03,792/-** (అక్షరాల ముప్పై ఆరు లక్షల మూడు వేల ఏడు వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే), **అకౌంట్ నెం.0816712000110కు రూ.6,89,741/-** (అక్షరాల ఆరు లక్షల ఎనభై తొమ్మిది వేల ఏడు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే), **అకౌంట్ నెం.081610IL00000041కు రూ.8,36,338/-** (అక్షరాల ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల మూడు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే), **అకౌంట్ నెం. 081610RF00000022కు రూ.35,85,645/-** (అక్షరాల ముప్పై ఐదు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే), + **తేది.01-05-2023** నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.02-05-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది **(తేది.31-03-2023న ఎన్.పి.ఏ అయినది).**

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.21-08-2023న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.30-04-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.87,15,516/-** (అక్షరాల ఎనభై ఏడు లక్షల పదిహేను వేల ఐదు వందల పదహారు రూపాయలు మాత్రమే) + **తేది.01-05-2023** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**1. నందం చిన్ని మరియు నందం సుధా రమ్య గార్ల పేరున గల ఆస్తి :** సమాన తనఖాలో గల కాకినాడ-533001, మండపర్తి వారి వీధి, లక్ష్మీ నారాయణ కంపెనీ వీధి, బ్లాక్ నెం.29, టి.ఎస్.నెం.199, రెవెన్యూ వార్డు నెం.18, వార్డు నెం.13, డి.నెం.29-9-66 లోని 113.75 చ॥గ॥ల విస్తీర్ణంలో గల నివాస భవనం. **ఆస్తి హద్దులు: తూర్పు :** సిహెచ్ రామకృష్ణ గారు విక్రయించిన స్థలం మరియు ఇల్లు, **దక్షిణం :** భగవాన్ గారి స్థలం మరియు భవనం, **పడమర:** 3'0" వెడల్పు దారి, **ఉత్తరం :** శ్రీ లంకా ప్రసాద్ గారి ఆస్తి.

**2. నందం చిన్ని గారి పేరున గల ఆస్తి :** సమాన తనఖాలో గల సర్పవరం సబ్ రిజిస్ట్రార్, మాధవపట్నం గ్రామం, సాయిబాబా గుడి దగ్గర, బ్యాంక్ కాలనీ, డోర్ నెం.2-18 దగ్గర, సర్వే నెం.3/2, ప్లాట్ నెం.1, పట్టా నెం.127 లోని 50.0 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు: తూర్పు :** 20' రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ లోని మిగిలిన స్థలం, **పడమర :** పంటబోదె, **ఉత్తరం :** క్రాస్ బిట్.

**3. నందం చిన్ని గారి పేరున గల ఆస్తి :** సమాన తనఖాలో గల కాకినాడ, మాధవపట్నం గ్రామం, ప్రశాంతి ఆశ్రమం దగ్గర, డోర్ నెం.2-356 దగ్గర, ఎస్.నెం.10/1, ప్లాట్ నెం.46 లోని 168.66 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు: తూర్పు:** ఇతరుల ఆస్తి, **దక్షిణం :** ప్లాట్ నెం.45, **పడమర :** 20' రోడ్డు, **ఉత్తరం :** త్రిభుజాకార స్థలం.

తేది : **21-08-2023** సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## ఇస్రో యువ శాస్త్రవేత్త బొల్లు మానస ఘనత

ప్రపంచదేదశాల ముందు భారతదేశాన్ని గర్వపడేలా చేసిన ఇస్రో చంద్రయాన్-3 ప్రాజెక్టులో మన యువ శాస్త్రవేత్త బొల్లు మానస భాగస్వామిగా ఉన్నారు. విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా జాబిల్లిపై దిగేలా ఇస్రో రూపొందించిన సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ కీలక శాస్త్రవేత్తల బృందంలో ఆమె ఒకరు. నాలుగేళ్లుగా శాస్త్రవేత్తలు చేసిన శ్రమ ఫలించి చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్‌ను విజయవంతంగా దించిన తొలి



దేశంగా ప్రపంచ పటంలో భారత్‌ను నిలిపి జాతి యావత్తూ గర్వ పడేలా చేయడం లో భాగ స్వామి అయి మహిళా శక్తి చాటారు. తెలుగు వారికి, ప్రతిభావంతు లైన యువతకు గర్వ కారణమయ్యారు.

**తల్లిదండ్రుల ప్రోత్సాహంతో....**
అమృతలూరుకు చెందిన బొల్లు మానస కేరళలోని తిరువనంతపురం ఐఎస్‌టి కళాశాలలో ఏవియానిక్స్ చదివారు. ఉద్యోగరీత్యా తల్లిదండ్రులు వనజకుమారి, అనిల్‌కుమార్ గుంటూరులో స్థిరపడ్డారు. అమ్మానాన్నల ప్రోత్సాహంతో శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవ చేయాలని పట్టుదలతో కష్టపడి చదివారు. 2014లో కోర్సు పూర్తయిన వెంటనే బెంగళూరు ఇస్రో శాటిలైట్ కేంద్రంలో శాస్త్రవేత్తగా ఉద్యోగంలో చేరారు. చంద్రయాన్-2 ప్రాజెక్టు సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ విభాగంలోనూ ఈమె శాస్త్రవేత్తగా సేవలందించారు. 2019లో ల్యాండర్ చంద్రుడిపై దిగే సమయంలో అదుపు తప్పి కూలిపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. భర్త పవన్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా బెంగళూరులో పనిచేస్తున్నారు.

**నాలుగేళ్ల శ్రమ...** ఎట్టి పరిస్థితుల్లోనూ చంద్రయాన్-3 ప్రాజెక్టును విజయవంతం చేసి దేశం, ఇస్రో ప్రతిష్ట పెంచాలని కలలు కన్నారు. నాలుగేళ్ల రాత్రింబవళ్లు శ్రమించారు. చంద్రయాన్-2లో జరిగిన తప్పులు గుర్తించి మళ్లీ పునరావృతం కాకుండా వందల సంఖ్యలో సిమ్యులేషన్స్ చేశారు. ఈసారి నూరుశాతం చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ కాలుమోపేలా సాఫ్ట్‌వేర్ రూపొందించి విజయవంతంగా పరీక్షలు చేశారు. బెంగళూరు ఇస్రో శాటిలైట్ కేంద్రం నుంచి చంద్రాయన్-3 విక్రమ్ ల్యాండర్ జాబిల్లిపై అడుగుపెట్టే సమయంలో శాస్త్రవేత్తల బృందంతో కలిసి పర్యవేక్షిస్తూ తీవ్ర ఉద్విగ్నతకు గురయ్యారు. చంద్రుడిపై ల్యాండర్ విజయవంతంగా దిగగానే సంతోషంతో చప్పట్లు కొట్టారు. నాలుగేళ్ల కష్టం ఫలించినందుకు ఆనందభాష్పాలు రాల్చారు.

**మానవ సహిత యాత్రకు దోహదం ....**
చంద్రయాన్-3 విజయం ఇస్రో శాస్త్రవేత్తల ఉమ్మడి కృషి వల్లే సాధ్యమైంది. ప్రధాని నరేంద్రమోడీ, దేశ ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. ఈ విజయం చంద్రుడిపై మానవ సహిత యాత్రకు దోహదం చేస్తుంది. భవిష్యత్తులో అంగారకుడు. ఇతర గ్రహాలపైకి ఇస్రో పంపే మానవ రహిత ల్యాండర్లు, రోవర్లు అడుగు పెట్టడానికి సరికొత్త ఉత్సాహం, ప్రేరణ అందిస్తుంది. సూర్యుడిపైకి త్వరలో ప్రయోగిస్తున్న ఆదిత్య-ఎల్1 విజయవంతం కావడానికి సహచర శాస్త్రవేత్తలతో కలిసి శ్రమిస్తున్నా. అమ్మానాన్నలు, భర్తతో పాటు అత్తమామలు అరుణ, వక్తవత్సలరావు వెన్నుతట్టి ప్రోత్సహించారు. వారి వల్లే ఒత్తిడి తట్టుకుని కష్టపడి పనిచేయగలిగా. ఇంత వరకు చంద్రుడి దక్షిణ ధ్రువంపై ఏ దేశం ల్యాండర్ దిగలేదు. చంద్రయాన్-3 ద్వారా ప్రపంచంలో ఆ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచి 140 కోట్ల మంది ప్రజలకు గర్వకారణంగా నిలవడంలో నా పాత్ర ఉన్నందుకు చెప్పలేనంత ఆనందంగా ఉంది. ❑

---

# వరలక్ష్మీ వ్రత వైభవము

**లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం**
**దాసీ భూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురాం**
**శ్రీమన్మంద కటాక్ష లబ్ద విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం**
**త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసీజాం వందే ముకుంద ప్రియాం !!**

దివ్య తేజోవంతమైన కాంతి కిరణాలతో భూమిని పరిపాలిస్తున్న శ్రీమావిష్ణువు యొక్క అర్ధాంగి అవనిపై అడుగుడుగునా దర్శనమిచ్చే ఆమె మరోరూపం మన చలామణిలో నిత్య మన అవసరాలు తీర్చుకుంటున్న ధనం. ఆ ధనలక్ష్మిని ప్రత్యేక విధానంలో సేవించుకునే పర్వదినం శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం. శ్రావణ మాసం పూర్తి విష్ణు సంబంధ మాసం. కలియుగంలో వెలసిన తిరుమలేశుని జన్మ నక్షత్రమైన శ్రణం అనుసరించి వచ్చిన మాసం శ్రావణమాసం. ఈ మాసంలోనే ద్వారకానాథుని జన్మతిథి మొదలగు ప్రత్యేక విశేషాంశాలు కలిసిన మాసం మరియు సాక్షాత్తు లక్ష్మీదేవికి ప్రీతికరమైన మాసం. గౌరీ సంబంధ వ్రతములు చేపట్టి నిత్య సుమంగళిగా జీవితాన్ని ప్రసాదించమని ఆ పార్వతీదేవిని అభ్యర్థించే ఈ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చు శుక్రవారం సముద్రరాజు కుమార్తై, శ్రీరంగుని అర్ధాంగిగా విష్ణువు మనసులో ప్రతిష్ఠింపబడిన లక్ష్మీదేవిని వరలక్ష్మీగా సమస్త దేవతలు, మానవులు కొలుచుకుందురు. ఈ వ్రతమును సంకల్పించుకునేవారు ముందురోజు ఇల్లూ,



వాకిలీ శుభ్రం చేసుకొని, గడపలకు పసుపు కుంకుమలు అద్ది, గుమ్మానికి మామిడితోరణాలు కట్టి సిద్ధం చేసుకోవాలి. సూర్యోదయానికి ముందే మహాలక్ష్మీ ప్రతీ ఇంటికి తిరుగుతూ ఏ ఇంటి ముంగిట అలికి, ముగ్గులతో అలంకరించి వుంటుందో, ఆ ఇంటిలోనికి ప్రవేశిస్తుందని విష్ణుపురాణంలో చెప్పినట్లు తెలుస్తోంది. అంతులేని ఐశ్వర్యానికి, సిరి సంపదలకు, పుత్రపౌత్రాభివృద్ధికి, కీర్తి ప్రతిష్టలకు, విద్యావ్యాపారాభివృద్ధికి తోట్పాటు నందించే మహత్తర వ్రతము వరలక్ష్మీ వ్రతము.

**సర్వార్థ సాధనకరీ ధానుర్ధారణీ కామలా**
**కరుణాధార సంభూతా కమలాక్ష శశిప్రియా !!**

భూలోకంలో ప్రతీ హైందవ స్త్రీ తప్పక ఆచరించదగిన, అమ్మ ఆశీస్సులు అందుకొను అవకాశం కలిగినది. శ్రావణ శుక్రవారము వ్రతము. అయితే విధివిధానాలు పాటిస్తూ ఈ శ్రావణమాస శుక్రవారాలు మహాలక్ష్మిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ప్రత్యేకించి పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారము జరుపుకునే వరలక్ష్మీ వ్రతము అత్యంత ఫలదాయకమైనది. ఈ వ్రతమును ఆచరించు స్త్రీలు సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి తలకు నువ్వులనూనె రాసుకొని ముఖమునకు, కాళ్లకు, మంగళసూత్రములకు పసుపు రాసుకొని స్నానాదికాలు ముగించుకొని, పరిశుభ్రమైన వస్త్రము ధరించి పూజ ప్రారంభం



చేయాలి. ఈ పూజ చేయు మహిళలు వ్రతము పూర్తియగువరకు నిరాహారముగా నుండి పూజ జరుపవలెను. చక్కటి కలశను ఏర్పాటు చేసుకోవలెను. ఒక కొబ్బరి కాయను ఎంచుకొని, పసుపురాసి, కుంకుమతో అలంకరించి రాగి, వెండి, ఇత్తడి, బంగారంతో చేసిన ఏదో ఒక పాత్రను తీసుకుని పవిత్రమైన నీటితోకాని, బియ్యంతో కాని నింపి, దానికి సిద్ధం చేసుకున్న కొబ్బరికాయను అమర్చి, ఆ కొబ్బరిపై క్రొత్త వస్త్రం చుట్టవలెను. కలశమునకు చీర కట్టి అలవాటు ఉన్నట్లయితే, కొంచెం పెద్ద కలశం తీసుకుని, దానిని అలంకరించుకోవచ్చును. మనం గుర్తుంచుకోవలసిన భక్తి ప్రధానము పూజకు సిద్ధం చేసుకొన్న స్థలంలో వరలక్ష్మిని నిలిపి,యధావిధిని, ఆ రోజువున్న మంచి సమయంలో పూజ చేయాలి.

**లక్ష్మీ స్తుష్టిర్మ హాధీరా శాంతిరాపూరణేనవా**
**అనుగ్రహా శక్తిరాద్యా జగజ్జేష్టా జగద్విది !!**

శక్తిని అనుసరించి అష్టోత్తరంతో కాని, సహస్రంతో గాని పూజ చేసుకొనవచ్చును. పోషపూజ మాత్రం విధిపూర్వకంగా చేయాలి. లభ్యతను అనుసరించి తొమ్మిది రంగుల పువ్వులు, నవధాన్యాలు ఉపయోగించటం శ్రేష్టము. పూజలో నవతోరం గ్రంధి పూజ చేయాలి. ఇందులో 9 ముడులు ప్రధానము. ఏదైనా ఒక రకం పువ్వులను ఉపయోగించ వచ్చును లేదా తొమ్మిది రకములు పుష్పము =లతో చేసుకొనవచ్చును. తోరగ్రంధికి ప్రత్యేక మంత్రముతో అర్చించి ధరించవలెను. వ్రతఫలము సంపూర్ణముగా లభించుటకు, ఆ వరలక్ష్మి అనుగ్రహం సిద్ధించుటకు మూడు తోరములను తయారుచేసుకొని, సాక్షాత్తు అమ్మవారిగా భావించే పుణ్యస్త్రీకి ఒకటి, వరలక్ష్మికి ఒకటి, తాను ఒకటి ధరించవలెను.

**అసంతా వైష్ణవీవ్యక్తా విశ్వానందా వికాసినీ!**
**శక్తిర్విభిన్న సర్వార్తి సముద్ర పరితోషిణి**

తోరం ధరించేటప్పుడు పరించవలసిన మంత్రము బధ్నామి దక్షిణ హస్తే నవ సూత్రం శుభప్రదం పుత్రపౌత్రాభివృద్ధించ దేహిమే రమే పూజకు సిద్ధం చేసిన స్థలంలో తమలపాకులోగాని, వెండి పళ్లెంలోగాని, రాగి పళ్లెంలోగాని పసుపు గణపతిని పెట్టి, పూజ ప్రారంభించాలి. 'శుక్లాంభరం ధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే' అని ఆదిదేవుని ప్రార్థించి, అనంతరం మహాలక్ష్మిని వ్రతనియమాను సారంగా పూజించి, నైవేద్య, చందన తాంబూలాది సత్కార్య నిధులను చేయవలెను. మనకు అందుబాటులోవున్న నైవేద్యాన్ని భక్తితో సమర్పించవచ్చును ఫలములు, పాయసము, పాలు తేనె మొదలైనవి సమర్పించవచ్చును. అలాగే పూజావిధిలో వస్త్రం సమర్పించేటప్పుటు పట్టు వస్త్రాన్నే సమర్పించనవసరం లేదు. అందుబాటులోని కొత్త వస్త్రం ఏదైనా సమర్పించవచ్చును. ఆభరణ సమర్పణ



విషయంలో కూడా స్వర్ణాభరణముల అవసరం లేదు. వాటి స్థానంలో మంచి పుష్పాలు సమర్పించవచ్చును. విధి విధానం ప్రకారం, భక్తితో, వరలక్ష్మిని పూజించినట్లుయితే, సంపదలు, సౌభాగ్యము సిద్ధిస్తాయి. పూజానంతరము సూతపౌరాణికుడు, శౌనకాది మహర్షులద్వారా పరమేశ్వరుడు పార్వతీదేవికి చెప్పిన దారుమతిదేవి కథను



చదువవలెను. కథను చదివేటప్పుడు అక్షతలు చేతిలో నుంచుకొనవలెను. తరువాత అక్షతలు అమ్మవారి పాదాలవద్ద నుంచి వాటిని శిరస్సుపై ధరించ వలెను. ఆ వరలక్ష్మిదేవికి నవవిధ ప్రదక్షణలు చేసినట్లయితే, ఒక్కొక్క ప్రదక్షిణకు ఒక్కొక్క ఫలితము సంప్రాప్తిస్తుంది. మహాలక్ష్మి అనుగ్రహం కోసం ముత్తయిదువులకు వాయనం ఇవ్వవలెను. ఈ క్రింది శ్లోకం చదువుతూ చేస్తే మంచిది.

**వాయన విధి ఏవం సంపూజ్య కల్యాణీం వరలక్ష్మీ స్వశక్తత దాతవ్యం ద్వాదశాపూపం వాయనం పి ద్విజాతయే !!**


**వాయనదాన మంత్రము:** ఇందిరా ప్రతిగృహ్ణాతు ఇందిరా వైదదాతిచ, ఇందిరాతారకోభాభ్యమిందిరాయే నమో నమ: ఈ వాయనంలో పరావర్తనము చెందిన అనగా నానబెట్టిన శనగలు, రెండు పళ్ళు, అరటి పళ్ళు లేక నారికేళం, 5 తమలపాకులు, 2 వక్కలు, పదకొండు రూపాయల దక్షిణ, 5 లవంగాలు, 5 ఏలకులు, గాజులు, కాటుక, పసుపు, కుంకమలు, కలిగినచో చీర లేక జాకెట్లు, సిద్ధం చేసిన తొరంగ్రంది, పుష్పములు వాయనముగా దానమిచ్చి, వారినుంచి అమ్మవారి తరపు ఆశీర్వచనం పొందవలెను. అనంతా వైష్ణవీ వ్యక్తా విశ్వానందా వికాసినీ శక్తిర్విభిన్న సర్వార్తి సముద్రపరితోషిణీ సర్వం సన్మాంగళాని భవస్తు. సర్వం వరలక్ష్మీ దేవతార్పణమస్తు.

**డా. దేవులపల్లి పద్మజ**

---

# అమ్మవారి అలంకరణ కోసం











వరలక్ష్మీ వ్రతానికి అమ్మవారి రూపాన్ని సిద్ధం చేసుకోవడం చాలామందికి అలవాటు. చేతులు, పాదాలకు కర్ర, అట్టముక్కల్ని ఉపయోగించడం. కొన్ని నగల్ని స్వయంగా సిద్ధం చేయడం లాంటివి చేస్తుంటాం. కానీ ఎంత శ్రమ! దీన్నే సులభం చేస్తామంటున్నారు తయారీ దారులు. చేతులు, పాదాల నుంచి సెమీ రూపాలు, నగలు అన్నింటినీ సెట్లుగా అమ్ముతున్నారు. మీకు అనువైనవేవో ఎంచుకోండి.







---

## పూర్ణం సమర్పయామి

శ్రావణమాసంలో పూజలు, పిండివంటలు, బంధుమిత్రుల సందడితో ఇల్లంతా కోలాహలంగా ఉంటుంది కదూ! అందులోనూ ఈసారి శుక్రవారం వరలక్ష్మీ వ్రతం. అమ్మవారికి పాయాసం, పులిహోర, గారెల్లాంటి నైవేద్యంతోపాటు కొంచెం ప్రత్యేకంగా ఈ వివిధ రకాల పూర్ణాల్లో మీకు నచ్చినవి ప్రయత్నించండి. దేవీ అనుగ్రహం పొందండి.

### అలసందల పూర్ణం :

**కావలసినవి :** మినపగుండ్లు , అలసందలు, బెల్లం- 1 కప్పు చొప్పున, బియ్యం-ఒకటిన్నర కప్పు, పచ్చి కొబ్బరి తురుము-పావు కప్పు, యాలకుల పొడి-చిటికెడు, ఉప్పు-తగినంత, నూనె.

**తయారి :** బియ్యం, మినపగుండ్లు నాలుగు గంటలపాటు నానబెట్టి రుబ్బాలి. ఉప్పువేసికలిపి మూత పెట్టి పక్కన పెట్టుకోవాలి. అలసందలు కూడా నాలుగు గంటలు నానబెట్టి 2 కప్పుల నీళ్లు పోసి కుక్కర్‌లో నాలుగు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. నీళ్లుంటే తీసేసి బెల్లం తురుము వేసిగ్రైండ్ చేయాలి. అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో నెయ్యివేసి బెల్లం, అలసందల మిశ్రమాన్ని చిన్నమట మీద ఉండ కట్టకుండా ఉడికించాలి. నాలుగు నిమిషాల రత్వాత పచ్చికొబ్బరి తురుము, యాలకుల పొడి, వేసి గట్టిపడిన తర్వాత దించాలి. చల్లారాక చిన్న ఉండలు గా చేసి పిండిలో ముంచి, మంచి రంగు వచ్చేవరకు వేయించుకోవాలి.



### పెసర పప్పు పూర్ణం..

**కావలసినవి :** పెసరపప్పు, బెల్లం, పచ్చి కొబ్బరి తురుము, మినప గుండ్లు-ఒక కప్పు చొప్పున, బియ్యం-ఒకటిన్నర కప్పు, ఉప్పు-చిటికెడు, యాలకుల పొడి-కొద్దిగా, నెయ్యి - చెంచా, నూనె.

**తయారీ :** ముందుగా బియ్యం, మినపగుండ్లు నాలుగు గంటలు నానబెట్టి ఉప్పు వేసి రుబ్బి పెట్టుకోవాలి. నానబెట్టిన పెసర పప్పును కొద్దగా బరకగా రుబ్బుకోవాలి. ఈ పిండిని ఇడ్లీల్లా వేసి ఆవిరి మీద ఉడికించాలి. కుక్కర్ చల్లారాక ఇడ్లీలు తీసి మెదపాలి. బెల్లంలో కప్పు నీరు పోసి తీగ పాకం పట్టుకోవాలి. మెత్తగా చేసుకున్న పెసర ఇడ్లీపిండిని పాకంలో వేస్తూ ఉండలు లేకుండా కలపాలి. కొబ్బరి తురుము, యాలకుల పొడి, నెయ్యి కూడా వేసి పూర్ణంపిండి గట్టిపడిన తర్వాత దించాలి. ఈ మిశ్రాన్ని చిన్న ఉండలుగా చేసి, పిండిలో ముంచి కాగిన నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి.

### శనగపప్పు పూర్ణం

**కావసలినవి :** శనగపప్పు, మినపగుండ్లు, బెల్లం- కప్పు చొప్పున, బియ్యం-ఒకటింబావు కప్పు, ఉప్పు, తగినంత, నెయ్యి-చెంచా, యాలకులపొడి-చిటికెడు, నూనె-వేగడానికి సరిపడా.

**తయారీ :** మినపగుండ్లు, బియ్యం, శనగపప్పులను విడివిడిగా నానబెట్టాలి. 4 గంటలతర్వాత ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసి 2 గంటలు పక్కన ఉంచాలి. శనగపప్పును కుక్కర్‌లో 4 విజల్స్ వచ్చేవరకు ఉడికించి, నీరు వడకట్టాలి. చల్లారాక పప్పు గుత్తితో మెదపాలి లేదా మిక్సీలో బరకగా వచ్చేట్టు గ్రైండ్ చేసుకోవాలి. అదే కుక్కర్‌లో పప్పుతో పాటు బెల్లం వేసి చిన్న మంట మీద కలుపుతూ ఉడికించాలి. ఇందులో యాలకుల పొడి వేసి, పిండి గట్టి పడుతున్నప్పుడు నెయ్యి వేసి దించాలి. చల్లారాక మనకు కావలసిన సైజులో ఉండలు చుట్టి, తయారుచేసుకున్న పిండిలో ముంచి కాగిన నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి.

### కేసరి పూర్ణం

**కావలసినవి :** మినపగుండ్లు, బొంబాయి రవ్వ, బెల్లం-1 కప్పు చొప్పున, బియ్యం-ఒకటిన్నర కప్పు, యాలకుల పొడి-చిటికెడు, పచ్చ కర్పూరం- కొద్దిగా, ఉప్పు, నూనె.

**తయారీ :** నాలుగు గంటల పాటు బియ్యం, మినపగుండ్లు నానబెట్టి రుబ్బి, ఉప్పు వేసికలిపి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నెయ్యి వేసి ఉప్మా రవ్వను సన్న సెగ మీద కమ్మటి వాసన వచ్చే వరకు వేయించాలి. బెల్లం కరిగించి వడపోసి పెట్టుకోవాలి. ఒక పాత్రలో 2 కప్పుల నీళ్లు పోసి మరగుతున్నప్పుడు వేయించిన ఉప్మా రవ్వ, కరిగించిన బెల్లం వేసి చిన్న మంట మీద ఉడికించాలి. రవ్వ దగ్గరపడ్డాక యాలకుల పొడి, పచ్చకర్పూరం, నెయ్యి వేసి దించాలి. ర్వ కేసరి చల్లబడ్డాక చిన్న ఉండలుగా చేసుకొని పిండిలో ముంచి బంగారు రంగు వచ్చేదాకా వేయించాలి. ❑

---



## పచ్చిగానే తినేయండి !

డ్రైఫ్రూట్స్ బాదం, కాజూ, కిస్‌మిస్ లాంటి డ్రైఫ్రూట్స్‌ను నూనె/నెయ్యిలో లేదా పాన్‌లో మామూలుగా కూడా వేయించకూడదు. ఇలా చేస్తే వాటిలోని కెలోరీలు రెట్టింపవుతాయి. ఊబకాయం వస్తుంది. అందువల్ల వాటిని మామూలుగానే తినాలి. రోజూ వీటిని ఓ గుప్పెడు నానబెట్టి తీసుకోవడం వల్ల మహిళలు బలంగా మారతారు.

**ఎర్ర క్యాప్సికం ..** ఎర్ర క్యాప్సికాన్ని వండకుండా, వేయించకుండా తింటేనే మేలంటున్నారు నిపుణులు. విటమిన్-సి మెండుగా ఉండే ఈ కూరగాయను వేడిచేస్తే పోషకాలన్నీ పోతాయి. కాబట్టి పచ్చిగా, సలాడ్లలో కలిపి తీసుకుంటే సరి. ❑

---

# భావోద్వేగాలను అర్థం చేసుకునేలా..

ఎదుటివారి భావోద్వేగాలకు అనుగుణంగా స్పందించడం, మనలోని భావాలను పంచుకోవడం వంటివన్నీ పిల్లలకు చిన్న వయసు నుంచే నేర్పించాలి. అప్పుడే వారు ఆత్మవిశ్వాసంతో నిలబడగలరు. అదెలాగంటే...

**అభినందించండి:** పిల్లలు చేసే మంచి పనుల్ని గుర్తించండి. వారిని అభినందించండి. ముఖ్యంగా వాళ్ల ఎదుటివారిపట్ల ఏ కాస్త జాలీ, దయా, ప్రేమా చూపిస్తున్నా వారిని ప్రోత్సహించండి. ఒకవేళ కోపం, ఆసూయలాంటివి ఉంటే వెంటనే తప్పని చప్పొద్దు. వాటివల్ల వాళ్ల శరీరంలో ఏర్పడుతున్న మార్పుల్ని గమనించమని చెప్పండ. అవి ఎలాంటి చెడుని కలిగిస్తాయో వివరించండి. ఇవన్నీ వారు తమని తాము నియంత్రించుకోవడానికి సాయపడేవే.

**హత్తుకోండి:** ఒక్కోసారి పిల్లలతో గడిపే సమయం ఉండదు. అది వారిలో స్కిన్ హంగర్‌కి కారణమవ్వొచ్చు. ఈ పరిస్థితి ఉద్వేగాలపై అదుపు కోల్పోయేలా చేస్తుంది. కాబట్టి వయసుతో నిమిత్తం లేకుండా పిల్లలు మూడీగా ఉన్నప్పుడు వారిని దగ్గరకు తీసుకోండి. అభద్రత దూరమవుతుంది.

**ఇవన్నీ ఉండాలి...** పరీక్షా భయం, ఇంకేవైనా కోపతాపాలు ఎక్కువగా ఉన్నప్పుడు



వాటిని తగ్గించేందుకు వారికి కొన్ని అభిరుచుల్ని అలవాటు చేయాలి. సంగీతం వినడం, చిత్రలేఖనం, నడవడం, డైరీ రాయడం ఇవన్నీ అలాంటి అలవాట్లే, వ్యాయామం, యోగా, ధానాన్ని కూడా వాళ్ల జీవితంలో భాగం చేయగలిగితే ఉద్వేగాల విషయంలో పట్టుసాధించినట్లే.

**ప్రత్యేకత గుర్తించండి:** ఇంగ్లీష్, సైన్సుల్లో మీ పాప వెనుకబడి లెక్కల్లో మాత్రం అద్భుతంగా రాణిస్తోందా!చదువుపై ఆసక్తి తగ్గి ఆటలు బాగా ఆడుతోందా! ఆ నైపుణ్యమ ఆమె ప్రత్యేకత దాని గుర్తించి మరింగా ప్రోత్సహించండి. మిగతావాఇపై ఇంకాస్త శ్ర్ధ పెట్టి శ్రించేందుకు ఈతం ఇవ్వండి. భావోద్వేగాలు అదుపు తప్పకుండా ఉంటాయి. ఉన్నతంగానూ ఎదగగలుగుతుంది.

# 'భగవంత్ కేసరి' మ్యూజికల్ ప్రమోషన్స్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్‌స్క్రీన్స్ డెడ్లీ కాంబినేషనర్‌లో ఎదురుచూస్తున్న చిత్రం భగవంత్ కేసరి.. మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభం అయ్యాయి. సాహుగారపాటి, హరీష్‌పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ గణేష్ సాంగ్ సెప్టెంబర్ 1న విడుదల కానుంది.. పోస్టర్‌లో మునుపెన్నడూచూడని విధంగా డ్రమ్స్ కొడుతూ బాలకృష్ణ కన్పించారు.. బాలకృష్ణ తెలంగాణ యాసలో డైలాగులు చెబుతూ అలరించారు. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలీల కీలక పాత్రలో కన్పించనుంది.. దసరా కానుగా ఈచిత్రం అక్టోబర్ 19న విడుదల కానుంది.

# జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్




69వ జాతీయ చలనచిత్ర అవార్డుల విజేతలను గురువారం రాత్రి న్యూఢిల్లీ లోని నేషనల్ మీడియా సెంటర్‌లో ప్రకటించారు. క్యాలెండర్ ఇయర్ 2021లో అన్ని భాషల్లో నిర్మించిన ఉత్తమ భారతీయ చిత్రాల కు అవార్డులను ప్రకటించారు. 1 జనవరి 2021 నుంచి 30 డిసెంబర్ 2021 మధ్య సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికెట్ (సిబి ఎస్‌సి) ద్వారా ధృవీకరించబడిన ఫీచర్, నాన్‌ఫీచర్ కేటగిరి సినిమాలు అవార్డులను అర్హమైనవి. 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల పూర్తి విజేతల జాబితాలో ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటీమణు లుగా ఆలియా-కృతి అవార్డులను గెలుచుకున్నారు. ఆర్.మాధవన్ దర్శకత్వం వహిం చి నటించిన రాకేట్రీ చిత్రం ఉత్తమ చిత్రంగా జాతీయ అవార్డును గెల్చుకుంది.

## వివిధ విభాగాల్లో విజేతలు

## ఉత్తమ జాతీయ నటీమణులుగా ఆలియాభట్-కృతిసనోన్ ఎంపిక

## 6 అవార్డులు సొంతం చేసుకున్న ఆర్ఆర్ఆర్:





ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: రాకేట్రీ, ఉత్తమ దర్శకుడు : నిఖిల్ మహాజన్, గోదావరి, సంపూర్ణ వినోదాన్ని అందించే ఉత్తమ ప్రజాదారణ పొందిన చిత్రం: ఆర్ఆర్ఆర్, నేషనల్ ఇంటిగ్రేషన్: ది కాశ్మీర్ ఫైల్స్‌కు ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా నర్గీస్‌దత్ అవార్డు, ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప), ఉత్తమ నటి: ఆలియాభట్, గంగూబాయ్ కతియావాడి మరియు కృతిసనన్ (మిమీ), ఉత్తమ సహాయనటుడు: పంకజ్ త్రిపాఠి, మిమీ, ఉత్తమ సహాయ నటి: పల్లవి జోషి (ది కాశ్మీర్ ఫైల్స్). ఉత్తమ చైల్డ్ ఆర్టిస్టు భవిన్ రాబారి, (ఛెల్లో షో), ఉత్తమ తొలి దర్శకుడిగా ఇందిరాగాంధీ అవార్డు: మెప్పడియాన్ (విష్ణుమోహన్), ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప), ఉత్తమ సంగీత దర్శకత్వం (నేపథ్య సంగీతం): ఎంఎం కీరవాణి (ఆర్ఆర్ఆర్), ఉత్తమ నేపథ్య గాయకుడు: కాలభైరవ (ఆర్ఆర్ఆర్), ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయా ఘోషల్( ఇరవిన్ విజల్), బెస్ట్ లిరిక్స్: చంద్రబోస్, కొండపాలం దమ్ డాండాం, ఉత్తమ కొరియోగ్రఫీ: ప్రేమ్‌రక్షిత్ (ఆర్ఆర్ఆర్), ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్: శ్రీనివాస్ మోహన్ (ఆర్ఆర్ఆర్), ఉత్తమ స్టంట్ కొరియోగ్రఫీ: ఆర్ఆర్ఆర్, ఉత్తమ తెలుగు చిత్రం: ఉప్పెనతోపాటు పలువిభాగాల్లో వివిధ భాషలకు చెందిన చిత్రాలు ఎంపికయ్యాయి. కాగా కోవిడ్-19 కారణంగా అవార్డుల వేడుకలు రెండేళ్లుగా ఆలస్యం అయ్యాయి. 2022 లో 68 జాతీయ అవార్డులు, క్యాలెండర్ ఇయర్ 2020లో విడుదలైన ఉత్తమ భారతీయ చిత్రాలను సత్కరించారు. తమిళ చిత్రం సూరరై పొట్రు ఉత్తమ చిత్రంగా అత్యున్నత బహుమతిని గెల్చుకుంది. అందరూ ఎదురుచూసిన ఉత్తమ నటుడు అవార్డును పుష్ప మూవీలో నటించిన అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు.. దీంతో ఆయనపై ఫ్యాన్స్‌తోపాటు ఆడియెన్స్ అందరూ కూడ సోషల్‌మీడియా మాధ్యమాల ద్వారా ప్రశంసలు కురిపిస్తున్నారు. దర్శకదీరుడు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో యంగ్‌టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోలుగా తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ సెన్సేషనల్ మూవీ ఆర్ఆర్ఆర్.. గత ఏడాది రిలీజై బాక్సాఫీసు వద్ద సంచలన విజయం అందుకోవటంతోపాటు నాటు నాటు సాంగ్‌తో ఏకంగా ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఈమూవీ తాజాగా 69వ జాతీయ అవార్డుల్లో భాగంగా మొత్తం 6 కేటగిరీల్లో అవార్డులను సొంతం చేసుకుంది.

## మా 'పుష్ప'కు జాతీయ అవార్డు గర్వంగా ఉంది

-మైత్రీమూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్



అల్లు అర్జున్‌గారికి జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రావటం ఆనం దంగా ఉందని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్‌యెర్నేని, వై.రవి శంకర్ సంతోషం వ్యక్తంచేశారు.. 69 ఏళ్లలో తొలిసారి ఒక తెలుగు హీరోకి జాతీయ అవార్డు రావటం, అందులోనూ మేం నిర్మించిన పుష్పచిత్రంతో ఈ అవార్డు రావటం చాలా గర్వంగా ఉంద న్నారు. ఇదొక చరిత్రగా నిలిచి పోతుందన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించి పుష్ప దిరైజ్, ఉప్పెన చిత్రాలు 2021 సంవత్సరానికి మూడు జాతీయ అవార్డులను కైవసం చేసుకుంది.. పుష్పలో నటనకు గానూ జాతీయ ఉత్తమ నటుడు అవార్డును ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు. జాతీయ అవార్డు అందుకున్న తొలి తెలుగు నటుడిగా ఆయన చరిత్ర సృష్టించారు. అలాగే పుష్ప చిత్రానికి సంగీతం అందించిన దేవిశ్రీ ప్రసాద్ ఉత్తమ సంగీత దర్శకుడిగా అవార్డు గెలుచుకున్నారు. అలాగే జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఉప్పెన చిత్రం అవార్డును కైవసం చేసుకుంది.

## సోనూసూద్ ప్రోత్సాహంతో పైలట్ అయ్యాడు..



సోనూసూద్ తన దాతృత్వంతో, సేవాగుణంతో నిజజీవితంలో హీరోగా పేరు తెచ్చుకున్నారు. ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపారు. కాగా పైలట్ కావాలనుకున్న ఒక సామాన్యుడి కలను సాకారం చేశారాయన.. ఆ వ్యక్తి పైలెట్‌గా ఏవియేషన్‌న అకాడమీలో గ్రౌండ్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్నారు. సోనూ సూద్ నాకు సహాయం చేశారు.. ఆయ స్ఫూర్తితోనే ఆయన ఫౌండేషన్‌కు అభ్యర్ధించిన వెంటనే నేను ఆర్థికసాయం పొందాను.. అని అతను వివరించాడు.. అతన్ని ఒక పైలెట్‌ను చేసింది.

## 'స్కంద' ప్రీరిలీజ్ థండర్ డేట్

బోయపాటి శ్రీను మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ఫ్యామిలీ ఆడియెన్స్‌ను మెప్పించటంలో దిట్ట.. ఇపుడు స్కంద కోసం ఎనర్జిటిక్, మాస్ ఉస్తాద్ రామ్ పోతినేనితో చేతులు కలిపారు. స్కంద మూవీ కోసం అన్‌బిలీవబుల్‌గా మాసన ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. రాపో డిఫరెంట్ షేడ్స్‌లో కన్పిస్తు న్నారు. పోస్టర్స్‌లో అల్ట్రా మాస్‌తో పాటు క్లాసన లుక్స్‌లోనూ అదరగొట్టారు. ఈసినిమా ప్రీరిలీజ్ థండర్ ఆగస్టు 26న విడుదల కానుంది.. పోస్టర్‌లో రామ్, శ్రీలీల బ్యూటిఫుల్



కెమిస్ట్రీ పంచుకున్నారు. రామ్ పంచెకట్టులో కన్పించారు, శ్రీలీల హాఫ్‌శారీలో హోమ్లీగా ఉంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తోశ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్ సౌత్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న విడుదల కాబోతోంది.





## మళ్లీ ఇంట్రడ్యూస్ అవుతున్నా:

కార్తికేయ గుమ్మకొండ, నేహాశెట్టి జంటగా నటించిన చిత్రం బెదరులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.యువరాజ్ సమర్పణలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించారు. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శుక్రవారం ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో కార్తికేయ మాట్లాడుతూ, ఈచిత్రంలో మరోసారి ఇంట్రడ్యూస్ అవుతున్నానని అన్నారు. ఈ కథను ఆడియెన్స్ వందశాతం ఎంజాయ్ చేస్తారని,





ఆలోచిస్తారని అన్పించింది.. జీవితంపై క్లాక్స్‌కు ఉన్న క్లారిటీ సినిమాలో కన్పిస్తుందన్నారు. ప్రతిసినిమాకు కష్టపడుతున్నానని, ఈసినిమాకు రిలాక్స్ కావచ్చని అన్నారు. నిజాయితీగా ఓ కొత్త సినిమా తీశామనానరు. దీన్ని ప్రేక్షకులు సపోర్ట్‌చేస్తే ఇలాంటి ప్రయోగాలు చేయటానికి మరింత ఉత్సాహం వస్తుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు క్లాక్స్, బింబిసార దర్శకుడు వశిష్ట మల్లిడి, హీరోయిన్ నేహాశెట్టి, చిత్ర నిర్మాత బెన్నీ ముప్పానేని, కలర్‌ఫొటో దర్శకుడు సందీప్‌రాజ్, బేబీ దర్శకుడు సాయి రాజేష్, కార్తీక్ దండు, ఎల్బీ శ్రీరామ్, నటుడు అజయ్ ఘోష్ తదితరులు మాట్లాడారు.

## 'చీటర్' ఫస్ట్‌లుక్ రిలీజ్



యస్ ఆర్ఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి నిర్మాతగా, బర్ల నారాయణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం చీటర్.. ఈసినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని సెప్టెంబర్ 22న విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా ఈచిత్రం మొదటి ప్రచార చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన ఆవిష్కరించారు. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. దర్శకుడు నారాయణ మాట్లాడుతూ, యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందించినట్టు తెలిపారు. నిర్మాత శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మేం అనుకున్నట్టు సినిమా వచ్చిందన్నారు. మా డైరెక్టర్ అనుకున్నదానికంటే బాగా కష్టపడి పనిచేశారన్నారు. ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. సెప్టెంబర్ 22న థియేటర్లలో ఈచిత్రం విడుదల కానుందని అన్నారు. రేఖా నిరోషా, చంద్రకాంత్ దత్త, నరేందర్ నటించారని తెలిపారు.

## సైకలాజికల్ థ్రిల్లర్ 'స్పార్క్ లైఫ్'



యంగ్ హీరో విక్రాంత్ హీరోగా నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ స్పార్క్ లైఫ్... మెహరీన్ ఫిర్జాదా, రుక్సర్ థిల్లాన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. విక్రాంత్ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఆయనే డైరెక్టు చేయటం విశేషం.. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈసినిమాకు హృదయం ఫేమ్ హేషం అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. మలయాళ విల క్షణ నటుడు సోమ సుందరం విలన్‌గా నటించారు. షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈ భారీ పాన్ ఇండియా మూవీని వరల్డ్ వైడ్‌గా నవంబర్ 17న రిలీజ్ చేయనున్నారు. నాజర్, సుహాసిని మణిరత్నం, వెన్నెల కిశోర్, బ్రహ్మాజీ తదితరులు నటిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈసినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఆహారంలో నాణ్యత ప్రమాణాలకు



# ఫుడ్ సేఫ్టీ పర్యవేక్షణ తప్పనిసరి

## సంస్థ సి ఇ ఒ కమలవర్ధనరావు

**తిరుపతిరూరల్, ఆగస్టు24 ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన ఆహార నాణ్యత ప్రమాణాలను అమలు చేసి, ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ఫుడ్ సెఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) ఫుడ్ సెఫ్టీ శాఖల అధికారులపై ఉందని ఎఫ్ఎస్ఎస్ఎఐ సి.ఈ.ఓ కమలవర్ధనరావు అన్నారు. గురువారం తాజ్ హోటల్లో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ పెఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన 41వ సెంట్రల్ అడ్వజరీ కమిటీ (సిఎసి) సమావేశంలో ఎఫ్ఎస్ఎస్ఎఐ సి.ఈ.ఓ కమలవర్ధనరావు మాట్లాడుతూ ప్రపంచ పటంలో భారతదేశ ప్రతిష్టను అత్యున్నతస్థాయికి పెంచిన చంద్రయాన్-3 విజయాన్ని కొనియాడుతూ చందమామ దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన ఇస్రో చైర్మెన్, సిబ్బందికి, దేశంలో వివిధ రంగాలను పురోగతివైపు నడిపిస్తున్న భారతదేశ ఖ్యాతి ఇనుమడింపజేసే కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రపంచ దేశాలకు దిక్సూచిగా నిలిచిన ప్రధాని నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఆహార భద్రతను అమలు చేయడం అని, ఈ సెంట్రల్ అడ్వజరీ కమిటీలో దాదాపు 60మంది ప్రతినిధులు ఉంటారని, ఎఫ్ఎస్ఎస్ఎఐ, సిఎసి సమావేశాల నుండి సూచనలు, అభిప్రాయాలను తీసుకుని, ఆహార భద్రతా చట్టం 2006 నియమాలు, నిబంధనలలో నిరంతర ప్రాతిపదికన మార్పులను చేస్తూ ఆహారంలో నాణ్యత ప్రమాణాలు అమలైయ్యేల పర్యవేక్షించడం జరుగుతుం దన్నారు. 21 సైంటిపిక్ ప్యానల్స్ ఏర్పాటుతో సుమారు 200 మంది శాస్త్రవేత్తలు, మనిషి తీసుకునే మందులు కాకుండా ఇతర ఆహార పదార్ధాల ప్రమాణాలను స్టాండరైజ్ చేసి, నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించి వాటిని చట్ట పరిధిలో నియంత్రించి, పర్యవేక్షించి ప్రజల ఆరోగ్యాన్ని ఫుడ్ సెఫ్టీ అధికారుల బాధ్యత అన్నారు. దేశంలో ఫుడ్ సెఫ్టీ కమిషనర్ల పరిధిలో తినుబంధారాలు, ఆహార పదార్ధాలు తయారు చేసే, విక్రయించే ఆపరేటర్లు, ఏజన్సీలు దేశ వ్యాప్తంగా సుమారు 72 నుండి 75 లక్షల ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు, కేంద్ర, రాష్ట్రాలలో లైసెన్స్‌లు పొంది, రిజిష్టర్ చేసుకుని ఉన్నారని తెలిపారు. అలాగే 5స్టార్ హోటల్స్ నుండి చిన్నస్థాయి దుకాణాలలో ఆహార పదార్ధాల తయారీ, నిల్వ, సరఫరా అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, నాణ్యతా ప్రమాణాలు అమలయ్యేలా ఫుడ్ సెఫ్టీ కమిషనర్లు చూడాలన్నారు. ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం జూన్ 7న న్యూడిల్లీలో సైంటిఫిక్ ఇన్‌స్టిట్యూట్‌ల ప్రతినిధులతో ఫుడ్ సెఫ్టీ ప్రతినిధులతో, అధికారులతో ఫలవంతమైన సమీక్షా సమావేశం నిర్వహించి ఆహార పదార్ధాల నాణ్యత ప్రమాణాలు, ఎఫ్ ఓ పి ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ రకాల ఆహార పదార్ధాలకు నాణ్యతా ప్రమాణాలు నిర్ధారించే దిశలో జనవరిలో బాస్మతి బియ్యం ప్రమాణాలను నిర్ధారించడం జరిగిందన్నారు. 2023ను అంతర్జాతీయ మిల్లెట్ (చిరు ధాన్యాలు) పెద్దఎత్తున ప్రోత్సహించడం జరిగిందని, ప్రపంచంలోనే మన దేశం మిల్లెట్స్ ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉందన్నారు. 14 రకాల చిరుధాన్యాల నాణ్యతా ప్రమాణాలను స్టాండరైజ్ చేసి ఈ-బుక్‌లెట్‌ను ప్రధాని విడుదల చేయడం జరిగిందన్నారు. మిల్లెట్స్ ఉత్పత్తిలో మన దేశంలో 14.5 మిలియన్ టన్నులు ఉందన్నారు. సైంటిఫిక్ ఫ్యానెల్ కమిటీ ఆధ్వర్యంలో ఆహార పదార్ధాల నాణ్యత ప్రమాణాలను నిర్ధారించడం కొరకు పంపిన ప్రతిపాదనలను ఎఫ్ఎస్ఎస్ఎఐ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పలు సమీక్షించి, ప్రజాస్వామ్యబద్ధంగా నాణ్యత ప్రమాణాలను నిర్ధారించడం జరుగుతుందన్నారు. న్యూట్రాసిటికల్‌ను కూడా నిరంతర పర్యవేక్షణతో ప్రమాణాలను నిర్ధారణ చేసి ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే ప్రోబయోటిక్, ప్రీ బయోటిక్, సప్లిమెంట్ పదార్ధాలను నిర్ధారించడం జరుగుతుందన్నారు. కల్తీ, నాణ్యత లేని ఆహార పదార్ధాల తయారీ, నిల్వ, విక్రయంపై కూడా ఫిర్యాదులు అందుతున్నాయని, వీటిపై చర్యలు తీసుకోవాల్సి బాధ్యత ఫుడ్ సెఫ్టీ అధికారులపై ఉందన్నారు. గణాంకాల మేరకు గర్భవతులలో 45 నుండి 47 శాతం ఎనీమియా ఉందని, దీనిని అధిగమించేందుకు, ఈ మధ్యకాలంలో పేదలకు పంపిణి చేసే పి.డి.ఎస్. రైస్‌ను ఫోర్టిఫైడ్ రైస్‌గా, ఐరన్ పోలిక్ యాసిడ్ సప్లిమెంట్‌తో కలిపి గర్భవతులకు, పాఠశాల విద్యార్ధులకు అందించటానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్ధులలో రక్తహీనత, మాల్ న్యూట్రీషన్‌ను నియంత్రించటానికి చర్యలు చేపడుతూ నాణ్యత ప్రమాణాలు నిర్ధారించడం జరిగిందని తెలిపారు. పంట పోలాల్లో పురుగు మందులు వాడకం తగ్గించాలన్నారు. తిరుమలలోప్రసాదం, అన్న ప్రసాదం, అన్నదానంలో వాడే బియ్యం, నెయ్యి, నూనె, ఇతర పదార్ధాలు సేంద్రీయ ఉత్పత్తులను వాడుతున్నామని టిటిడి ఇవో తెలువగా సంతోషించదగ్గ విషయమన్నారు. తిరుమల, తిరుపతిలో ఒక శాశ్వత ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు, సిబ్బందికి శిక్షణ ఉంటే బాగుంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో (ఐఆర్ఎస్) ఎఫ్ఎస్ఎస్ఎఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇనోషి శర్మ, క్వాలిటీ అండ్ అస్యూరెన్స్ విభాగం సలహాదారు సత్యన్‌కుమార్ పాండా, వివిధ రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ఫుడ్ సేఫ్టీ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు24,ప్రబాతవార్త** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లను గురువారంనాడు ఏపి ఉపముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కుటుంబ సమేతంగా మల్లన్న దర్శనార్థమై శ్రీశైలం ఆలయం వద్దకు చేరుకునా న్రు.వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్దంగా ఆలయ కార్యనిర్వహణాదికారి,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వచనాలు వల్లించి తీర్ద ప్రసాదాలు అందించారు. తదుపరి ఆలయ ఈఓ లవన్న శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు. శ్రీశైలక్షేత్రం భూమండలానికి నాబిస్థానం:-శ్రీశైలక్షేత్రం భూమండలానికి నాబిస్థానం అని ఏపి ఉపముఖ్యమంత్రి,దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పునర్ధుఘ్గాటించారు.ఈక్రమంలో ఆయన గురువారంనాడు శ్రీశైలం మల్లన్న దర్శనానంతరం భ్రమరాంబా అతిది గృహం నందు విలేఖర్లతో మాట్లడారు.శ్రీశైలక్షేత్ర పరిశోదన మండలిని ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాల నుండి ప్రముఖులను,శాస్త్రజ్ఞునులను పిలవడం జరిగిందని తెలిపారు.మొదటి సమావేశం నిర వ్రహించడం జరిగిందని అన్నారు.శ్రీశైలక్షేత్ర పరిశోదన మండలిపైన సమావేశం నిర్వహించడం జరిగిందని వివరించారు.శ్రీశైలం



కొట్టు సత్యనారాయణ దంపతులకు చిత్రపటాన్ని భహుకరిస్తున్న ఇఒ లవన్న

ఆలయం చుట్టు నిర్మించిన శిల్పా ప్రాకారం పౌరానికంగా,చారిత్రాత్మకంగా ఎంతో విలువైనది,అరుదైనది అ శిల్పాలను విడియే గ్రఫీ,పోటోగ్రఫీ ద్వారా వ్యాక్యనంలో సిద్దం చేయటం ఆ శిల్పాకళల యొక్క పుస_్తకరూపంగా ముద్రించి భక్తులకు,ఈ తరంవారికి అందిచడం అన్నది ప్రదాన అంశం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం ఈఓ ఎస్.లవన్న పాల్గోన్నారు.

# ఆర్థిక సంఘం నిధులతో నాణ్యతలేని రోడ్లు

## జగ్గయ్యపేట మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులపై తక్షణ చర్యకు విజిలెన్స్ ఆదేశం





**జగ్గయ్యపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త** : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు కలసి నాణ్యతలేని రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేశారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపిన విజిలెన్స్ అధికారులు తదుకు నిధులు దుర్వినియోగం చేశారని, నాణ్యత లేకుండా, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యం చేశారని ముగ్గురు ఇంజనీరింగ్ అధికారులు ఇరువురు కాంట్రాక్టర్లపై చర్యలకు ఆదేశాలు జారీచేశారు. మున్సిపల్ నూతన పాలకవర్గం అధికారంలోకి వచ్చిన కొత్తలో పర్యవేక్షణ లోపిస్తూ జరిగిన పనుల్లోని లోపాలు వెలుగులోకి వచ్చాయి. సేకరించిన సమాచారం ప్రకారం 2022 జనవరి నెలలో 14వ ఆర్థిక సంఘం నిధులు దాదాపు రూ.1.20 కోట్లతో జగ్గయ్యపేట పట్టణంలో పలు అభివృద్ధి పరమైన నిర్మాణ పనులు నిర్వహించారు. అయితే ఏమాత్రం నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాసిరకం రోడ్లు వేశారని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు అందటంతో ధనంబోడు వద్ద జరిగిన పనులపై అధికారులు విచారణ జరిపారు. రూల్ 24 ఆర్/డబ్ల్యూ ఏపిసిఎస్ (సిసి అండ్ ఏ) అగైనెస్ట్ సెర్వింగ్ అఫీషియల్స్ కింద మున్సిపల్ ఏఇ డి హనుమంతరావు, డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు, విజయవాడ పబ్లిక్ హెల్త్ ఇఇ డి భూషణంలపై తగిన చర్యలు తీసుకోవాలని తాడేపల్లి చీఫ్ ఇంజనీర్ వారికి విజిలెన్స్ అధికారులు దర్యాప్తు నివేదిక పంపారు. తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని అలాగే పనులు చేసిన ఏజెన్సీ నుండి రూ.58,95,102లు రికవరీ చెయ్యాలని నివేదికలో పేర్కొన్నారు. ఏజెన్సీకి సంబంధించిన కె శ్రీహరి, ఏ రమేష్‌ల నుండి రికవరీ చెయ్యాలని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వై శ్రీలక్ష్మి పబ్లిక్‌హెల్త్ చీఫ్ ఇంజనీర్‌కు 187 పేజీల దర్యాప్తు, నిర్ధారణల నివేదికను జారీచేశారు.

# చిన్నారిపై అత్యాచారం నిందితుడు పరార్

**వరికుంటపాడు(నెల్లూరు),ఆగస్ట్24,ప్రభాతవార్త:** అభం శుభం తెలియని ఆరేళ్ళ చిన్నారిపై ఓదుర్మార్గుడు అత్యాచారం చేసిన సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వరి కుంటపాడు మండలకేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కావలి డి.ఎస్.పి వెంకట రమణ తెలిపిన వివరాలమేరకు.. మండల కేంద్రమైన ఎస్.టి కాలనీలో ఆరేళ్ల చిన్నారిపై అదేకాలనీలో నివాసముంటున్న పాపకు పెద నాన్న వరుసయ్యే సవరం మాల్యాద్రి తిను బండారాలు కొనిస్తానంటూ మాయమాటలు చెప్పి చిన్నారినితీసుకొని ఊరిచివరవద్దనున్న కల్లు దుకా ణంలో కల్లు సేవించి అక్కడనుండి కనియంపాడు రోడ్‌లోకి పాపను తీసుకువెళ్ళి అఘాయిత్యానికి పాల్పడ్డాడని తెలిపాడు. పాపకోసం వెతికి తల్లికి కనియంపాడు రోడ్‌వద్ద ఏడుస్తూ వస్తున్నపాప తనసైగలతో జరిగిన విషయాన్ని తల్లికి తెలియజేసింది. నిందితుడ్ని తల్లి నిలదీయడంతో అక్కడనుండి పరార య్యాడు. తల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది. కావలి డి.ఎస్.పి ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. చిన్నారిని వైద్యపరీక్షలకోసం ఆత్మ కూరు ప్రభుత్వాసుపత్రికి తరలించామని నింది తుడ్ని త్వరలో పట్టుకుంటామని ఆయన తెలిపారు.

# 26న కోటి వృక్షార్చన జయప్రదం చేయండి

## చిలుకూరు ఫారెస్టు బ్లాక్- మంచిరేవులలో ఫారెస్టు ట్రెక్ పార్కును ప్రారంభించి, మొక్కలు నాటనున్న సిఎం కెసిఆర్: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ముగింపు సంద ర్భంగా ఈనెల 26న నిర్వహించే కోటి వృక్షార్చన ఒక రోజు ఒక కోటి మొక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అటవీ, పర్యా వరణ, న్యాయ, దేవా దా య శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపు నిచ్చారు. రాష్ట్ర వ్యా ప్తంగా ఈ కార్య క్రమాన్ని పండగ వాతా వరణంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని కార్యచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా చూడాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అన్ని వర్గాల ప్రజల కోటి వృక్షార్చనలో పాల్గొని మొక్కలు నాటాలన్నారు. విద్యా సంస్థలు, యువతను భాగస్వాములను చేయాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. కోటి వృక్షార్చన సందర్భంగా రంగారెడ్డి జిల్లా చిలుకూరు ఫారెస్టు బ్లాక్ పరిధిలోని మంచిరేవుల ఫారెస్ట్ ట్రెక్ పార్కును సిఎం కెసిఆర్ ప్రారంభించి మొక్కలు నాటుతారని మంత్రి తెలిపారు. ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ 360 ఎకరాల విస్తీర్ణంలో ఈపార్కును అభివృద్ధి చేసిందన్నారు. అర్బన్ లంగ్ స్పేస్‌లో భాగంగా మాన సిక ఉల్లాసం, ఆహ్లాదక రమైన వాతావరణం అం దించేందుకు సరికొత్త థీమ్ తో అభివృద్ధి చేసి ఈ పా ర్కు గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్, గండిపేట, కోకాపేట, మంచిరేవుల పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగర అకాశహర్మాలను వీక్షించేలా ఏర్పాటు చేసిన వాచ్‌టవర్ ఈ పార్కులో అదనపు ఆకర్షణగా నిలువ నుం దన్నారు. ఈ పార్కులో గజీబో, వాకింగ్‌ట్రాక్, ట్రెక్కింగ్, రాక్ పేయింటింగ్ తదితర సౌకర్యాలు కల్పించామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన హారితహారం కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు.

# పాత్రికేయుడు ఎంఎఖాజాకు జాతీయ పురస్కారం

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్త ప్రతినిధి:**ఇండియన్ న్యూస్ పేపర్సు అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఒక దిన పత్రికకు చెందిన ఎంఎ ఖాజాకు జాతీయ స్థాయి ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని అందించింది.నందిగామకు చెందిన ఎంఎఖాజా వార్త దినపత్రికలో పాత్రికేయుని జీవితాన్ని ప్రారం భిం చారు. వ్యక్తిగత కారణాలతో పాత్రికేయ వృత్తిగా దూరంగా ఉన్న ఖాజా ఇటీవల తిరిగి యాక్టివ్ అయ్యారు. గ్రామీణ విలేకరిగా మంచి గుర్తింపు పొందారు. ప్రస్తుతం విజయవాడ దిన పత్రికలో స్టాఫ్ రిపోర్టరుగా పనిచేసారు.గ్రామీణ జీవచిత్రంపై ఆయన బహు కథనాలు రాసి గుర్తింపు పొందారు, ఆయన



ఖాజాను సన్మానిస్తున్న ఎంపి కేశినేని నాని

ప్రతిభకు ఇండియన్ న్యూస్ పేపర్సు అసోసియేషన్ జాతీయ స్థాయిలో పాత్రికేయునిగా అవార్డును ప్రకటించింది.విజయవాడ కేశినేని భవనంలో ఎంపీ కేశినేని నాని ఖాజాను ఘనంగా సత్కరించారు.పలువురు సామాజిక వేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తొలగించిన ప్రతి ఓటును పరిశీలించాలి

## మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్

**జగ్గయ్యపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో తొలగించిన ప్రతి ఓటును పరిశీలించాలని అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయని, ఓటును తొలగించే ముందు ముగ్గురు సభ్యుల కమిటీ పరిశీలించాలని, అభ్యంతరం తెలిపిన ప్రతి ఓటును పరిశీలించాల్సిందేనని మాజీ ఎంఎల్‌సి, సెంట్రల్ టిడిపి సీనియర్ నాయకులు తొండెపు దశరధ జనార్ధన్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో మీడియాకు ఈమేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదలచేస్తూ ఓటు తొలగించాలంటే ఓటరు అనుమతి తప్పనిసరి అని, ఓటరు సంతృప్తి చెందితేనే ఓటును తొలగించాలని, విచ్చల విడిగా ఓట్లు తొలగిస్తే అధికారులే బాధ్యులు అవుతారని హెచ్చరించారు. తహసీల్ధార్లు కూడా కమిటీలో ఉన్నందున వారు కూడా బాధ్యులవుతారని, తప్పుడు సమాచారమిస్తే వాళ్ళపై కేసులు పెట్టాలని ఎన్నికల సంఘం నిర్దేశించిందని తెలిపారు. ఓటు ఎక్కడ ఉండాలనేది ఓటరు నిర్ణయించుకుంటారని, ఉరకొండ వ్యవహారంలో ఇద్దరి సస్పెన్షన్ ప్రారంభం మాత్రమేనని తదుపరి విచారణ ప్రారంభించాలని కూడా ఎన్నికల సంఘం ఆదేశించిందని వివరించారు.

# ముదిరాజ్‌లను మోసం చేసిన బిఆర్ఎస్

## టిక్కెట్లు ఇచ్చే పార్టీకే మద్దతిచ్చి గెలుపిస్తాం

### తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 24,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ముది రాజ్‌లను పథకం ప్రకారం అన్నివిధాల అనగదొక్కుతుతూ మోసం చేస్తుందని దీన్ని రాష్ట్రంలోని ముదిరాజ్ సమాజ మంతా గమనించాలని ఏపార్టీఅయితే ముదిరాజ్‌లకు సీట్లు ఇస్తుందో ఆపార్టీకి మద్దతిచ్చి గెలిపించుకుంటామని తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పొల్కం లక్ష్మీనారాయణ ముదిరాజ్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ కన్వీనర్ జగన్మోమన్‌రావు వైస్ చైర్మన్ సుధాకర్ ముదిరాజ్‌లతో కలిసి మాట్లాడారు. ఇటీవల సిఎం కెసిఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో ముదిజ్‌లకు అవకాశం కల్పించకపోవడం యావత్ ముదిరాజ్ సమాజాన్ని విస్మయానికి గురి చేసిం దన్నారు. బిఆర్ఎస్‌లో కావాలనే ఉద్యమ సమయంలో ఉన్నవారిని పక్కకు పెట్టి పక్షపాత దోరణి అవలంభిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ముదిరాజ్ లందరూ బిఆర్ఎస్‌పై ఆవేశంతోఉన్నారని సిఎం కెసిఆర్ పునరాలోచించి రాజేంద్ర నగర్, మల్కాజ్‌గిరి, జనగాం స్థానాలను ముదిరాజ్‌లకు కేటాయించాలన్నారు. ఒకవేళ ముదిరాజ్‌ల డిమాండ్లను పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అలాగే బిజెపి, కాంగ్రెస్, బిఎస్‌పి పార్టీలు ఆయా పార్టీల్లోని ముదిరాజ్‌లకు తమ జనాభా దామాషా ప్రకారం సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో జేఏసీ ప్రతినిధులు శ్రీనివాస్, సదానంద్, నీరజ, నర్సింహా పాల్గొన్నారు.

# వినుకొండ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడుపై సిఎంకు వర్ల రామయ్య ఫిర్యాదు

అమరావతి, ఆగస్టు 24, ప్రభాతవార్త ప్రతినిధి: పల్నాడు జిల్లా వినుకొండలో దళితులకు చెందిన అసైన్డ్‌భూములను బలవంతంగా ఆక్రమించుకున్నారని, 175 ఎకరాల అసైన్డ్ భూములను ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దళితుల నుంచి బలవంతంగా లాక్కున్నారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఫిర్యాదుచేశారు..వినుకొండలో బ్రాహ్మణపల్లిలో వత్సా ఫుడ్ పార్క్ నిర్మించేందుకు దళితుల భూములను ఆక్రమించుకున్నారని విమర్శించారు.. జరిగిన అన్యాయంపై పేదదళితులు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు.. పోలీసులు, రెవెన్యూ అధికారులు న్యాయంచేయకపోగా, ఎమ్మెల్యేకు సహకరించారని అన్నారు.. న్యాయం కోసం దళితులకు చివరకు గౌరవ హైకోర్టును ఆశ్రయించారని, అసైన్డ్ భూముల ఆక్రమణపై సమగ్ర విచారణ చేసిన మూడు నెలల్లో నివేదిక సమర్పించాలని గౌరవ హైకోర్టు విచారణ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. కాగా మీ పార్టీ ఎమ్మెల్యే అయిన బొల్లా బ్రహ్మనాయుడు దళితుల భూములను ఆక్రమించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. బ్రహ్మనాయుడు ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం శిక్షర్హుడని, కావున బొల్లా బ్రహ్మనాయుడిపై వెంటనే క్రమశిక్షణా చర్యలు తీసుకుని ఎమ్మెల్యే పదవి నుంచి బర్తరఫ్ చేయండి..అని కోరారు. అణగారిన వర్గాల పట్ల చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు.

# ఈ యేడాది కొత్తగా 17 బిసి గురుకుల డిగ్రీ కాలేజీలు

## వికారాబాద్ కాలేజీలో ఫైన్ ఆర్ట్స్, బిఎ (ఆనర్స్)

### బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి మల్లయ్య భట్టు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ ఏడాది నుంచి కొత్తగా 17 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలను ప్రారంభిస్తున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు తెలిపారు. రాష్ట్రంలోని పేద వర్గాల వారికి ఉన్నత విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 17 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలను ఈ విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి రానున్నాయని మల్లయ్య భట్టు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసిన 17 కాలేజీల్లో వికారాబాద్‌లోని కాలేజీలో ఫైన్ ఆర్ట్స్ కోర్సును అందులో ఫిల్మ్ అండ్ మీడియా, యానిమేషన్ అండ్ విఎఫ్ఎక్స్, ఫోటోగ్రఫీ అండ్ డిజిటల్ ఇమేజింగ్ కోరుసలతోపాటు బీఏ (హానర్స్)ను అందించనున్నట్టు చెప్పారు. సంగారెడ్డి కాలేజీలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సును ప్రారంభించనున్నట్టు తెలిపారు. మిగిలిన కాలేజీల్లో బీఎస్సీ, బీకామ్, బీఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులు తాను ఎంచుకున్న కాఏలజీకి నేరుగా వెళ్లి డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాకు ఒక కాలేజీ ప్రకారం ఇప్పటి వరకు ఉన్న 16 కాలేజీలకు అదనంగా 17 కాలేజీలను రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు చొరవ తీసుకొని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

అలాగే కాలేజీలు ఏర్పాటులో కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశంకు ధన్యవాదాలు తెలిపారు. 33 కాలేజీల్లో రెండు కాలేజీలు సంగారెడ్డి, వికారాబాద్‌లోని కాలేజీల్లో కో-ఎడ్యుకేషన్ కాగా.. మహిళా కాలేజీలను గద్వాల, బాన్సువాడా, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, ములుగు, మహబూబాద్, సూర్యాపేటలో ఏర్పాటు చేసినట్టు మల్లయ్య భట్టు తెలిపారు. అలాగే బాలుర కాలేజీలు నారాయణపేట, నాగర్‌కర్నూల్, మంచిర్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, భువనగిరిలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

# ఎన్నికల బరి నుంచి జానారెడ్డి నిష్క్రమణ

## వారసత్వ అవకాశం చిన్నకుమారుడికి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజకీయ ఉద్దండుడు జానారెడ్డి ఎన్నికల బరి నుంచి నిష్క్ర మించారు. 2023 సంవత్సరం చివరలో తెలంగాణ శాసనసభ ఎన్నికలు జరుగుతు న్నాయి. తెలంగాణ శాసనసభలో అడుగు పెట్టాలనే ఔత్సాహికుల నుంచి ఆగస్టు 18 నుంచి దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది. జానారెడ్డి దరఖాస్తు చేసుకోలేదు. నాగార్జున సాగర్ నుంచి పోటీచేయడానికి చిన్నకుమారుడు జైవీర్‌రెడ్డికి ఇచ్చినారు.

# బిజెపి శ్రేణులపై దాడులకు పాల్పడటం దారుణం

## సర్కారు వైఫల్యాలు, మోసపూరిత పాలనపై పోరాటం చేస్తూనే ఉంటాం: మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్





గురువారం బిజెపి రాష్ట్రష కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** తెలంగాణలో బిఆర్ఎస్ సర్కారు వైఫల్యాలపై, మోసపూరిత పాలనపై పోరాటం చేస్తున్న బిజెపి శ్రేణులపై దాడులకు, లాఠీచార్జిలకు పాల్పడుతూ అణచివేయాలని చూస్తుందని బిజెపి సీనియర్ నేత, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్దంగా నాయకులు, కార్యకర్తలు చేస్తున్న పోరాటాలను అణచివేయాలని చూడటం దుర్మాగర చర్యే అన్నారు. కార్యకర్తలు తలుచుకుంటే మీకంటే ఎక్కువ హింసాయుత రాజకీయాలు చేయగలరన్నారు. ప ఓలీసులు, బిఆర్ఎస్ నాయకులను, ఎమ్మెల్యేలకు ఉద్యోగులు కాదు, వారి బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీలకు తొత్తులుగా వ్యవహరించబద్దని, లేకపోతే మిలియన్ మార్చ్ తరహాలో ప్రగతి భవన్ ముట్టడిస్తామన్నారు.

బిఆర్ఎస్ 115 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి సాహసోపేతమైన చర్యగా చెప్పుకుంటుందన్నారు. అయితే బిఆర్ఎస్ నేతలవి మేకపోతు గాంభీర్యమే అన్నారు. అవినీతి ఆరోపణలు ఉన్న ఎమ్మెల్యేలకే మళ్లీ టికెట్ కేటాయించడం వెనుక ఉద్దేశ్యం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా రాజకీయ వెట్టిచాకిరికి అలవాటుపడి ఉన్నారు. వారంతా ముఖ్యమంత్రి కోసం పడిగాపులు కాయడానికి అలవాటు పడ్డారన్నారు. బాధరను కూడా ఆనందించే జబ్బు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆనకొండలా అవినీతి సొమ్ముతో ఒక్కో చిన్న రాష్ట్రానికి పెట్టుబడి పెట్టే అంతా సంపాదించారన్నారు. వారిని తొలగిస్తే కొత్త అభ్యర్థిని ఓడిస్తారని కెసిఆర్‌కు భయం పట్టుకుందన్నారు.

ప్రపంచంలోనే నెంబర్ 1 బినామీ పొలిటిషన్ కెసిఆర్ అన్నారు. లక్షకోట్ల ధనమున్న ఆయనే ఓటమి భయంతోనే రెండు చోట్ల పోటీకి దిగుతున్నారన్నారు. బిసి వ్యతిరేకి కెసిఆర్ అని, బిసి అభ్యర్తులకు టికెట్లు కేటాయించకుండా దుర్మార్గ వైఖరితో వ్యవహరిస్తున్నా డన్నారు. తెలంగాణలో కోటి 60లక్షల మేర ఓటర్లు ఉన్న బిసి సామాజిక వర్గం ఆలోచించుకోవాలి. బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలి. తొలి బిసి ప్రధానిని చేసింది బిజెపి పార్టీనే 29 కేంద్రమంత్రులను చేసింది బిజెపినే అన్నారు. బిసిలకు న్యాయం చేసేది నరేంద్రమోడి ప్రభుత్వమే రూ.13వేల కోట్ల రూపాయలతో విశ్వకర్మ యోజనను ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బిసిలకు స్వర్ణయుగం వస్తుందన్నారు.

# మంత్రి నాగార్జునపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఆనంద్‌బాబు ఫిర్యాదు

**అమరావతి, ఆగస్టు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రి మేరుగ నాగార్జున ఈనెల 23న ఎమ్డీఒ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా పార్టీ సమావేశం ఏర్పాటుచేశారని, సమావేశంలో వైకాపా కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ 4వేల ఫామ్7 అప్లికేషన్స్ పెట్టి ప్రత్యర్థుల ఓట్లను తొలగించాలని చెప్పారని, మాజీ మంత్రి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.. ఇంటింటి ఓట్ల సర్వే సమయంలో ఇళ్లలో లేని వారి ఓట్లు తొలగించాలని సైతం చెప్పారన్నారు.. వైకాపా కార్య కర్తలను రెచ్చగొట్టి ప్రత్యర్థుల ఓట్లు తొలగించాలని చూడటం దుర్మార్గం అని పేర్కొన్నారు. ఇది ఎన్నికల సంఘం ఆదేశాలకు, నిబంధనలకు పూర్తి విరుద్ధం అని పేర్కొన్నారు. ఓటర్ల అర్హతలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలు చాలా స్పష్టంగా ఉన్నాయన్నారు.

ప్రభుత్వ కార్యా లయాన్ని పార్టీ సమావేశానికి వాడుకుని ఓట్లు తొలగించాలని కార్యకర్తలను రెచ్చగొట్టటం చట్ట విరుద్ధంగా ఉందని,

దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఫిడే చెస్‌ఛాంపియన్‌గా కార్ల్‌సన్



**బాకు(అజర్‌బైజాన్):** ఫిడే చెస్ ప్రపంచకప్ ఛాంపియన్‌గా ప్రపంచనంబర్‌వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ నిలిచాడు. భారత యువ ఆటగాడు ప్రజ్ఞానంద చివరిలోఒత్తిడికి గురికావడంతో విజేతగా రాణించలేకపోయాడు. టైబ్రేక్‌కువెళ్లిన ఫైనల్‌లో కార్ల్‌సన్ దూకుడు చూపించాడు. తొలి రెండుమొదటి మ్యాచ్‌లోనే విజయం సాధించిన కార్ల్‌సన్ రెండోమ్యాచ్‌లోప్రజ్ఞానందకు అవకాశం ఇవ్వలేదు. దీనితోడ్రాకు ఇద్దరూ అంగీకరించారు. ప్రపంచ ఛాంపియన్‌గా నిలవాలని భావించినప్రజ్ఞానంద రన్నరప్‌గా వెనుదిరిగాడు. విజేతగా నిలిచిన కార్ల్‌సన్‌కు రూ.91 లక్షలు, రన్నరప్ ప్రజ్ఞానంద రూ.66 లక్షల ప్రైజ్‌మనీని సొంతంచేసుకుంటారు. కార్ల్‌సన్‌కి ఇదే తొలి వరల్డ్‌కప్ కావడం గమనార్హం. ఫైనల్‌మ్యాచ్ మొత్తం చివరివరకూ ఉత్కంఠగానే సాగింది. తొలుత తెల్లపావులతో పాడిన ప్రజ్ఞానంద ఆరంభంలో కార్ల్‌సన్‌ను ఒత్తిడికిగురిచేసాడు. అయితే సమయం ముగిసేకొద్దీ కార్ల్‌సన్ తన సీనియారిటీని చూపించాడు. దీనితో ఇదే రౌండ్‌లోరెండోమ్యాచ్‌లో విజయం సాధించి ప్రజ్ఞానంద పుంజుకోవాల్సిన అవసరం వచ్చింది. ఇక రెండోగేమ్‌లో కార్ల్‌సన్ తెల్లపావులు, జ్ఞానంద నల్లపావులతో బరిలోకి దిగారు. అంతకుముందు కార్ల్‌సన్, ప్రజ్ఞానంద మధ్య ఫైనల్‌లో రెండు క్లాసికల్‌గేమ్‌లు డ్రాగా ముగియడంతో టైబ్రేక్లఓభాగంగా ఈరోజు ర్యాపిడ్‌రౌండ్ నిర్వహించారు. తొలిగేమ్ కార్ల్‌సన్ విజేతగా వస్తే రెండోగేమ్‌డ్రాగాముగిసింది. ఒకవేళ రెండోగేమ్ ప్రజ్ఞానంద గెలిస్తే పోరు బ్లిట్జ్‌రౌండ్‌కు వెళ్లేది. కానీ ప్రజ్ఞానంద డ్రాచేసుకోవడంతో కార్ల్‌సన్ విజేతగా నిలిచాడు. ఇప్పటికే ఐదు పర్యాయాలు వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలిచిన 30 ఏళ్లనార్వే గ్రాండ్‌మాస్టర్ కార్ల్‌సన్‌కు కెరీర్‌లో ఇదే తొలి ఫిడే వరల్డ్‌కప్ టైటిల్.అటు గతంలో పలుమార్లు కార్ల్‌సన్‌ను ఆన్‌లైన్‌చెస్‌లో ఓడించిన ప్రజ్ఞానంద ప్రపంచకప్ సమరంలోముఖాముఃపోరులో ఓడించలేకపోయాడు. దీనితో ప్రపంచకప్ గెలవాలన్న కలలు నెరవేర్చుకోలేకపోయాడు.

## మణికట్టు స్పిన్నర్ చాహల్ లేకపోవడం మంచిదే

### పాక్ మాజీ బౌలర్ డానిష్ కనేరియా



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ కోసం టీమిండియాలో మణికట్టు స్పిన్నర్‌యుజ్వేంద్ర చాహల్‌కు స్థానం లభించకపోవడంపై పలువురుమాజీలు విమర్శలు గుప్పిస్తుంటే పాక్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా మాత్రం బిసిసిఐ,సెలక్టర్ల తీరును సమర్ధించాడు.

మిడిల్ ఓవర్లలో వికెట్లు తీస్తూ జట్టుకు అవసరమైన సమయంలో రాణిస్తున్నాడని, చాహల్‌ను కాదని సెలక్టర్లు కుల్దీప్‌ను ఎంపికచేసి సరైన నిర్ణయం తీసుకున్నట్లు ఈ మాజి బౌలర్ కనేరియా అన్నాడు.



ఆసియాకప్‌లో మణికట్టు స్పిన్నర్‌ఉ ఎంపికచేయకపోవడమే మంచిదయిందని ఈ లెగ్‌బ్రేక్ స్పిన్నర్ సంచలన వ్యాఖ్యలు చేసాడు. అయితే ఇద్దరు మణికట్టు స్పిన్నర్లకు స్థానంలేదని ఇకపై కుల్‌చా ద్వయాన్ని ఒకేసారి చూడలేమన్నారు. ఆలాగే మాజీ స్పిన్నర్ హర్భజన్, సునీల్ గవాస్కర్‌వంటి దిగ్గజాలు చాహల్‌ను జట్టులోకి తీసుకోకపోవడంపై విమర్శలుచేసారు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో టీమిండియా స్పిన్నర్లలో చాహల్‌కు మించిన మొనగాడులేడని అలాంటిది తనకు జట్టులో చోటు లేకపోవడం ఏంటని బజీ ఫైర్ అయ్యాడు. ఈనేపథ్యంలోకనేరియా సెలక్టర్ల నిర్ణయాన్ని సమర్థిస్తూ వ్యాఖ్యలుచేయడం గమనార్హం.

## ఈఫిల్‌టవర్ వద్ద ఊర్వశి ప్రపంచకప్ ట్రోఫీ ఆవిష్కరణ




**ముంబయి:** క్రికెట్‌ప్రేమికులకుపరిచయం అక్కర్లేని బాలివుడ్ నటి ఊర్వశిరౌతేలా. రిషబ్‌పంత్‌ను నెట్టింట తనదైనశైలిలో ఆటాడుకున్న ఊర్వశి ఇపుడు వరల్డ్‌కప్‌ప్రమోషన్‌లో భాగంగా ట్రోఫీని అన్నిదేశాల్లోను తిప్పుతోంది. తాజాగాఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌కు చేరిన ప్రపంచకప్‌ట్రోఫీని చారిత్రక ఈఫిల్‌టవర్‌ముందు ఊర్వశి ఆవిష్కరించింది.ప్రపంచకప్‌నును విదేశాల్లో ఆవిష్కరించిన తొలినటిగా ఊర్వశి రికార్డుసాధించింది. ఇలా వరల్డ్‌కప్ ట్రోఫీతో ఉన్న ఫోటోలను ఊర్వశి తన సోషల్‌మీడియా ఖాతాల్లో పంచుకుంది. తనకు అవకాశం ఇచ్చిన ఐసిసికి ధన్యవాదాలుతెలిపింది. ప్రపంచకప్ 2023 ట్రోఫీని ఆవిష్కరించిన తొలి యాక్టర్ ప్యారిస్‌లోని ఈఫిల్‌టవర్‌వద్ద థాంక్యూ ఐసిసి అని ఆమె ఫోటోలు షేర్‌చేసింది. ఊర్వశి షేర్‌చేసిన ఫోటోలతో ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేసారు. నువ్వు భారత్ గర్వించదగ్గ వజ్రానివి అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరికొందరయితే ఇప్పటివరకూ నువ్వుషేర్‌చేసిన ఫోటోల్లో ఇదే బెస్ట్ అంటూ మెచ్చుకుంటున్నారు. వరల్డ్‌కప్ ఆవిష్కరించే ఘనత సాధించడంతోనే ఊర్వశి రౌతేలా ఘనత అర్థం అవుతోందని మరికొందరుఫ్యాన్స్ షేర్‌చేసారు.

## యోయోటెస్ట్‌లో కోహ్లీకి మంచి స్కోర్!



**ముంబయి:** ఆసియాకప్ టోర్నీకోసం నిర్వ హించిన యోయో టెస్ట్‌లో మాజీ కెప్టెన్ రన్‌మెషీన్ విరాట్‌కోహ్లీ మంచి స్కోరు సాధించాడు. టీమిండియాకు మొత్తంగా యోయో టెస్టనిర్వహించారు. ఒకప్పుడు జట్టులోకి ఎంట్రీ కావాలంటే యోయోటెస్టులో బిసిసిఐ నిర్దేశించిన స్కోరును తప్పనిసరిగా సాధించాలి. కానీ ప్రస్తుతం ఈటెస్టుకు ప్రాధాన్యత ఇవ్వడంలేదర. ఈ టెస్టులు మరీ కఠినంగా ఉన్నాయన్న విమర్శలనేపథ్యంలో ఈనిర్ణయం తీసుకున్నారు. అయితే ఫిట్‌నెస్‌పరంగా విరాట్‌కోహ్లీ ఎంతో కఠినంగా ఉంటాడు. అందుకే మైదానంలో చిరుతలా కదులుతుంటాడని చెపుతుంటారు. తాజాగా తన యోయోటెస్ట్ ఫలితాలను సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. ఈ టెస్టులో తన స్కోరు 17.2గా వచ్చిందని విరాట్ తెలిపాడు. బిసిసిఐ కనీసం 16.5 పాయింట్లు రావాలని ఆటగాళ్లకు చెపుతోంది. మినీ టోర్నీ సన్నద్ధతకోసం బెంగళూరు క్యాంప్‌కువెళ్లిన ఆటగాళ్లు యోయోటెస్ట్‌ను పాటించారు. ఐర్లాండ్ వెళ్లిన టీమిండియా జట్టు బ్యాటర్లుమినహా ఇతరులంతా జట్టులోకి వస్తారని బిసిసిఐ వెల్లడించింది. ప్రధాన కోచ్‌రాహుల్‌ద్రవిడ్‌తోపాటు ఇతర సిబ్బంది మొత్తం అందుబాటులో ఉంటారని బిసిసిఐ వెల్లడించింది. ఐర్లాండ్ సిరీస్ ఆడిన వారు మినహా ఇతరులంతా ఎన్సీఏకు రావాలని ఆదేశాలు జారీ అయిన సంగతి తెలిసిందే.




## భారత రెజ్లింగ్ సమాఖ్య సభ్యత్వం నిరవధిక రద్దు

**న్యూఢిల్లీ:** రెజ్లింగ్ విభాగంలో ప్రపంచవేదికపై భారత్‌కు షాక్ తగిలింది. భారత రెజ్లింగ్ సమాఖ్య సభ్యత్వాన్ని నిరవధికంగా సస్పెండ్‌చేస్తున్నట్లు యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌ప్రకటించింది. సమాఖ్య ఎన్నికలు నిర్వమించడంలో డబ్ల్యుఎఫ్‌ఐ విఫలం అయినందుకు ప్రతిగా ఈనిర్ణయం తీసుకున్నట్లు యూడబ్ల్యుడబ్ల్యు వెల్లడించింది. ఈ పరిణామాలతో భారత రెజ్లర్లు రాబోయేప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో దేశం తరపున ప్రాతినిధ్యం వహించేందుకు వీలు ఉండదు. సెప్టెంబరు 16 నుంచి ప్రారంభం అయ్యే ప్రపంచ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారతరెజ్లర్లుతటస్థ అథ్లెట్లుగా పోటీ పడాల్సి ఉంటుంది. డబ్ల్యుఎఫ్‌ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఎన్నికలు నిర్వహించనందుకుగాను సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు యుడబ్ల్యుడబ్ల్యు భారత సమాఖ్యకు రాత్రి సమాచారం ఇచ్చిందని భారత ఒలింపిక్‌అసోసియేషన్ ప్రతిని ధులు తెలిపారు. మాజీ చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై మహిళా రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలతో డబ్ల్యుఎఫ్‌ఐ వివాదంలో చిక్కుఉంది. ఈక్రమంలోనే శరణ్‌సింగ్‌ను పదవినుంచి తప్పించాలని ఆందోళనచేయడంతో డబ్ల్యుఎఫ్‌ఐ ప్యానెల్‌ను ఐఒఎ రద్దుచేసింద.ఇ తర్వాత నిర్వహణబాధ్యతను ఆడ్‌హాక్‌కమిటీకి అప్పగించింది. ఆగస్టు 27న ఈ కమిటీ ఏర్పాటుకాగా అక్కడినుంచి 45 రోజుల్లోగా డబ్ల్యుఎఫ్‌ఐ ప్యానెల్‌కు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని తేలింది.

దీనిపై ఏప్రిల్ 28న యునైటెట్ వరల్డ్ రెజ్లింగ్ స్పందిస్తూ గడువులోగా ఎన్నికలు పూర్తిచేయాలని లేదంటే సస్పెన్షన్‌వేటు వేయాల్సి ఉంటుందని హెచ్చరించింది. అయితే అప్పటినుంచి పలుకారణాలతో ఈ ఎన్ని కలు వాయిదాపడుతూ వస్తున్నాయి. చివరిసారిగా ఆగస్టు 12వ తేదీ ఎన్నికలు నిర్వహిస్తామనిప్రకటించగా దానికి ఒకరోజు ముందు పంజాబ్ హరియాణా హైకోర్టు ఈ ఎన్నికలపై స్టే విధించింది. దీనితో ఎన్నికలు మరోసారి వాయిదాప డ్డాయి. ఈ క్రమంలోనే ప్రపంచ రెజ్లింగ్ సంఘం భారత సభ్యత్వంపై వేటువేసింది.

## వన్డేప్రపంచకప్ ధోనీ ఒక్కడివల్లే రాలేదు: గౌతమ్ గంభీర్

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఒక్కడివల్లనే వన్డేప్రపంచకప్ రాలేదని, జట్టు సమిష్టి ప్రదర్శనతోనే చరిత్రాత్మక విజయం సాధించామని మాజీఓ పెనర్ గౌతమ్‌గంభీర్ స్పష్టంచేసాడు. జట్టులో వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతమాత్రం మంచిదికాదన్నాడు. దురదృష్టంకొద్దీ భారత్‌లోజట్టుకంటే వ్యక్తులకే అధికప్రాధాన్యత ఇస్తారని తెలిపాడు. వ్యక్తిపూజ ఎక్కువకావడంతోనే టీమిండియా పదేళ్లుగా ఒక్క ఐసిసి టైటిల్ గెలవలేకపోయిందన్నాడు. జాతీయ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన గంభీర్ 2011 వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టులోప్రతి ఒక్కరూ రాణించారని, కానీ అందరూ ధోనీ కొట్టిన విన్నింగ్ సిక్స్‌గురించేమాట్లాడతారని అసహనం వ్యక్తంచేసాడు. యువరాజ్‌సింగ్‌కు ఇచ్చే క్రెడిట్ ఇవ్వలేదని, జహీర్‌ఖాన్, సురేశ్‌రైనా, మునాఫ్ పటేల్‌ల పరిస్థితికూడా అదేనని చెప్పిన గంభీర్ ఆటోర్నీలో సచిన్ టెండూల్కర్ అత్యధికపరుగులు చేసాడని, దానిగురించి ఎవ్వరూ మాట్లాడరని అన్నాడు. ధోనీ కొట్టిన ఒక సిక్సర్‌గురించే మీడియా మాట్లాడుతందని ఈనేపథ్యంలో జట్టును విస్మరించారన్నారు. ఆనాడు శ్రీలంకతో వాంఖడేలో జరిగిఏ ఫైనల్‌లో ధోనీ కొట్టిన సిక్స్‌తో టీమిండియా కప్ గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 50ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 2764 పరుగులుచేసింది.కెప్టెన్ మహేల జయవర్ధనే 88 బంతుల్లో 13 ఫోర్లతో 103 నాటౌట్‌గా నిలిచాడు. లక్ష్యఛేదనలోభారత్ వీరేంద్ర సెహ్వాగ్ ఔట్ అయ్యాడు.సచిన్ టెండూల్కర్ వికెట్లునష్టపోయి కష్టాల్లోపడింది. ఈస్థితిలో గౌతమ్ గంభీర్ 122 బంతుల్లో 9 ఫోర్లతో 97 పరుగులుచేసాడు. ఆనాటి యువప్లేయర్ కోహ్లీతో 35 పరుగులుచేసి ఇన్నింగ్స్‌ను చక్కబరిచాడు. చివరకు 48.2 ఓవర్లలోనే 277/4 స్కోరుతో మ్యాచ్‌ముగించారు.



*Terms and Conditions apply. Black glass shade on the vehicle is due to lighting effect. Cumulative Sales. Creative visualization. Images used are for illustration purposes only. Car colour may vary due to printing on paper.

**VISAKHAPATNAM:** VARUN MOTOR: 9966739777 | **JAYABHERI:** 8919907003, 7780636899 | **PENDURTHI:** VARUN MOTOR: 7799224440 | **GAJUWAKA:** VARUN MOTOR: 9642225148 | **MURALINAGAR:** VARUN MOTOR: 9885555857 | **SRIKAKULAM:** VARUN MOTOR - PEDDAPADU: 8886521999 | **VIZIANAGARAM:** JAYABHERI-BALAJI JUNCTION: 8886662205 | **RAJAHMUNDRY:** SB MOTOR: 9701681124 | VARUN MOTORS: 9885808444 | **KAKINADA:** SB MOTOR: 8886661920.